ప్రచురణము 8.

సంస్కారిణి

అను

సంఘ సమస్య

ఇందు, బ్రహ్మసృష్టి, కలియుగ ప్రారంభము, కలిమహారాజు దర్బారు, కలియుగ బ్రాహ్మణుల స్థితి, బ్రాహ్మణేతరుల స్థితి, పంచముల యిక్కట్లు, తాగుబోతుల పరాభవము, భోగమువారి దుర్వృత్తి, వ్యభిచారుల దురవస్థ, హిందూ మహమ్మదీయుల సమ్మేళనము, హిందూ క్రైస్తవుల పశ్చాత్తాపము మున్నగునవి సులభశైలిలో చక్కని పద్యములతో వివరముగా వర్ణింపబడినవి.

గ్రంథకర్త

దామరాజు పుండరీకాక్షుడు.

గుంటూరు.

చంద్రికా ముద్రాక్షరశాల, గుంటూరు.

1922

All rights reserved.
సర్వస్వామ్య సంకలితము.

వెల రు 1—0—0

అంకితము

తే॥ గీ॥ అన్ని మతములకును మూలమనగవచ్చు,
నన్ని సిద్ధాంతముల కూటమనగవచ్చు,
నన్నిటికి మించ మతరాజమనగవచ్చు,
నట్టి హిందూమతంబున కంకితంబు॥

దామరాజు పుండరీకాక్షుడుగారు

గ్రంథకర్త.

శ్రీ వేంకటేశ్వర పుస్తక భాండాగారము, నంది మంగళం

[సేలం జిల్లా, వారిచే ప్రసాదింపబడినది]

తొలిపలుకు

పాఠక మహాశయులకు వందనములు.—

అయ్యా,

రెండు మూడు నెలలనుండి, తా మెదురుచూచుచున్న గ్రంథమునకు తుదకిప్పుడు వెలువడు ప్రాప్తము లభించినది. ఆలస్యమునకు కారణము లనేకములున్నవి. కాని వాటినిప్పుడు వివరింపక విడిచెద, ఆలస్యమునకు నా పోషకులు సభ్యులు క్షమింపఁ బ్రార్థితులు.

ఈ గ్రంథమునకు ప్రారంభమున ప్రపంచ సృష్టివిధానమును జూపి, అప్పటి నరులలో నన్యోన్యానురాగములఁ గనపరచితి. పిదప క్రమక్రమముగా కలియుగము గడచినకొలదిని పాపమెట్లు పెరిగినదియు గనపరుపఁబడెను. వర్ణాశ్రమ ధర్మములు నశించుటయు, వర్ణభేదములు వైరములు తీవ్రముగా వ్యాపించుటయు, తాగుడు, వ్యభిచారము సంఘమును పాడుచేయుటయు, పంచముల దుస్థితి దుర్భరమగుటయు, క్రమముగా జూపఁబడి, ప్రస్తుతమహనీయులయొక్కయు, ముఖ్యముగా మహాత్మా గాంధిగారియొక్కయు సద్బోధలవలన సంఘమున గలిగిన మార్పును, దేశీయుల సంస్కార ప్రయత్నములును, ఆ ప్రయత్నముల ఫలితమును విపులముగా వర్ణింపఁబడి తుట్టతుదరంగమున ముఖ్యపాత్రలందరు గలసి తాగుడుమాన్పించుటలో జయమొంది లోకకల్యాణ మొనరించి జగన్మాతకు మంగళము పాడుదురు. ఇందు బ్రాహ్మణులను గాని బ్రాహ్మణేతరులనుగాని వేశ్యలనుగాని మరియెవరినిగాని దూషించు నుద్దేశము లేదు. అందరియందునుగల చెడును సామాన్యముగా వర్ణించఁబడినది. ఇందలి పాత్రలయెడ పక్షపాత మెంతమాత్రమును లేదు. లోపములకు మన్నింతురుగాక! పాఠకులు ముందు తప్పొప్పులపట్టిక జూచి సవరించుకొని తదుపరి పుస్తకమును చదువవలెను. చాల [illegible].

ఇట్లు విన్నవించు,

గ్రంథకర్త.

నాటకప్రదర్శకులకు సూచనలు.

ఇందు రాజకీయములు లేవు గాన ప్రతివారును ప్రదర్శించి సంఘసేవకు తోడ్పడెదరుగాక! నాటకము బాహుళ్యమని కొందరికి తోచవచ్చును. అట్టివారు ప్రథమాంకమును పూర్తిగా విడిచి వేయవచ్చును. ద్వితీయాంకమునుండి ప్రారంభించి చివర 5 అంకములు ప్రదర్శింపవచ్చును. ఇందువలన కొద్ది మంది పాత్రలతో నాటకమాడవచ్చును. ప్రథమాంకము విడిచివేయుటలో నాటకోద్దేశమున కేమియు భంగము కలుగదు. ఆ అంకము విడిచివేయుటయే మంచిదని కూడ నాయభిప్రాయము. ద్వితీయాంకము, అనగా కలియుగాది నుండి యిప్పటివరకు సంఘస్థితి ప్రదర్శించుట సమంజసముగా నుండును.

ఇంకొక విషయము:—పంచమాంకములో నాలుగవ రంగము, అనగా ఆచారసిద్ధాంతి వగయిరావారు దక్షిణాఫ్రికానుండి తిరిగి వచ్చి నందునికలుసుకొనుట, షష్ఠాంకములో మొదటి రంగముగా ప్రదర్శించవలయు. అనగా, మహమ్మదు మస్తాను రంగమును ముందు ప్రదర్శించి తదుపరి వెనుకటి రంగమును ప్రదర్శింపవలయు. ఇది పొరపాటువలన అట్లు ముద్రించబడినది. అవసరమైనచో పంచమాంకములో మొదటిరంగమునుగూడ విడిచివేయవచ్చును. ఇతర విచారము లేమియు కలుగకూడదు. సమర్థతగలవారందరు విరివిగ నాడుకొనవచ్చును. నాటక ప్రయోజకులయిష్టముచొప్పున తాము గడించుధనములో కొంత దేశీయోద్యమములకు సమర్పించి కృతార్థులైనచో చాలసంతసింతుము. ఈ నాటక ప్రదర్శనము మహాజనుల కుపయోగకారియై, వారి కానందమును గూర్చునని గట్టిగాఁ జెప్పగలము.

ఇట్లు విన్నవించు,
గ్రంథకర్త.

నాటకమునందలి పాత్రలు

ప్రధాన పురుషులు

ధర్మసిద్ధాంతి
ఆచార సిద్ధాంతి
నందుడు
ఖుశాల్‌రావు
నాగరత్నం
కొమ్మల చౌదరి
ఓబయ్య శాస్త్రి
తెంబయ్య శర్మ
మహమ్మదు మస్తాన్
బ్రహ్మ
రావు నాయుడు

స్త్రీలు

జగన్మాత
యామినీ సుందరి
మాలక్ష్మి
లక్షవత్తుల రాజమ్మ
మొం[illegible]

ఇతరులు

☞ కేశవ, నారాయణ, మాధవ గోవిందులు, ఫాదరీ, తెల్లదొరలు, కూలీలు, పెండ్లవాడు మొదలైన స్వల్పపాత్రలు సందర్భోచితముగ వత్తురు.

విషయసూచిక.

	పేజీనుండి	పేజీవరకు
నాంది-ప్రస్తావన...	1	4
ప్రథమాంకము.		
1 రంగము :—బ్రహ్మసృష్టి. ...	5	9
2 ,, ఆదినరులు. ...	9	10
3 ,, జగన్మాత, బ్రహ్మ, ఆదినరులు.	10	15
ద్వితీయాంకము.		
1 రంగము :—కలియుగప్రారంభమున వర్ణాశ్రమధర్మంబులు.	16	24
2 ,, కలిమహారాజదర్బార్.	24	27

తృతీయాంకము.

1	రంగము:—	కలిబ్రాహ్మణులు.(ఓబయ్యశాస్త్రి, వెంకయ్యశాస్త్రి)	28	30
2	,,	కలిశూద్రులు. (కొమ్మన చౌదరి)	30	31
3	,,	కుశాల్‌రావు (తాగుబోతు, వ్యభిచారి	32	34
4	,,	యామినీసుందరి. (వేశ్య)	34	39
5	,,	మహమ్మద్ మస్తాన్-సైతాన్-హిందూముసల్మాన్ వైరములు.	40	41
6	,,	మాదిగనందుడు-భార్య.(పంచముల దుస్థితి)	41	46

చతుర్థాంకము.

1	రంగము:—	ధర్మసిద్ధాంతి రాజమ్మ వగైరా	47	52
2	,,	షాపుకారుగృహం బ్రాహ్మణవిందు	52	61
3	,,	ఆచార సిద్ధాంతి ధర్మసిద్ధాంతి	65	74

పంచమాంకము.

1	రంగము:—	జగన్నాథ- బ్రహ్మ	75	79
2	,,	దక్షిణాఫ్రికా: ధ,ఆ, సిద్ధాంతులు వెళ్లుట	79	85
3	,,	యామినీసుందరి పశ్చాత్తాపము	85	88
4	,,	నందుడు తిరిగి హిందువగుట పంచములనాదరించుట	89	96
5	,,	హిందూముసల్మాన్ సఖ్యత	96	99

షష్ఠాంకము

1	రంగము:—	నాగరత్నం కుశాల్ రావు యామినీసుందరులు	100	103
2	,,	చౌదరీ ధర్మసిద్ధాంతిగార్లు	108	109
3	,,	కల్లుదుకాణము: పలువురు ప్రమాణముల గైకొనుట	110	119
		మంగళం	120	

తప్పొప్పుల పట్టిక

సూచన:—ఇవి ముందే దిద్దుకొనుడు.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
2	4	సాధనము	సాధమున
3	21	దేశదేవకుడు	దేశసేవకుడు
5	2,3	దైవాసురా ... ప్రపంచంబులున్	వేర్వేరుగా నాయాలోకములున్ సురాసురులు భూమ్యాకాశముల్ మానవుల్.
6	14	ముద్దులు ముట్టుమాట	ముద్దులమూట
7	1,2	రమణీ-నగలై	రమణీయంబయి చూడ ముచ్చట లేర్పడ వృక్షజాలంబు. దేహము నెంతేని యలంకరించు నగలై
8	13	చుంబుము	చుంబును
9	7	పరప్రేమయు	పరబుద్ధియు
10	22	వృక్షస్వమూహంపు	వృక్షంబులన్ గల్గు
19	3	వరున	వనులె
24	4	సామర్థ	సామర్థ్య
,,	,,	సాద్యంబె	సాధ్యంబె
,,	19	కొంచెయు	కొంచెము
39	4	భోగము	బోగము
42	20	స్త్రీలై	నీల్లై
48	25	తీసుకపోవ	తీసుకుపోవ
51	16	వుంటారో	వుంటారు.

58	8	ఏకులంబుల	ఏకులంబున
58	5	పోరుచుండె ని	పోరుచుండె నీ
,,	10	జనదే	జీనదే
59	2	దుర్జయములయందు	దుర్జయములందు
,,	12	కిటువింత	కిటులింత
,,	15	యిట్ల	నిట్లు
,,	19	లిప్పుచు	లిప్పుడు
,,	21	కొందుపు	కొందువు
60	7	వలుకుచే	పలూకుచే
,,	16	వతనంబు	పతనంబు
62	3	నిప్పట్లు	నిప్పట్లు
62	6	సిద్ధాంతిగా	సిద్ధాంతిగారట
66	19	పుల్కా	పుల్కాస
67	2	మనలోనె	మనలోనసె
,,	10	వాక్కుల్	హాక్కుల్
,,	13	నోచుకో	నోచుకో
69	2	బావచాళ్ళ	బావాలు
77	4	యిళశూన్యం	యిలశూన్యం
88	9	వలను	వలయును
89	14	యిట్టలింక	యిట్టు, లింక
93	3	మము	మిము
,,	6	అసలు	అసలె
96	4	చిరకా	చిలకా
111	2	ముంతశేరు వేస్తే	ముంతశేసే
117	26	పెండ్లామును	పెండ్లామునుకా

సంస్కారిణి

అను

సంఘ సమస్య.

నాంది

చ॥ సకలమతంబులున్ సకలజాతులు సర్వకులంబు లేకమై
యొక యెడ సఖ్యతన్ దనరుచుండగ ముప్పదిమూడుకోట్ల సం
ఖ్యకు మించియున్న సజ్జనులగల్గి పరస్పరవైరముల్ దలం
పక యొకటే కుటుంబముగ భారతసంఘము కీర్తిగాంచెతన్!

(పుష్పాంజలియై దేశభక్తుడు ప్రవేశించుచున్నాడు)

ఆహా! సృష్టివైచిత్ర్యమెంత యగమ్యాగోచరముగ నున్నది. అనంతకోటి జంతు సముదాయములం దొకదానితో నొకదానికి సంబంధము లేకుండుటయు, మరల నొకదానితో నొకటి యెక్కువ సంబంధించియుండుటయు, వానిలో వానికి పరస్పరవైరానురాగములు గలిగియుండుటయు దలుచుకొనినపుడెల్ల నాకు భారతదేశస్థితియే జ్ఞప్తికి వచ్చుచుండును. ఆపరమేశ్వరుని మహిమ యెట్టిదనిన,

సీ॥ ఏవస్తువును గన్న దైవతాంశ దగద
గ్ధాయమానమై గానుపించు
ఎందుజూచినగాని సృష్టి ప్రపంచంబు
పరమేశు కీర్తనల్ బాడుచుండు

ఏపనియందైన నీశ్వరశక్తియే
దేదీప్యమానమై తేజరిల్లు
క్షణక్షణంబునకును సర్వేశ్వరునిదివ్య
మహిమావిశేషంబు మదిస్ఫురించు,
గీ॥ ఎట్టి నాస్తికునకునైన నెట్టి రాతి
సాధనమునకైన తుదకవసానమందు
దోచకుండనే జగదీశు గోచరంబు,
శంక లేటికి శ్రీహరి సర్వమవని॥

ఇంకను ఆసర్వమయుని మహాత్మ్య మెట్టిదనిన, :—

సీ॥ అంబరవీధిలో యానంబుగావించు
పక్షులెవ్వని కీర్తిఁ బాడుచుండు
రాతిలోఁ గప్పయు నాతిగర్భములోని
బిడ్డ యెవ్వనిశక్తి కొల్లడించు
కంటికిఁగానరాక యెల్లెడలనుండు
సూక్ష్మజీవు లెవని సొంపుదెలుపు
చావు పుట్టుకలును సౌఖ్య మాపదలు నె
వ్వనిమాయ లన్నింటి బయలుపరచు
గీ॥ ఎవ్వడిప్పుడు నెప్పుడు నెల్లప్పుడును
ఇందునందున కెందేని నిండియుండు,
నాదిమధ్యాంత రహితుడౌ నట్టివాని
మరువశక్యంబె యెంతటి నరునికైన !!

సృష్టి ప్రపంచము వేరువేరుగా ననేక స్వరూపములుగలిగి యున్నను, అన్నిటియందునుగల పరమేశ్వర సంబంధమను చిహ్నముచే సృష్టి సర్వంబునకు నైక్యమేర్పడుచున్నది. అట్లే హిందూదేశమున గల వివిధజాతి, మత,వర్ణ,కులములను, భారతీయతయను సంబంధమైక్యముచేయుచున్నది. హిందూమహమ్మదీయ, పార్శీ,క్రైస్తవ,జైన

యాధమతస్థులందరికిని, ఆ యా మతములందుగల యంతఃశాఖల వారి కందరికిని నైకమత్యమేర్పడి యెన్నడు సర్వసమత్వము లభించునో అప్పుడే మనజన్మ సార్థకమగును. ఐనను సృష్టియందు స్వాభావికముగ కొంత వైరభావమున్నట్లు తోచును.

ఉ॥ కప్పనుజూచి పాము నెలుకన్ గని పిల్లియు పిల్లి గుక్క నె
ల్లప్పుడు జంపజూడవె? పరస్పరవైరములన్ మనుష్యులే
గొప్పరణంబులన్ సలిపి కూలరె? మేటిబలాఢ్యులైన వా
రెప్పు డహంకృతిన్ బలవిహీనుల హీనత జూడరే భువిన్ ॥

అట్లే భారతదేశమునగూడ జాతి మతకుల వైషమ్యములు గొన్ని యుండవచ్చును. కాని భూలోక స్వర్గమనంబడు నీ యాసేతుహిమాచలపర్యంత, కృష్ణాగోదావరి, గంగాయమునాది మహానదీప్రాంతంబగు నార్యావర్త పుణ్యభూమియందు, సర్వప్రాణులకు సమత్వమున సర్వదా సఖ్యత మెలంగుచుండినగదా సార్థకము. ఈ మహాధోరణిలో బడి, యీ రాత్రి ప్రదర్శింప నెలవుగైకొనిన నాటకసన్నాహములను గూర్చి క్రొత్తగా మరచితిని. ఏమినాటకమోయని మీమనములం దాత్రిత జనింపవచ్చును. స్వరాజ్యసోపాన, గాంధిమహోదయ, గాంధివిజయ, పాంచాలపరాభవాది నవీన రాజకీయనాటకముల రచించి మీమనముల నిదివరకే యాకర్షించిన శ్రీ దామరాజు పుండరీకాక్షుడు గారిచే రచింపబడిన "సంస్కారిణి" అను భారతదేశ సాంఘికసంబంధమగు నాటకము నీరాత్రి ప్రదర్శింప ననుజ్ఞ గొంటిమి. అదుగో! నాటకసన్నాహములు ముగిసినవని జెప్పుటకై నామిత్రుడు దేశసేవకుడిటులనే వచ్చుచున్నాడు. మిత్రా, పాత్రములు సిద్ధమైనవా?

(ప్రవేశము దేశ. సేవకుడు)

దే. సే.—సర్వము సిద్ధమైనవి. జగన్నాటక సూత్రధారియగు నాది బ్రహ్మయే నాటకరంగమున ప్రవేశించి మరియొక సృష్టిగావింప నున్నప్పుడు యత్నముల కేమిలోటుండును. కాని యాజ్ఞగైకొంటివా?

దే. భ—ఎవరియాజ్ఞ? గ్రంథకర్తగారి యాజ్ఞయా?

దే. సే.—కాదు కాదు. పాపమీరోజులలో గ్రంథకర్తలబాధ లేనేలేదు. కాని సర్వమునకు నెవరియాజ్ఞకు మనము లోబడియుంటిమో వారి యాజ్ఞ కావలెనుగదా!

దే. భ—సరి. సరి. తెలిసినది. ప్రభుత్వము వారి యాజ్ఞయా? ఇది సాంఘిక నాటకమగుటచే వారియాజ్ఞతో మనకు నిమిత్తము లేక పోవచ్చును. పోవుదము రమ్ము.

(ఇరువురు నిష్క్రమింతురు.)



॥ సంస్కారిణి ॥

ప్రథమాంకము.

[1 వ. రంగము.]

[ప్రవేశము ఆదిబ్రహ్మ]

బ్ర—శా॥ నాయందున్న యఖండ తేజమల ప్రాణంబై మహాసృష్టియం
దాయా రూపముల్ ధరించు, నదె బ్రహ్మాండంబు, దైవాసురా
ద్యాయా లోకములున్, ఋషీశ్వర మనుష్యప్రపంచంబులున్
వేయేలా, సకలంబు నామహిమచే విజృంభణంబయ్యెడిన్॥

నేనే మూలకారకుడను. నేనే ఆదిశక్తిని. నేనే సర్వమయుండను నాకొక రూపములేదు నాలో లేని రూపమును లేదు. నేనొకచోట నుండెడివాడను గాను. నేనుండని చోటును లేదు. నేనుతప్ప నాకు మరెవ్వరును లేరు. సర్వమును నాయందే యున్నది. నేనొక మహాశక్తిని. ఈమహాశక్తి ఆదిమధ్యాంత రహితము ఈమహాశక్తి యెచ్చట జూచినను విజృంభించును. ఈమహాశక్తి కనులకు కాన్పించునదిగాదు. ఈమహాశక్తి కనుపించని చోటులేదు.

ఈమహాశక్తివలన ప్రయోజనమేమి? దీనివలనలేని ప్రయోజనమును లేదు. వినోదార్థమై నామహాశక్తికి నేనొకస్వరూపమును గలిగించెద. నాశక్తికి నేను ముక్కు చెవులు కనులు మున్నగు నవయవముల నేర్పరచెద. అదుగో నాశక్తికి తేజమునిచ్చితి. (సూర్యచంద్రులను సృష్టించును) వీరిరువురును సూర్యచంద్రులని పిలువబడుదురు

గాత. ఇదిగో భూమ్యాకాశంబుల సృష్టించితి. ఇదిగో సురాసుర సృష్టించితిని. ఇదిగో ప్రపంచమునంతయు చరాచరంబుల సృష్టించితి.

ఆహా, నేనెట్టి సౌందర్యమైన రూపమ్ములదాల్చితిని. వీరిలో నన్ను జగత్స్వరూపమెంతయు ముద్దుల మూటగట్టుచుండును. అస్మదీయ జగత్స్వరూపవ్యక్తి సౌందర్యము నింపుగ తిలకింపుచున్నది. అమ్మా హే జగన్మాతా :—

(ప్రవేశము జగన్మాత)

గేయము.

పరాత్పరా శ్రీహరీ హరా మా వరాలతండ్రి మాధవా,
సురాధిపతి కనికరానజగముల బిరానబ్రోచెడు కేశవా,
ధరాధిపా మా మొరాలకింపగ పరాకుసేయని శ్రీధవా,
స్థిరంబుగను నీస్వరూపమే ఘనధరాతలంబగు భూధవా!

(తండ్రికి, సాష్టాంగనమస్కార ప్రణామంబు లాచరించుచున్నాను.)

బ్ర—(కేరదీసికొని)

శా॥ పుత్రీ, ముద్దులమూటగట్టునిను నాపుణ్యంబునన్ గాంచితి
నేత్రానందముగల్గె నాకు, తరియించెన్ నాదు జన్మంబు బాహా
రాత్రంబుల్ నిను జూచుకొంచు ప్రియమారన్ బెంచి రక్షింతు ధా
త్రీ దేవిరో, నాస్వరూపము జగత్ప్రఖ్యాతి గావింపవే।

జగ—తండ్రి, భవదీయ దివ్యాంశచే నన్నొక తాత్కాలికస్వరూపముగ సృష్టించితివేగాని, నాకొక ప్రత్యేక సౌందర్యము[illegible]డివి ?

బ్ర—బిడ్డా, నీకాశంక యక్కరలేదు. నీ వీ జగత్స్వరూపమున సర్వదా వెలుంగుచుందువు. నీ కిప్పుడొక ప్రత్యేకరూపముగూడ ప[illegible]నతి

మ॥ రమణీయంబయి చూడసుందరముగా రాజిల్లు వృక్షసమూ
హము దేహంబు నలంకరించు నగలై యాకాశముల్ భూమిసాం
ద్రములన్ నింపిన జీవరాశి కడుసౌందర్యంపుటంగంబులై
యమరెన్ ముద్దులమూట నీవు మనుమమ్మా శ్రీజగన్మాతరో॥

జగ—తండ్రీ, నాయందేమి ప్రజ్ఞలుగలవని నేనీసృష్టిప్రపంచమునంతయు నెత్తిపై కెత్తుకొని భరింతును. హాయిగ భవత్పాదారవింద సేవానిమగ్నురాలనై తమసన్నిధి నిలచెద

బ్ర—పుత్రీ, నీ కాభయమక్కరలేదు. సర్వదా 'నారుపోసిన దేవుడు నీరు పోయడా' యని యథేచ్ఛనుండుము. అట్లని నీయందేమియు భారములేదని తలంచవద్దు. సృష్టిప్రపంచమంతయు నాచే నిర్మింపబడిన కాలచక్రముపై దిరుగుచుండును. కాని సృష్టియందు ప్రతిప్రాణియందును నేనంతరాత్మరూపమున వెలయుచుందును. ఆప్రాణికోటి తమతమ యంతరాత్మలననుసరించి తమ విధ్యుక్తమును నెరవేర్చుచుండవలయును. వారి వారి పూర్వచర్యలవలన వారివారి కర్మయేర్పడుచుండును. ఆ కర్మపై నాధారపడి ప్రపంచమంతయు సాగుచుండను. ఈ రహస్యమంతయు నీవే క్రమముగా దెలిసికొనగలవు. ప్రస్తుత మీవిషయముల మాత్రమెరింగి, నీవిక నీసంతానము జెన కేగుము.

జగ—జనకా,

శా॥ నాసంతాన మనంతకోటిగద! నేనా, వ్యర్థురాలన్ గదా
కాసంతేనియు జేతగాదుగద, లోకంబెల్ల సైరింపగా
నోసర్వేశ్వర, నావశంబగునె? నీవున్నాడవన్ ధైర్యమే
సాహాయ్యంబయి నన్ను బ్రోవనియెడన్ నారాత యెట్లుండునో॥

కావున, తండ్రీ నాకట్టి యభయంబొసగుము॥

బ్ర—బిడ్డా, నీ విట్లధైర్యపడకుండ నీకొక్క రహస్యమెరిగించెద,

క॥ నీయందు నితరులందును
నాయందు సమస్తమందు నారాయణుడే
హాయిగ ధర్మముగాచును
బాయక నెల్లప్పుడును భయపడ నేలా॥

మరియు నింకొక రహస్యముగలదు.

తే॥ గీ॥ నీదుసంతానమందు మాణిక్యమట్లు
వెలయుచుండును నరజాతి, వేడ్కవారు
తోటి జీవరాశిని ప్రేమతోడ గనుచు
నీకు సంతోషమిడుదురో, లోకమాత!

వారికి, తమ తోటిప్రాణులకన్న నెక్కుడవకాశములు గలవు. కావున వారి సంరక్షణను వారు జూచుకొనుచు తమ సోద ప్రపంచమునుగూడ రక్షించుట వారి విధ్యుక్తధర్మమైయున్నది. వా వలన నీకుసుఖము చేకూరుచుండును.

జగ—తండ్రీ, ఉత్తమజాతియందుద్భవించినను నరజాతి సర్వదా సద్గు శములగలిగి వర్తింతురాయని నాకు శంకబొడముచున్నది.

బ్ర—అవును, నీసందియము సమంజసమైనదియే. నరజాతి యొకాన కప్పటికి ముఖ్యముగా కలియుగము గడచినకొలందిని, ధర్మము నకు విరుద్ధముగా నహంభావత్వమున మెలంగుటయు సంభవించ వచ్చును. పాపము పెరుగుచు విరుగుచు ప్రపంచమున నూగు లాడుచుండును. అదిలేనిది జగన్నాటకము సాగనేరదు. నర అజ్ఞానతిమిరంబునబడి మరల కోలుకొనుచు నొకప్పటికి నన్ను జేరుచుందురు. పాపము మరీ విపరీతమగునపుడెల్ల నేనేదోయొక రూపమున భువి నుద్భవించి ధర్మమును పునరోద్ధారణసేయ చుందును. ప్రస్తుతము నీకు కొన్ని దివ్యమంత్రముల నుప దేశించెదను. నీనరసంతతిలో నుత్తములగువారికివి ప్రసాది

పుము. వారివలన నందరికి వ్యాపించును. ఈధర్మసూత్రము లీ ప్రపంచమున దైవత్వము నెల్లప్పుడు నిలిపియుంచును. ఆ సూత్రము లెవ్వియనిన,

క॥ నిరతము హరిధ్యానించుట
సరసమతియు న్యాయ సత్య శౌచగుణంబుల్
కరుణయు సర్వసమత్వము
పరప్రేమయు హింసలేమి పరమ హితంబుల్॥

ఈయీ హితంబుల ననుసరించి మదమాత్సర్య కామక్రోధముల త్యజించి స్త్రీవిలోలత్వ మద్యపానాది దురభ్యాసంబులం జెక్కక సర్వదా ధర్మమార్గము ననుసరించి నిత్యకర్మలు నెరవేర్చువా రుత్తమపురుషులై నాసాన్నిధ్య ఫలంబున కర్హులగుదురు నీవింక నిశ్చింతగా నీ సంతానముమధ్య సంతసించుచుండుము.

(అంతర్ధానమగును)

(తెరపడును)

---

౨ రంగము (నరప్రపంచము)

(ప్రవేశము: ఆదినరులు. కేశవుడు, నారాయణుడు, మాధవుడు, గోవిందుడు వ॥.)

కీర్తన.

[భజనచేసే విధము తెలియండి మోస్తరు]

జననిపాదములాశ్రయించండీ, జనులార మీరు। మననుగన్న భూమిగొలువండీ॥ జ ॥

1 ఘనజగంబే గర్భమందున। మనుచునుండెడు లోకమాతను మనమునం దెడబాయకెప్పుడు। వినయభక్తులతో భజింపుడు॥ జ ॥

2

2 దూరమాలోచించి చూడండీ, నరులారమీరు । వేరేదూరాలో చనలు మానండీ । భారమనక జగంబునంతయు పీడింపులో మోసేటితల్లికి ధీరులను సామర్థ్యులగు మన । పూరుషులై గాకన్యులెవరు॥ జన ॥

3 మూఢులై మీరెగిరిపడకండీ నరులార యెపుడు । మాతృభూమి స్మరణసేయండి । మూఢులై యజ్ఞానమున మీ।గాఢముగు స్వదేశభక్తిని।రూఢిపరచక పాడయిన చో।రూఢిగా నరకంబు గలుగును॥ జనని॥

4 మాతృద్రోహం సేయబోకండీ. నరులారమీప్రియ, ధాత్రిని వ్వుడు మరచిపోకండీ-మాతృద్రోహం జేసిమీరొక, శత్రువులుగాబయలు దేరి, యపాత్రులైయమబాధపడు చెడుపుత్రులై ధరబుట్టనేటికి॥ జ॥

5 మాయలందున బడక బ్రతుకండీ, జనులారమీరు, హాయిగను మీభూమిగనుగొండీ। మాయలన్నిటిగడచి మీరెడ। బాయకను భూదేవి సేవలో। చేయగలిగినదెల్ల జేయుడు। స్వాయత్తముగ హాయినుండుడు॥ జ॥

6 ఆశలకు మీరెపుడు బోకండీ, జనులార, మోహ।పాశములం బడి పాడుగాకండీ। ఆశ యెపుడు వినాశకరమని। లేశ మనుమానింపక యీ।దేశ మిదిగో పారజూచియు, దాసులై మన నెల్లగన్న॥ జననిపాదము లాశ్రయించండీ॥

తే॥ ఒరే, మనమందరము మన యేకమాతయగు జగన్మాతను పూజించుటకై పోవుదము రండు.—
"శ్రీ యఖండకోటి బ్రహ్మాండ మహాగర్భ జగజ్జననికి జేయ్ శ్రీజగన్మాతకు జేయ్"

3 వ రంగము.

(ప్రవేశము జగన్మాత.)

జగ—

హా! హారా! దైవవిచిత్ర మేమియొగదా యాశ్చర్యమైతోచనే,
యీరమ్యంబగు పూలతామయి సుమావృతస్తమహాంపు రాం

తారంబుల్, గగనంబునందెసగు సౌందర్యంపు సంతాన మిం
పారగ భూమిజరించు జంతు సముదాయంబుగ వినోదంబులై!

మరియు,—

క॥ ఒకవృక్షము నొకవృక్షము
నొకపక్షియు నొక్కపక్షి యుర్విసమస్తం
బొకదాని నొకటి బోలక
సకలవిధంబులను మూర్పు జగమున దోచున్ ।

ఆహా! యేమి యీభూమిపై బారులు దీర్చి పారాడు చిత్ర
చిత్రకీటకంబుల సౌందర్యము! ఆహా! యేమి యీఘోరారణ్యంబున
నేత్రోత్సవముగావించు వింతవింత ఫలపుష్పలతాసయిత వృక్షజాలం
బునగ దిరుగాడు జంతుసంతానము! ఆహా! కన్నుల మిరిమిట్లుగొలు
పుచు నాకసమ్మునంటిన యీ పర్వతరాజములనుండి మధురగానము
సేయుచు భూమిపై దుమికి చివ్వచివ్వున పరువులెత్తు నీదిర్మలోదక
ప్రవాహముల సౌందర్యమేమి? ఆహా! నేత్రోత్సవము-నేత్రోత్సవము-
నేత్రోత్సవము.

(తలికిపడి) అయ్యో! దైవమా, రమ్ము-రమ్ము-నాముద్దుజంతు
వులు నీటంబడి నశించుచున్నవి! అక్కటా! యీనూత్నజీవులు తీవ్ర
వాయువులచే గొట్టుకొనిపోవుచున్నవి! కటకటా! యేమి యీఘో
రము! ఈజంతువులు తమలోతాము పోరాడి కూలుచున్నవి! హారి
హారీ! అదుగో, అదుగో. పారాడుచున్న యీపురుగులను పక్షులు
తన్నుకుపోవుచున్నవి! కటకటా! యీవిపరీతములను జూచి నేను
భరింపజాలను!

సీ॥ ఈ చిన్నిపురుగుల కేహాని లేకుండ
నేనెట్లు గాపాడుదాన నొకొ
అకట! యీ నోరులేనట్టి జంతుసమూహ
మేరీతి గాతు నే నేమి సేతు

ఈ సుందరంబైన వృక్షజాలమునకే
కీడురాకుండ గాపాడుటెట్లు
అజ్ఞానతిమిరంబునం దోలలాడు నీ
ప్రాణులకెట్లు పుణ్యము లభించు॥
ఈవిషాద పరిస్థితులెట్లు సైతు
నెవరికై యేడ్తు నాచేత నేమియగును
యేదియెట్లనో నాకేమి యెరుకపడును
దైవమా! నీ మహామాయ తరమెదెలియ॥

అదుగో నా నరసంతాన మిటువచ్చుచున్నది. వీరిస్థితి యెట్లుండునోగదా!

[ప్రవేశము (నరులు కేశవుడు, నారాయణుడు, మాధవుడు, గోవిందుడు)]

—• కీర్తన •—

దండాలమ్మోమ్మాలె తల్లి జగన్మాత
నీయుండా మమ్ముండనీయె లోకమాత
నీగర్భమందు బుట్టినామె లోకమాత
మాకు నిర్భయమెగలిగిందె జగన్మాత
ఏలోన్నడ్నిదలుచుకుంటూ లోకమాత
నీ కాల్లకిమ్రొక్కుతామె జగన్మాత
మాపాణా ల్నీకిత్తామె లోకమాతా,
మమ్మపాలించి యేలుకోవె జగన్మాతా॥
అని సాష్టాంగప్రణామము లాచరింతురు.

జగ—నారాయణుని మీరు నరులారా
ఆరాధించండయ్యా నరులారా,

నరు—నీవే నారాయణుడవు జగన్మాత
నీవే మమ్మేలుతల్లివి లోకమాత॥
జగ—పరమేశ్వరుని మీరు నరులారా,
మరువక దలచండి నరులారా॥
నరు—పరమేశ్వరుడ వీవె జగన్మాతా
పరచిపోద్దామంటె లోకమాతా?॥
జగ—ఒక్కడే దేవుండు నరులారా,
యెక్కడైనా యుంటాడు నరులారా,॥
నరు—ఎక్కడైన నీవేను లోకమాతా
మొక్కెదము రక్షించు జగన్మాతా॥

జగ—బిడ్డలారా, పరమేశ్వరుడే మిమ్ములగాచువాడు. నేనూరక నిమిత్తమాత్రముదాననే. ఆపరమేశ్వరుడు సృష్టిప్రపంచమునవెల్ల మీయందెక్కుడు భారముంచెను. మీచుట్టుప్రక్కలనుండు ననంతకోటి జీవరాసిని గాపాడుచు, మిమ్ముమీరు గాపాడుకొనుభాధ్యత మీయందున్నది.

కేశ—అమ్మా మాకేం సెప్పాలాప్పా సెప్పు. మేమిప్పుడు సేసాస్తాం. మాప్రాణాలుంటే నీపాదాలసాక్షి యెంలోటులేదు.

ఇతరనరులు—ఓ-మేమంతా సిద్దం, సిద్దం.

జగ—తనయులారా, నాకేమికావలయును! మీరందరు క్షేమముగానుండుటయే నాకుకావలసినది. మీలో మీరైకమత్యముగలిగి తలాయొకపనిని నెరవేర్చుకొనుచు నిరంతర పరమేశ్వరధ్యానతత్పరులై భూతదయాస్వభావులై ధర్మమార్గావలంబకులై సత్యప్రియులై యహింసాస్వరూపులై నిత్యకర్మానుష్టానపరాయణులై సదా వర్తించుటయే నాకు పరమసంతోషము. అట్లు ధర్మసత్వగుణములు గలిగి, ప్రపంచసేవయందు నిమగ్నులై స్వార్థపరులుగాక వర్తించువారికే బ్రహ్మత్వము

సిద్ధించును. అనగా వారు పరమేశ్వరునికి సర్వదా సాన్నిహిత్యమునందుదురు.

న— తల్లీ, మాలో మాకేమియు భేదాలు లేవు. మేమందరము తలా యొకపని చేసుకొనుచున్నాము. కాస్తకష్టపడితే మాయందరికీ కావలసినంత తిండి నీయనుగ్రహంవల్ల సిక్కుతుంది.

జగ— బిడ్డలారా, సంతసించితిని. కడకు నేను జెప్పవలసిన విషయము లేవి యనిన,

సీ॥ నరులార, మీరెల్ల హరిభక్తి నేవేళ
మరువకుండుటయె ధర్మంబు మొదట
జనులార, మీరహింసా దీక్ష నెపుడు స
ద్భక్తిఁ గైకొనుటె విధ్యుక్తమెపుడు
బిడ్డలారా, మీరు ప్రియమార నైకమ
త్యముగల్గి వర్తించు టొసరంబు
మనుజులారా, యెప్పుడును న్యాయసత్యాది
సద్గుణంబుల వీడి జనగవలదు

గీ॥ అవని లౌకిక సంబంధమందు మునిగి
యిహసుఖంబులకే తపియింపవలదు,
పారమార్థిక చింతన బాసియెపుడు
మెలగ వలదయ్య నా ముద్దు బిడ్డలార॥

అందరు— తల్లీ నీయనుజ్ఞలన్నియు శిరసావహించితిమి.

జగ— తనయులారా సంతసించితిని మాకింక సమంగళ మవ్వితిహాతి బగుగాక! పరమేశ్వరుడు మీకు సర్వదా శుభములొసగుగాక! ధర్మము వర్థిల్లుగాక! మీకు జయము చేకూరుగాత! నేనిక పోవ వచ్చెద. (నిష్క్రమించును)

కే—ఒరే మనభూదేవితల్లి చెప్పినప్రకారం మనమంతా తలాయొక పనిచేసుకొని చక్కగానుందాము. నాకు పరమేశ్వర రహస్యమును కనుగొనవలయునని బుద్ధిపోవుచున్నది. మనను సృష్టించిన ఆ ఆదిబ్రహ్మ మహాత్మ్యమును తెలిసికొనవలయును.

నా—నాకు ప్రపంచమునందు బాధింపబడువారిని గాపాడి దుర్మార్గము నడంచుటనిమీద నుండవలెనని కోరికగానున్నది.

మా—మనకందరికి కావలసిపనులన్ని చేయుచు ప్రాణికోటిని కాపాడవలెనని నాకు కోరికగానున్నది.

గో—నేను భూదేవి కరుణాకటాక్షమును సంపాదించి, మనకందరికి యాహారము నార్జించిమీకు తోడ్పడవలెనని యున్నది.

కే—సోదరులారా, మననలుగురికి ముఖ్యమైన యన్ని ధర్మములపైనను బుద్ధిపోయినది. కావున మనబుద్ధి ననుసరించిన మనమన ధర్మంబుల యథావిధిగా నెరవేర్చుకొనుచు సుఖముగా నుందము రండు. కాని మనమందరముగూడ భగవంతుని ధ్యానమును మరువక, పాపమున కెడమీయక ప్రవర్తింపవలయును. పోవుదము రండు. (నిష్క్రమింతురు)

॥ సంస్కారిణి ॥

ద్వితీయాంకము.

(1వ రంగము.) (కలియుగప్రారంభము)

(ప్రవేశము - కేశవశాస్త్రి)

కేశ — ఆహా! కాలమెంతలో మార్పు జెందుచున్నది! ఆది బ్రహ్మ ప్రపంచ మంతయు సృష్టింపబడి, క్రమ క్రమాభివృద్ధిని గ చుచుండ, అత్యద్భుతమగు పూర్వచారిత్రను శాశ్వతము జే చు, యుగయుగంబులనుగూడ చివ్వ చివ్వన దాటి కాలమె రివ్వన పరుగెత్తుచున్నది! అప్పుడే మొదటి మూడుయుగ లును గడచి నాలవయుగ మారంభమగుచున్నది.

సీ॥ నారసింహా ద్యవతారంబులను గాంచి
కృతయుగంబటు పవిత్రతవహించె
శ్రీరామచంద్రుని చెల్మి జేయుట చేసి
త్రేతాయుగంబట్లు పూతమయ్యె
శ్రీ కృష్ణమూర్తి విజృంభించుటను జేసి
ద్వాపర యుగమట్లు ధన్యమయ్యె
నాలవయుగమందు నాధుడై కలిరాజు
చెలరేగ కలియుగంబిల జనించె

గీ॥ ఇంక సకలదుర్మార్గము లంకురించి
పాప మభివృద్ధిగాగ ప్రపంచమెల్ల

క్రిందు మీఁదౌనటంచును కుందు మకట !
మరల కల్క్యవతారంబు నరయు టెపుడొ!

భూలోకస్వర్గంబనంబడు యాసేతు హిమవన్నగ ప్రాంతమగు నీ భారతపుణ్యక్షేత్రమున ననర్థకములు వాటిల్లకుండుటకై సకల మతాచార, వర్ణాశ్రమధర్మంబులను యథావిధిగా నెరవేర్చుచుండవలయును. అందు భూసురులైన బ్రాహ్మణోత్తములు తమతపోమహిమచే కలిరాజపాలంబడకున్నచో నంత భయము లేదు. కలిరాజు దుర్ణయంబులకు జ్ఞానవంతులగువారు వలలలో బడకుండ నుండవచ్చునని మున్ను అభిమన్యునందనుండగు పరీక్షిన్నరేంద్రుండు శపించె. ఆహా! జ్ఞానభాగ్యులగు బ్రాహ్మణ వంశం బెట్టి పవిత్రవంతము.

సీ॥ స్నానసంధ్యాద్యనుష్ఠానంబులను జేసి
యరుణోదయమునకే హోమిగాంచి
పంచాంగమును చేతబట్టి యింటింటికి
మంచిచెడ్డలు దెల్ప బయలుదేరి
జనులెల్ల భక్తితో చారెడేసియొసంగు
గింజేలన్నిటి జేర్చి గృహముకేగి
దైవతార్పణజేసి సావకాశంబుగా
నన్నపానాదుల నారగించి
గీ॥ లేచి, వేదాధ్యయనమింత యాచరించి
యేపురాణమొ, పదిమందికెరుకపరచి
చీకుచింతలు లేకుండ స్వేచ్ఛతోడ,
బ్రతుకు బ్రాహ్మణునకు సాటిమనుజుడెవడు ?

అట్టివారికింక ప్రపంచసంబంధమే యనావసరము. కాని దౌర్భాగ్య విషయమిట్టుకు మమ్ము బాధించుచున్నది. అది యెద్దియనిన,—

సీ॥ నిదుర లేచినదాది నిముసమైనను తీర
కయె రైతులెల్లరు కష్టపడగ,
వినుఁడు విశ్రామంబు లిసుమంత లేకయే
వ్యాపారమున మున్గి వైశ్యులుండ
బ్రాహ్మణులను గాచి కులధర్మమును నిల్ప
క్షత్రియులెల్లప్డు శ్రమపడంగ
జనులెల్ల వారివారి నియమితంబైన
పనులలో మగ్నులై బ్రతుకుచుండ

గీ॥ దైవమనుగంటి రాక్షసత్వంబు జగతి
ప్రబలనీకుండగా పాప బ్రాహ్మణులకు
విధియనంగను పుడమిలో విప్రకులము
వెలసెననితోచు నది నెరవేరుటెట్లో!

మాకు ప్రపంచములో నీసంబంధము మాత్రమే గలదు. మేము నెరవేర్పవలసిన మహాధర్మమున కనుకూలముగ ప్రపంచమంతయు మాపై నమితభక్తి గలిగియుండును

మ॥ జనులెల్లన్ మము దైవతుల్యులను విశ్వాసంబునన్ జూచి, మా
కు నమస్కారములాచరించుచు ప్రియోక్తుల్ మాదెసన్ బల్క, మం
చిని చెడ్డన్ మముగోరి గన్గొనుచు నాశీర్వాదముల్ బొందుచున్
వినయంబొప్ప మెలంగుచుందురు సదా వేయేల మా సేవలో॥

అట్టితరి మాయందెంతయో భారముండుననుటకు సందియము లేదు. మాపై వారికిగల భక్తిని నిలుపుకొనుటకు మాయర్హతను మేము కాపాడుకొనవలయు. అట్లొనర్చుటకు—

తే॥గీ॥ స్వార్థమను మాట మరచిపోవలయు మొదట
సర్వజీవుల సమదృష్టి సాకవలయు
హింసయను మాటయెపుడు సహించరాదు
ప్రాణికోటిని సేవింపవలయు నెపుడు॥

మరియు—

తే॥ గీ॥ స్నానసంధ్యాగ్ని హోత్రాది సకల కర్మ
లుచితరీతిస గావించుచుండవలయు
వేయియేటికి మేను గావించుపనులె
యుర్వికెల్ల నాదర్శమై యుండవలయు॥

ఇట్లు వర్తింతుమేని జగమంతయు బ్రాహ్మణులపై భక్తివిశ్వాసములు గల్గిధర్మమార్గమున నడుచుచుండును. ఓహో పురాణకాలక్షేప సమయమైనది. అదిగో జనులందరు వచ్చుచున్నట్లున్నారు.

(అనుచు. దర్భాసనముపై కూర్చొని పురాణగ్రంథమును చేకొనును)

(ప్రవేశము: నారాయణవర్మ, మాధవగుప్త, గోవిందదాసు వ॥)
(అందరు సాష్టాంగ నమస్కారము లాచరించి కూర్చుందురు.)

కే— సోదరులారా, యీరోజు మనవారందరికి క్షేమమేగదా.

నా— క్షేమమేగాని నేడొక్క విశేషము జరిగినది.

కే— ఏమది! ఎవరికిని ప్రాణహాని లేదుగదా!

నా— లేదు; కాని యొకచోట నొకడొక జంతువును జంపుచుండెను. నేనదిజూచి యాజంతువును గాపాడుటకై యాతనికడకురికి వారింపగా, నాత డూరకొనక తిరుగబడెను. అది యేమని యడుగ "స్వభావములో నొకజంతువు నొకజంతువును తినుటలేదా కావున నేనుమాత్ర మీజంతువు నేల భక్షింపరాదు?" అని జవాబు చెప్పి మరల జంతువు వెంటబడెను. నేనతని వధించి జంతువును గావదలచితినిగాని నా మనంబొప్పక మిన్నకుడుగుదమని తలంచితిని ఇంతలో నాజంతువు పారిపోయెను.

కే— శివశివా! ఎట్టిఘోరము? ఆతనిని నీవు వధింపకుండుట

మంచిదేగాని యాకిరాతకుని మనలోచేరనీయవద్దు. పరమేశ్వరుడే యతనిని శిక్షించును.

గో— అయ్యా, పరమేశ్వరుడు శిక్షించుననుట తోడనే నాకొక సందియము తోచుచున్నది. అదియెద్దియనిన,

క॥ 'హరి హరి' యని యెల్లప్పుడు
మఱువవు పరమేశు నీవు మాగతి యేమో
హరిపదముల సేవింపగ
నరనిముసము తీర దాత జాగ్రహాపడడే!!

మా— భేష్ నేనును ఆవిషయమే యడుగదలచుచుంటిని

శే— మంచిప్రశ్న నడిగితిరి. నేనీరోజు పురాణములో వర్ణాశ్రమ ధర్మములను గూర్చి చదువనెంచితిని. అందు మనుష్యులేయే పనులు చేయువారైనను వారి వారి యనుకూలవిధముల పరాత్పరుని సేవించినయెడల వారికి మోక్షములభించునని చెప్పబడి యున్నది. మనవాండరకు మేయేధర్మముల నిర్వహింపవలయునో అధర్మముల నాచరించిన మనకు మోక్షము లభించును. అధర్మములిందు నిరూపింపబడినవి.

నా— అట్లయిన తక్షణము మొదలుపెట్టుడు.

శే— ఇదిగో ప్రారంభించుచున్నను:—

(పురాణము తెరచి చదువును.)

"—నారదుండు ధర్మరాజునకు వర్ణాశ్రమధర్మంబులు దెలుపుట:—

... ...

... ...

క॥ దమమును శౌచము దపమును
శమమును మార్దవమును కృపయు

క్షమయును హరిభక్తియు హ
ర్షము నిజలక్షణము లగ్రిజాతికినధిపా॥

ఉ॥ శౌర్యము దాన శీలము బ్రసాదము నాత్మజయంబు తేజముఁ
ధైర్యము దేవభక్తియును ధర్మము నర్థముగామమున్ బుధా
చార్య ముకుందసేవలును సత్కృతియున్ బరితోషణంబు స
ద్వీర్యము రక్షణంబుఁ బృధివీవరశేఖర, రాజచిహ్నముల్॥

క॥ ధర్మార్థకామ వాంఛయు,
నిర్మల గురుదేవవిప్ర నివహార్చనముల్
నిర్మదభావము బ్రమదము
శర్మకరత్వమును వైశ్య జనలక్షణముల్॥

ఉ॥ స్తేయములేని వృత్తియు శుచిత్వమునన్నుతియున్ ని శేషులన్
మాయలులేక డాయుటయు మంత్రము సెప్పక పంచయజ్ఞముల్
సేయుటయున్ ధరామరులసేవయు గోవుల రక్షణంబు న
న్యాయము లేమియున్ మనుజనాథ, యెఱుంగుము శూద్రధర్మముల్

మరియు పతివ్రతా లక్షణంబులెట్టివనిన—

సీ॥ శీలయము పాటించి నిర్మల దేహయై
శృంగార మేప్రొద్దు జేయవలయు
సత్య ప్రియాలాప చతురయై ప్రాణేశు
చిత్తంబు ప్రేమ రంజింపవలయు
దాక్షిణ్య సంతోష ధర్మమేధాదుల
దైవతమని ప్రియుఁ దలపవలయు
సాధుజేపద్ధతి నడచు నాపద్ధతి
నడచి లబ్ధంధుల నడపవలయు

ఆ॥ వె॥ మార్దవమున బతికి మజ్జనభోజన
శయన పాన రతులు జరపవలయు

విభుడు పతితుడైన పెలదిపాతివ్రత్య
మహిమచే బుణ్యుజేసి మనుపవలయు॥

క॥ తరుణి తనప్రాణవల్లభు
హరి భావముగా భజించి యతడును దానున్
సిరికైవడి వర్తించును
హరి లోకమునందు సంతతానందముగన్

క॥ ఉపవాసంబులు వ్రతములు
దపములు వేయేల భర్తదైవతమని ని
ష్కాపటత గొల్చిన సాధ్వికి
నృపవర, దుర్లభము లేదు నిఖిలజగములన్

మరియు సంకరజాతులయిన రజక చర్మకారక నటబురుడ వర్తక మేద భిల్లురను నంత్యజాతులేడ్వురకును జండాల పుల్కస మాతంగజాతులకును నాయాకులాగతంబులయిన వృత్తులఁజౌర్యహింసాదులు వర్జించి సంచరింపవలయు.......................... సత్వ స్వభావంబులోడ నెవ్వాడు దప్పక నిజ వంశాచారవిహితధర్మంబున వర్తించు నరుండు మెల్లన స్వాభావిక కర్మపరత్వంబువిడిచి ముక్తినొందును జాతిమాత్రంబునఁ బురుషునికి వర్ణంబు నిర్దేశింపంబని లేదు. శమ దమాది వర్ణలక్షణవ్యవహారంబుల గనవలయు ....

(ప్రవేశము: పంచముడు చచ్చినగొడ్డు నీడ్చుకొనుచు
రక్తహస్తములతో)

పూ—అరరరే-ఇదేమిటిదేమిటి!

నా—ఇతడే యాతడే, నేను కలిసికొనినది-ఇతడు-ఇతడే.

శే—రామ-రామ-రామ-ఛీ, అవతలకు పో- (అని లేచి దూరము
జరుగపోవగా తక్కిన ముగ్గురునుగూడ లేచిపోదురు.) నీవు ఘ

సమీపమునకు రావలదు. నీవు గడునీచమైన పనిచేయుచున్నావు! దూరముగా నుండుము!

నిమ్న ఛండాల మతంగజాతులందఱుగూడ చౌర్యహింసలు నిషేధింపబడినవి. నీవు బహిరంగముగా హింసజేయుచున్నావు. కావున నీవు మాపలుగురిలోనను చేరక పంచముడవై మాకు దూరమున నూరి వెలుపలనుండుము. నీకృత్యములు మేము సహింపజాలము.

అందరు— ఛీ! పొమ్ము పొమ్ము.

పం— దీనిని నేను సంపలా- సచ్చినదాన్ని యీడ్చుకుపోతుండా- ఇదాడ పడుంటేను కుక్కలు పీక్కుతింటువున్నాయి-నేను చూచి మాయింటి కీడ్చుకుపోతుండా!

కే— నీవీ దారిని గాక ఊరివెలుపలిగుండా పొమ్ము. ఇంటికేల గొని పోవుచున్నావు?

పం— కోసి తింటానికి.

కే— శివ-శివా-ఛీ పాపాత్ముడా!

తే॥ గీ॥ ప్రాణిహింసయె కడుఘోరపాతకంబు,
అందు మాంసభక్షణ మధమాధమంబు,
నీవు రెంటిని గావించినావు నీచ,
ఛీ! యిటులరాకు, మామధ్య జేరదగదు॥

పం— మీకు దంణంయెడతాగాని నేనొకటడుగుతా సెప్పండి

ఆ॥ వె॥ పిల్లి యెలుకబట్టి పీల్చి నత్తురుదాగు,
బల్లి పురుగులెన్నొబట్టి మ్రింగు,
అడవిలోన నూడ నపరిమితంబుగా
నొకటినొకటి సంపుసుంకు నేల? ॥

కే— ముందు నీవు దూరముగా నున్నచో చెప్పెదను

(పం. దూరమునకు పోవును)

వినుము—

మ॥ నరజన్మంబు సమస్త జన్మములలో నాణెంబుగాఁగఁ బరా
త్పరుఁడే సృష్టియొనర్చి, మానవుల మేధాశక్తియుఁ జ్ఞానముఁ
గరుణాదృష్టియు నుంటఁగల్పి యిటు లజ్ఞానాంధకారంబునన్
బరులుఁ మూఢమృగంబు లొక్కటని యెంచఁ సిగ్గులేదేలరా॥

అందరు— ఛా, ఛా, అవతలికి పొమ్ము; పొమ్ము.

(అని వెళ్ళ గొట్టుదురు)

కే—మనమీతని నిట్లు బహిష్కరించుటవలన యితనొకప్పటికైన జ్ఞానముసంపాదింపక పోడు. నేను మనమింక పురాణకాలక్షేపము నాపి యెవరిపనులపై వారము పోవుదము.

నా—ఈపంచముని మనలోనింక చేరనీయకూడదని నిశ్చయించుకొంటిమి

మా—మరల బుద్ధివచ్చువరకు మనదగ్గరికి రానీయవద్దు

గో—అసలు రానీయవద్దు. ఈవేళ కింకపోవుదము (కేశవునకు నమస్కరించి అందరు నిష్క్రమింతురు)

2. వ రంగము.

ద ర్బా ర్

కలి మహా రా జు.

(మంత్రులు— దైవదూష్యకు- హింసరాజు అధర్మవర్తి వ
అసత్యమూర్తి వగయిరా)

దైవ— హే! డాంబికాడంబరాదంభక ప్రశిక్షాధురీణా, హే నిరుమాన నిరుపయోగ నిరసన విరస దురంధరా, సకలదుర్మా

దురదృష్ట దుర్బుద్ధి దుష్టచక్రవర్తీ, సర్వనీచాతినీచ చండాల క్షేమజమహారాజాధిరాజా, హే కలిమహారాజా జయము. జయము. ఏదీ భవదీయ ప్రభావాసనమ్మును నించుక సేవకుల వీనులవిందుగా వినిపింపుము!

ఇతరులు:— అవశ్యమవశ్యమహో మహాశూరి రాజాగ్రగణ్యా.

క:— హే, మంత్రివరులారా, భవదీయ భక్తివిశ్వాసములకెంతయు సంతసించితిమి. వినుడు:—

మదీయనిర్మితస్థానంబులు ప్రాణివధ స్త్రీ ద్యూతపానంబులును, మరియు సువర్ణమూలంబగు నసత్య మద హింసా వైరంబులను పంచప్రదేశములును అయియున్నవి. తదానుసారంబుగానే జేయు మహాకార్యము లాలకించుడు.

సీ॥ అగ్రజాతికి నేనహంకారమును నేర్పి
స్వార్థమతుల జేయ పాటుపడుదు.
క్షత్రియులకు రాజసౌఖ్యముల్ రుచిచూపి
ధర్మముల్ మరపించుదారి జూతు
వైశ్యులందరిని దుర్వ్యాపారములముంచి
ధనలక్ష్మికూడగట్టను కుదుర్తు
శూద్రజాతికి పెక్కు క్షుద్రబుద్ధులు నేర్పి
భక్తివిశ్వాసముల్ పాడుసేతు

గీ॥ మతములను భ్రష్టమొనరించి మంటగలిపి
దైవనిర్మాణమెల్లను తారుమారు
జేసి సద్భావమెందు నశింప జేతు
కలిమహారాజు నాపేరు గాంచుకొనుడు.

ఇంకను:—

శా॥ దైవబ్రాహ్మణ గో మహాఋషి మహాత్మ్యంబెల్ల క్షీణింపగా
భావ్రాదేశము నీచబుద్ధులు దురభ్యాసంబులున్ తీవ్రతో

షావేశంబు కుయుక్తి బానిసతనం బల్పాయువుఁ హింసయుఁ
యావద్భూమి నలంకరింపగను రాజ్యంబేను పాలించెదఁ ।

మరియు మంత్రులారా, మీకర్తవ్య మేమి యనిన,—

సీ॥ ఒకజాతిపైన నింకొకజాతి నెక్కించి
వేడుకతోడ మీరాడుకొనుడు,
ఒకరిపై నొకరి కన్యోన్య వైషమ్యముల్
గలిపించి చోద్యంబు గాంచుకొనుడు,
కులభేదములు వర్ణములభేదములు బైలు
చేరగా ముచ్చట్లు దీర్చుకొనుడు,
ఘోరయుద్ధంబులఁ క్రూరాయుధములతో
సాము సేయుచు సంతసంబుగనుడు,

గీ॥ అందళముల పైవారిని క్రిందఁద్రోసి
క్రిందివారి నందళము లెక్కించుడెపుడు,
ధర్మరాజ్యంబునకు మారధర్మరాజ్య
మెందుస్థాపించి హర్షంబునొందుడెపుడు ।

మం—భేష్-ఫరాక్-కలిమహా రాజా-ఫరాక్-ఫరాక్.

మరియు,—

సీ॥ జారచోరత్వముల్ మేరలేకధరిత్రి
సాగింపవలయు మీశక్తికొలది
ప్రాణిహింస జగాన ప్రాబల్యమై, మాంస
భక్షణమొకటె విల్పంగవలయు
స్వాతంత్ర్యమడుగంటి సాంప్రదాయములెల్ల
గోల్పోయి మనుజులు కుందవలయు
సకల మతాచారసారంబు జచ్చి, మూ
ఢాచారమొక టూగు లాడవలయు

గీ॥ స్త్రీవిలోలత్వమవని విశేషమగుచు
మోహపాశంబుల జగంబు మునుగవలయు
వింతవింత వ్యాధులను గల్పించుచుండి
జనుల క్షాయు వెప్పుడో సంగవలయు॥

(భేష్ ఫరాక్ కలిమహారాజా)

— ఈయాకార్యములన్నిటిని సాధించుటకై ద్యూత, మద్యపానంబు లోపనిపై విరివిగా సాగింపవలయును. కాని మీరు కడు జాగరూకతతో మాత్రము మెలంగవలయును.

తే.గీ॥ కంటికగపడకుండ లోకమున నెందు
నిండిమారియుండునట, మీరు నేర్పుగలిగి
యతని కగపడకుండ మీమతము నెల్ల
క్రమముగా నెరవేర్చి నాకడకురండు॥

(అందరు) చిత్తము మహారాజా, మేమికపోయివచ్చెదము.

క—అవశ్యము మీకు దిగ్విజయము చేకూరునుగాత!

(మంత్రులు నిష్క్రమింతురు)

తే॥గీ॥ కాలమా, యింక కలిరాజుపాలబడితి
వేమి జేసెదవిపుడు? నీ వెగిరిపడిన
యూరకుండదు వీడు నీ మారకుండు
నా యనుజ్ఞకు లొంగియుండవలయు॥

(నిష్క్రమించును. తెరపడును)

సంస్కారిణి

తృతీయాంకము.

కలియుగము

1-వ రంగము.

[కలిబ్రాహ్మణులు]

(ప్రవేశము: వెంకయ్య శర్మ)

వెం—తే॥ గీ॥ జన్మలకునెల్ల నరజన్మసార్థకంబు
నరులలో బ్రాహ్మణులె పుణ్యనరులు జగతి
అట్టి బ్రాహ్మణకులములో బుట్టినాడ
నింక నాకేమిలోటు నాకెవరుసాటి ?

మేమేదిచెప్పితే అదేవేదం, ఇతరులకు వేదం చదువుకోటానికి యర్హత లేకుఁగదా, ఉన్నావాంళ్ళ కాగోడవ పట్టదు. మాకు పట్టినా పట్టకపోయినా మాపెద్దలు చదువుకున్నారుకాబట్టి మాకు తెలుసునన్నమాటే. సరి, సరి, అసలుసంగతి మరిచిపోయినా, ఒరే, ఓబయ్య శాస్త్రి, ఓబయ్యశాస్త్రి! (తెరలో—ఓయ్—ఓయ్)

వెం—యిటురా, యిటురా.

[ప్రవేశం-ఓబయ్యశాస్త్రి.]

—ఎందుకు ?

ం—మనము మొన్న అనుకున్న సంగతి యేంచేశావ్ ?

బ—ఏది! ఓహో, అదా! నీవు చెప్పింది బాగానే వుందిగాని, మన పూర్వాచారానికి విరుద్ధంగా వుంటుందేమోనని సందేహంగా నున్నది.

ు—సింగినాదం— "కాల మొక్కరీతి గడపవలయు" అన్నారు. కాలమానపరిస్థితుల ననుసరించి వర్తించాలిగాని, యెల్లకాలం వక్షటేమోస్తరా? ఈకాలానికి డబ్బు ప్రధానం. అదిలేకుండా ముక్కుమ్మూసుకొని కూర్చుంటె, వెర్రిబాహ్మలంటారు.

బ—సరేకానియ్,—నామట్టుకు నేను చద్దన్నము తిని బయలుదేరి మూడుఝాములదాకా తిరిగి రోజుకు అడ్డెడుబియ్యం సంపాదిస్తాను. ఇంతచద్దన్నమో ఇన్నియేసీళ్ళో కడుపులో పడితే రోజుకు 4,5 తద్దినాలు పెట్టిస్తాను. తద్దినానికి రూపాయికి తక్కువ యిస్తే వొప్పుకోను. ఇక పుష్కరాలు, పుణ్యతీర్థాలు వస్తే డబ్బుకేమీ తక్కువలేదూ.

ం—భేష్, బాగున్నది. ఇకనావంతు వూళ్లోతగాదాలు దస్తావేజులు లంచాలు అన్నినావే-వాడిజుట్టువీడికి వీడిజుట్టువాడికి ముడివేసి యెలాగోలాగు డబ్బుసంపాదించటం మనకు కావలసింది. ఈ రోజులలో కోర్టుకు ప్లీడర్లకు కొదవలేదుగదా. ఇక మనము వూళ్లోరయితులను నిద్రపోనియ్యం అదుగో యెవరోవస్తున్నారు. నీవీదారిని పో.　(శాస్త్రినిష్క్రమించును)

(ప్రవేశము రెడ్డి)

రెడ్డి—ఇదిగో, కరణాగారూ, మీరీయిపరీతం యిన్నారూ. మనూళ్లో రెండుపార్టీలున్నయిగదా, యెప్పుడైనా మీరు మాకన్న ముందుకమ్మోరికి సభలో తాంబూలం యిప్పించారూ? ఈ యిషయంలో తలకాయలు తలకాయలు పగలాలిసిందే! నాలుగు డబ్బులుపోగుగాంగానే వారిని కమ్మవారు అనాలటా, మమ్మల్ని రెడ్లు అంటారట-యిదేం నాయం సెప్పండి

వెం—ఎవరు వారిలో కట్టుదల?

రె— ఆ, ఆయనుండలా, సాజసింగిలేషు ముక్కలుచేర్చుకొచ్చి చౌదరీ అనిపేరు పెట్టుకున్నాడే, ఆయన

వెం—సరే ఆయనేనా? వీటన్నిటికి వేరే యొక యుపాయమున్నది (రహస్యముగా) నీకెందుకు ఆయనమీద 400 లాక నోటు వ్రాయించి కంప్లైంటుచేస్తాడానితో అన్నిరిమ్మలు కుదుర్తాయి

రెడ్డి—అదేందో వుపాయం సేస్తారనిగాదూ మీదగ్గరికొచ్చింది!

వెం—సరే పోదాంరా. (నిష్క్రమింతురు)

రెండవ రంగం

(ప్రవేశము కొమ్మలచౌదరి. మీసములు దువ్వుకుంటూ)

చౌ—పుట్టటం అంతా ఒకటేమోస్తరుగా పుట్టారుగదా, ఈభేదాలేమిటో! వారెక్కువేం మూతక్కువేం?-ఎవరికివారే; వారికి మేము వంగివంగి సలాములు సేయటమేం మమ్మలను వారు ఏయ్, ఓయ్, ఏమోయ్—అనటమేం?

[ప్రవేశం-ఓబయ్యశాస్త్రి బుడిచెంబుతో]

ఓబ—హరేరామ—హరేరామ—(పైకిచూచి) ఎవరానుంచున్నది (జవాబులేదు) అయ్యో, పలకరేం?

చౌద—మేము కమ్మవారం.

ఓబ—కమ్మవారు-ఎవరునీవు? (పారజూచి) నీవు—చౌదరీవి టోయ్

చౌద—ఓయ్ అంటే మళ్ళీ ఓయ్ అంటారు.

ఓబ—ఓయబ్బో—నీపని అంతవరకు వచ్చిందీ?

చౌద—ఆ, రాకేం-ముష్టిఅడుక్కున్నే నీకే అంతవుంటే మాకుండదూ

బ—సరే, సరే, నీతో మాట్లాడటమే బుద్ధితక్కువ-రామ, రామ కలికాలమని వూరికే అన్నారు!

(అని తలవంచుకొనిపోవును)

చౌద—ఇలా మొదలుపెట్టితేనేగాని వ్యవహారం కుదరదు. కుక్క-కాట్టికి చెప్పుదెబ్బ-వేదాలు వారే చదువుకోవాలటా-మాకు అర్హత లేదట-అరే వూడిపడ్డారుగా మోసు-ముమ్మూలను పిచ్చిముండాకొడుకులను చేసి యెన్నాళ్ళాడిస్తారో చూదాం.

(ప్రవేశము-మాదిగనందుడు.)

(చౌదరీగారికి సమీపముగా తొందరమీద పోవును)

చౌద—అరే, గాడిదకొడకా, వళ్ళుపై తెలియుటంలా?

నం—లేదులెండీ బాబూ, దంణాపెడతా-తొందరమీద పోతుండా,

చౌద—ఛా-గాడిదా, బ్రాహ్మలయితేనే దూరంగావుండాలనుకున్నావ్ నీకంటెకేం దిసాయించుండలేదా యేం-జాగ్రత్తగా బతుకులమ్మాకా?

నం—యేందండీ-మావూరుకుంటున్న కొద్దీ, మీదిమీదికొస్తున్నారూ?

చౌద—ఛీ-నోరుముయ్యి-చెప్పుతీసుకుతన్నేను (చెప్పువిడిచి చేతపట్టుకొని) మాబజారుకొచ్చి పైగా నాభూతరిస్తావేమ్?

నం—కొట్టండీ—యేంచేస్తాం—మాకర్మానుభవిస్తుంటాం—అంతేనా యింకేమన్నా చేస్తారా? ఆ ఉసుర్ అంటే మాజీవనంతీస్తారూ? తియ్యండిఅంతకంటే యేంచేస్తారూ; [అనుచు నిష్క్రమించును]

చౌద—ఇంకా నయం—నాలుగురోజులుంటే మాయిండ్లల్లోకికూడ వస్తారు? ఒక్క-బ్రాహ్మలకే కొమ్ములుతిరిగినవనుకొన్నారుగా మాలు. ఇహ జాగ్రత్తపడకపోతే లాభంలేదు.

[నిష్క్రమించును]

3 వ. రంగము.

(ప్రవేశము-సారా(విస్కీ)బుడ్డి చేతపట్టుకొని కుశాల్ రావు)

కుశాల్ — వారే, వా-ఏమిరాదీని మజా! ఇది ఫ్రెంచివిస్కీ! (అ
గుటగుటా తాగుచు) బలే, బలే, యీనీసా యామినీ క
తాగితే యీసారా తాగాలి- పోతేయీకామినీదగ్గరకే పోవా
లీరెండులేనివాడి బ్రతుకు బ్రతుకేనా.

ఉ॥ ఘోరముగ విస్కి తాగి, కడుపోకగు సిల్కులు గ్లాసుకోటు సొం
పారధరించి మన్మథుడో యాతనియమ్మ మొగుండో యంచు న
న్నారసి వాలుకండ్ల నిటురా యిటురా యని సైగసేయు న
వ్వారలలామలన్ గలయ స్వర్గ సుఖంబిక వేరనున్నదే॥

ఆహా! అందం అంటే వీరిదే అందం!

శా॥ అందంబొక్కటె యెంచిచూడనల రంభా మోహినీ తారలున్
క్రిందై పోదురు వారకామినులకున్; ప్రేమాది స్త్రీచిహ్నముల్
గందోయిన్ గదలించుటల్ పసిడిమేల్ కాయంబు గుల్కించుటల్
చందోయిన్ మెరపించుటల్ భళిర! వేశ్యాకాంతకే చెల్లెడిన్।

ఆహా, వారి లాలన యేమి!

సీ॥ ప్రియుడ నీకొరకేను వేచియున్నానురా
యని కవుంగిటిజేరి హాస్యమాడ,
నీకన్నన్యులు నాకేరు లేరురా
యని మోము గదియించి యదుముకొనుచు
ఫ్రెంచిజాకెట్లు తెప్పించివావాయంచు
ముసిముసి నగవుతో ముద్దులిచ్చు
సతికన్న పదిరెట్లు చనువుతో జేబులు
సవరించి కాసుల సంగ్రహించు

గీ॥ వేడ్కఁదొడఁ శయ్యపైఁజేరి, విటుఁడ, నన్ను
విడుతువా యని దీనయై వేఁడుకొనును,
అహాహా! యొకసారివారి ముఖాబ్జములను
జూచితరియింపకెక వేరుసుఖముగలదె!॥

(మరల విస్కీ రెండుగుక్కలు త్రాగి)

ఆనాడు పెండ్లి యూరేగింపున భోగముమేళములో యామినీ సుందరిని చూచినప్పటినుండియు నాకు నిద్రాహారములు లేకున్నవి. ఆహా! యేమి దానిసౌందర్య మహిమావిశేషము బలే బలే!

ఉ॥ చాలురదాని మోమునొకసారి సరాసరి జూచుకొన్న, ము
త్యాలసరాల నీనడు ముఖాబ్జము నవ్వులమూటగా, బలే,
బాల వరాల మూలర, శభాస్, రమణీమణి టక్కుటెక్కు నా
లాలితమేని సొంపుఁగనులార గనుంగొనకేటి జన్మరా॥

ఉ॥ ఏటికి సంపదల్ మరియు నేటికి రిత్తసుఖంబులండ్రు, వే
రేటికి స్వర్గసౌఖ్యమది, యేటికి వ్యర్థపు పాడుజన్మ, యిం
కేటికి సర్వ మిప్పుడమి, యీరతనాంగులతోడఁగూడి యా
మేటి సుఖంబుగాంచ కయె మేదిని మానుషజన్మమానుకో॥

(వహ్వా-శహాభాస్-అని విస్కీ త్రాగుచు స్వప్రహతప్పి)

కీర్తన.

1. యామినంటె యామినీర, కామినీ-దాని మోము జూస్తే నోరూర్తది భామినీ॥ యా॥

2. మోముజూపె భామినీ-నాకొక్క-ముద్దు నీయె కామినీ! కాముకేళి దీర్పరావె నామణీ, నీముద్దు-నామస్మరణ సేయుచుందు యామినీ॥ యా॥

3. ఓసోసి యామినీ, నాసొగసు కామినీ, విస్కీ తాగు భామినీ, సోకు సూడు వామణీ! యా॥

4. బలే-బలే-బలే-నే, నెల్తుండె యామినింటికి, రానీయ నెవరి దానింటికి, పోనీయ నింక దాని నెచటికి, మానానింక దాని సేవ నెప్పటికి ॥ యా॥

(నిష్క్ర......)

4-వ రంగము.

—• యామినీసుందరి •—

యా—

చ॥ పురుషులమంచు గర్వమున పొంగుచు, మీసములన్ సడించుచున్
మరిమరి విఱ్ఱవీగుచును మాటికిమాటికి "ఆడవాండ్లు మే
పిరికితనంబుజాప" నని ప్రేలెడు వీరులె మాపదంబులం
దొరిగి నమస్కృతుల్ సలుపుచుండరె బానిసలౌచు సర్వదా॥

సీ॥ మీసముల్ మెలుపుచు మిట్టిపడెడివారిఁ
గనుసైగ మాత్రానఁ గట్టివైతు
కన్నుమిన్నునుగానక యెమండిపడువారి
నెక్కువాల్పొగరుకే నుక్కడంతు
అతిపరాక్రమశాలులౌ ధీరులనుగూడ
పలుకులోననె వశపరచుకొందు
రాజరాజులకును గాజులుదొడిగించి
మంచంపుకోళ్ళ బంధించియుంతు,

గీ॥ మేటిలక్షాధికార్ల నిమేసమునను
స్వల్పబిక్షాధికార్లగా సలుపుచుందు
పురుషజాతినే 'తహాతహా' పరుచుచుందు,
ఔర! యామినీ సుందరి కసాధ్యమగు నిశేది?॥

నాసామర్థ్య మెంచుకొనిన నాకే ఆశ్చర్యమగుచున్నది.

శా॥ కాసుల్ కంటెబు సొంతమూడ్చితిని గూకల్ పెక్కుగా జేసి యెం
తో సౌభాగ్యము జేర్చుకొంటి, మరియెంతో మందినాచేత స
న్యాసత్వంబు గ్రహించి "దేహి" యనుచున్ యాచించుచున్నారహా!
నా సామర్థ్యమెఱుంగ బ్రహ్మకయినన్ సాధ్యంబె యోజింపగన్!

అదిగో నాగరత్తం వస్తున్నాడు. ఇతడు సొంతమైనాడుగాని, యితని యాస్తి కాజేసే యుపాయము లాలోచించవలెను.

(నాగరత్తం ప్రవేశించి, తనలో)

నా—ఈనాడెంత ప్రయత్నించినను రూపాయి కూడ దొరకదయ్యె. నేడు నాగతి యేమగునో యేమో! కానిమ్ము ఇంతకాలము నుంచియున్న స్నేహమింతమాత్రముననే పోవునా!

యా—ఓహో నాగరత్తంగారా, యివ్వాళ మేము జ్ఞాపకం లేదు గాబోలు.

నాగ—ఆ, యెంతమాటన్నావు!

(అనుచు సమీపమున కూర్చొనబోవును.)

యా—అయ్యా, సమస్తము తెలిసిన మీవంటివారు స్త్రీలపై నిట్టి చనువు తీసికొనరాదు.

నాగ—(తనలో) ఓహో, యిది బెట్టుచేస్తున్నది! ప్ర॥ నీకోర్కె కొనసాగించక వచ్చితిననియా నీ యూహ!

యా—అట్లిన్నటికి రాలేరని నాకు తెలియును.

నాగ—చెలీ, నా మనవి యొక్కటి వినుము.

యా—నాకీ రోజున కొంచెము పనివున్నది. నేను పోవలె.

నాగ—నాకున్న సర్వసంపదలు నీ యాధీనము చేసితినని: నీవే యెఱుగుదువు.

యా—నీకన్న పది రెట్లెక్కువ జేసినవారెందరున్నారు?

నా—నీ వట్లున్న దైనను నాకు చెప్పియుంటివా?

యా—నీతో వివాదమునకు నాకవకాశము లేదు.

నా—యామినీ, నీవిట్లుందువని నేనెన్నడు తలంచలేదు. నాస్థిరాస్తి యంతయు నీపేర బెట్టుటకయి యీరోజు పత్రము వ్రాసుకువచ్చితిని

యా—(చిరునవ్వుతో) నాగరత్నంగారూ, యింతలోనే మీమొగం అలా నల్లపడ్డదేం? (అని సమీపమునకు జేరి మీఁద చేయివైచును)

నా—చెలీ, నీకెక్కడ కోపమువచ్చునో యని యట్లుంటిని. నాతలిదండ్రులు నామెడకంటగట్టినప్పటినుండియు నాపెండ్లామన్న నాకసహ్యము. పంచప్రాణములను నీపైననే పెట్టుకొని యున్నాను. అందువలననే నాయాస్థినంతయు నీకర్పించుటకు సిద్ధమైతిని నాసర్వమును నీచేతిలోపెట్టితిని.

యా—ప్రియా, ఇన్నాళ్ళనుండి నన్ను నీవెరిగియు నిట్లనుమానపడెద వేమి? దినదినము నాకొరకెంతమంది వచ్చి తిరిగి పోదురో నీవెరుగవా? నీమనస్సు కనిపెట్టుటకై మొదట నట్లుపలికితిని.

మ॥ నినుగన్గొన్నక్షణంబె నామనములో నీపైన గాఢంబుగా
ననురాగంబొదవెన్, నినున్ విడువ నిద్రాహారముల్ గల్గునా
యను భీతావహమందు లోజనించెను ప్రియా, యైశ్వర్య! మనోన్యస్త ప్రే
మను సృష్టించె పరాత్పరుండు మన జన్మంబింక ధన్యంబుగా॥

నా— మ॥ చెలియా నాపయి నిన్ను ప్రాణములతో చిన్నారిపొన్నారివై
కలుమంబెప్పుడెటుంగకే యిటుల నన్ గాఢానురాగంబుతో
దలపన్ నాకిక చీకుచింతగలదే? దైవప్రయత్నంబుగా
గలిగెన్ నీకును నాకు చెల్మి, మనసౌఖ్యంబెన్న శక్యంబొకో॥

యామినీ: సుందరీ, నీకొక్క మాటచెప్పెదను వినుము,—

తే॥ గీ॥ ఒల్లనిక బంధుమిత్రుల నొల్లనసలె
చిన్నతనమున మెడగట్టుకొన్న సతిని,

ఒల్లనిక నిల్లువాకిలి, నొల్లనేమి
నిన్నుదక్క వేరుగ యామినీ లతాంగి॥

ఇదిగో, నాయందు నీకెట్టి శంకయును లేకుండ నీపత్రమును సమర్పించుచు సర్వమును నీయధీనము చేసితిని.

(అని దస్తావేజు చేతికిచ్చును.)

యా—(పత్రముపందుకొని) ప్రియా, నీకన్న నాకీతుచ్ఛపు ధనమొక లెక్కయా. నాయందు నీకు గల యనురాగమెరుంగుటకై యడిగితినిగాని వేరుగాదు. ఈపత్రము మన యిరువురిలో నెవరి దగ్గిరనున్ననేమి. యుండనిమ్ము (అని రవికె జేబులోనుంచు కొనును.

(బయటతలుపు చప్పుడి)

(లోనయామినితల్లి— ఒసే, అమ్మాయ్, నీతెలివిపాడుగాను. ంతసేపే)

అదిగో, మాఅమ్మ కోపపడుచున్నది. ఆమె బహు ముక్కోపి గాకు బహుపీడగానున్నది. మీరు వెళ్ళిరండీ.

రాగ—అలాగే-తొందరగావస్తా-ఇదిగో ఒక్క ..... (ముద్దు)

యా—మరల వత్తురుకాని ఈవాకిలిన వెళ్ళండి.

రాగ—సరేసరే— (అనుచు నిష్క్రమింతురు)

(అతిత్వరలో శయ్యను చక్క జేసి.)

యా—దీనివలన 10,000 లభించినవి. దీంతో సాంతము — ఇక యీ యన దగ్గరనున్న...

(మరల తలుపు చప్పుడి)

ఓహో కుశాల్‌రావు గారోలు. ఈయనను జేరతీస్తేనేగాని ంట పండదు.

(మరల తల్లి—అమ్మాయ్, అయిందిటే)

యా—ఆ ఆ. తలుపుతీయ్.........

కుశాల్‌రావుగారి వేలుంగరము నాకండ్లల్లో మెదులుతు యున్నది.

[ప్రవేశం కుశాల్‌రావు—విస్కీబుడ్లతో]

కు— [విస్కీతాగి]

—• కీర్తన •—

అహా- ఆడదంటే యీడదిదేరా!

దీనీ- కూడకుంటే జన్మలేదురా!॥

ముద్దులోల్కు- ఆడదీరా, మోహందీర్చు జోడుదీరా,

పొద్దున్న లేచి దీన్నిముద్దు పెడితేయుందిరా॥ ఆహ॥

బలే - బలే - బలే!

యా— మాబావగారికి మామీాదదయలేదు!

కుశా— [మరల విస్కీతాగుచూ]

మజా- మజా- వహ్వా- దయలే

దంటే నే నూరుకోను- ఇదిగో

తీసికో (అనినోట్లకట్ట విసిరి మీాదపారవేయుచున్నాడు)

చాలునా యింకా కావలెనా? చెప్పు సిగ్గుపడితేలాభంలేదు

యా— మీాయనుగ్రహంవుంటే మాకేంకొదవు?

కుశా—ఇదిగో యింకొకటి తీసుకో.

(అనికాసుల పేరు మీాద పారవేయుచున్నాడు)

యా—[అవిచేతతీసికొని] తమ రిలాదయచేయండి (అనినమీాపించు

కుశా—ఊరికా పోనులే-నీ కాభయంవద్దు. (కౌగలింకొని శయ్య కీడ్చుకొనిపోయి)

ఇదిగో, యీాఫ్రెంచి విస్కీ రుచిచూడు—(అని యిచ్చున

యా—తమరు కానియ్యండి:

శా—నువ్వింకొకటి తీసుకో (అని సీసా పూర్తిగా తాగి) ఇదిగో-ఇదిగో యీమజా-మజా (అని ముద్దుపెట్టుకొనుచు)

ఉ॥ తాగిన, విస్కి-బుడ్లొకటి తాగవలెన్ సుఖియింపనెంచుచో
భోగమువారితో నెపుడు మోహముదీర సుఖింపగావలెన్
జోగులమ్మారి భార్యలును నుమ్క-జలంబును మోహదాహముల్
బాగుగ దీర్పగాగలవె భావమునన్ దలపోసి జూడగన్॥

సూ—తమరు చాల యలసినట్లున్నారు-కొంచెము విశ్రమించెదరా!

శా—అలసి-గిల్సి-నాకు పనికిరాదు. నిన్ను సూస్తే-ఊ-ఊ...

సూ—(తనలో ఈతనికి మతిభ్రమ జనించుచున్నది ఇదే సమయము) (చేయిపట్టుకొని,)
ఆహా! మీ వేలియుంగర మెంత యందముగానున్నది!

శా—తీస్కో-తీస్కో నాకొద్దులే-తీస్కో.

సూ—(నెమ్మదిగా నుంగరము లాగుచు) మీకేమి, మహారాజులు మీకిది యొక లెక్కా!

శా—ఇదిగో రాజగీజు మాట్లాడితే నే నూరుకోను-అరే- నీవు నా బావవురా-బలే-బలే. (పూర్తిగా భ్రమతప్పును.)

సూ—"ఇంక యీతని కడ నుండరాదు." (అని లేచును.)

శా—ఇదిగో పోయినావంటే నన్నెరుగుదువా అరే, నీయమ్మ కొడుకా కూతురా, (అని లేవబోయి క్రిందబడును.)

సూ—ఇంక నే నిప్పుడేమైనను చేయవచ్చును. (జేబులుతడిమి నోట్లు కాగితములు సంగ్రహించి) ఈయనకు తెలివివచ్చులోపల నే నింకొకపనిని ముగించుకొని వచ్చెద.

(నిష్క్రమించును)

(తెరపడును)

5 రంగము

మహమ్మద్ మస్తాన్

[హుక్కా తాగుచు కూర్చొని]

మ—అరే. మాకీమహమ్మదీయ మతం హిందూ దేశంకు వచ్చిం
మొదలు హిందువులకు హడల్- హడల్-ఇస్కా మాకీ
సెప్పితే మళ్ళీకబద్దార్-అరె వాంళ్ళకీ క్యామతం! రాయిక
దు చెట్టుదేవుడు! వారెవా! క్యామనిషీ క్యామతం- అ
సైతాన్ ఇదరావ్ జల్దీసూవ్

తెరలో (ఆతే సర్కార్ ఆతే)

(ప్రవేశము, సైతాన్ ఓబయ్య శాస్త్రినీడ్చుకొనుచు)

సై—దేఖో సర్కార్ దేఖో ఓబామ్మన్ పిశాచాహాయ్

మ—అరె, ఓక్యైకు?

సై—ఓసర్కార్ యీడుసెప్తాడూ తురకాణ్ని ముట్టుకుంటే చర్మం
సివెయ్యాలటా. ఆడ గప్పాల్ కొట్టుతుంటే మాకీయాడ
కొచ్చాం దేఖో- దేఖో- సర్కార్- దేఖో

మ—అడీ క్యారే బామ్మన్ - నీకీ క్యాజోత్తే!

ఓ—మనుష్యులను హింసించిన కొలది మీరు నాశనంతప్పదు. మీ
మ్లేచ్ఛులు. మిమ్ముముట్టుకుంటే చర్మము కోసివేయుమని మ
శాస్త్రములు చెప్పుచున్నవి. నన్ను చంపినను సరే, నేనాడ
టవిడువను.

మ—అరే బాధకో బాత్నఖో- బాత్నఖో- సైతాన్ యీడి జు
కోసి వదిలిపెట్టు- జావురే సువర్ జావు-

సై—మాకీజుట్టుగిట్టు కోసేస్తాం సర్కార్; ఆవ్ రే ఆవ్ [అనియీడ
కొనిపోవు చున్నాడు]

మ—ఆళ్ళు జుట్టుపైన పెడితే మాకీయుక్కడ గడ్డానికి పెడతాం ఆడుకింద గొరిగితే మేము పైనగొరుగుతాం మళ్ళీమాటాడితే వాడికీ కూచ్చోని వుచ్చాపోస్తే మాకీ మాకీ నించొని పోస్తాం వాంళ్ళ మేళంగీళం మామశీదులకాడా యినపడకూడదు. మాకు సెప్పిన మాట వాడు యినక పోతే మాకీలడాయి చేస్తాం మాకీ ఒకడికి వాడికి వందమందికి సమానం, దేఖో ఆడికి యెక్వా మాకీ తక్వాదే!

(తెరలో గలభా)

అరె ఓక్యా హిందూసువర్ కొట్టుకొట్టు అరే సైతాన్ మైయా తారే హైరో, హైరో

[నిష్క్రమించును]

6వ రంగము.

(ప్రవేశము: మాదిగనందుడు, భార్య మాలక్ష్మి.)

నం—కటకటా, యేమి మా దురవస్థ-పొట్టకూటికిగూడ దారి [illegible] చక నా పాపిష్టిదేవుడు మమ్మీల పుట్టించెనోగదా!

సీ॥ వ్యవసాయవృత్తి జీవనము చేయుదమన్న
చేరెడుభూమికే దారిలేదు,
చేతివృత్తులు జేసి జీవింతమన్నచో
కాని దక్కెడు మాకడ పాళ్ళక్క,
కూలినాలిని జేసికొని బ్రతుకుదమన్న
దరి జేరనీరు మమ్మెవ్వరును నుంత
యాచించుకొని పొట్టగాచుకొందమటన్న,
యిండ్లకే రానీయ రెవరు మమ్ము

గీ॥ కడకు చచ్చినగొడ్ల ముక్కలుగ జేసి
తినుచు జీవించు గతి తటస్థించె మాకు;
బాపురే! యిట్టి దౌర్భాగ్యమానవులుగ
జగతి పుట్టించె గద మమ్ము సర్వమయుఁడు॥

మాగతి దలచుకొన్న మాకే దుర్భరమగుచున్నది.

తే॥ గీ॥ ఊరిబయటనే నివసించుచుండ వలసె
గొడ్లకోయుచు చెప్పులు గుట్టవలసె
తుదకు చారెడుగంజలే దొరకకున్న
చచ్చు మాంసంబు తిని కుళ్లి చావవలసె॥

కటకటా! విధాత మాకిటుల వ్రాసెను గాబోలు.

సీ॥ కనిచూపుమేర నెక్కడగానబడిన ఛీ
ఛీ! పొమ్మనుచు చేయి నూపువారు,
వీధులలో మేము వెడలుచున్నంతనే
యేవగింపున కూకలిడెడువారు
గ్రామంబులో నెందు మేము మాటాడిన
వినకుండ చెవిమూసికొనెడువారు
మేముతొక్కినదారి తాముతొక్కగ పాప
మనుచు నీళ్ళను జల్లుకొనెడివారు
గీ॥ విసిగి వేసారి మాటాడ, గసికొలంది
పాదరక్షలు విసరుచు బాదువారు,
చెప్పరానట్టివారని చెప్పుకొనెడు
వారు, కటకటా! మాకు దిక్కేరుచూడ॥

అయ్యో, యాకలిగొని నా పసిపాప లల్లాడుచున్నారు. వీరి
కిన్ని నీళ్లైనపోసి రక్షించుకొందమన్న నాలచ్చి యింకను నీళ్ళకుపోయి

రావున్నది. నీరింకను చిక్కునో లేదో గదా!

(తెరలో యేడుపు)

అదిగో నా లచ్చిగాబోలు ఏడ్చుచు వచ్చుచున్నట్లున్నది- ఓ దైవమా! ఏమి మూడెనో గదా!

(ప్రవేశము: మాలక్ష్మి యేడ్చుచు, పగిలినకుండ నెత్తినబెట్టుకొని)

మా——

మ॥ అకటా, నే నొక నీటికుంటకడ కత్యాశాయుక్తిన్ బోయి కుం
డకు నీరెత్తుకు వచ్చుచుండ, ఏసె, ముండా, యూగవే, యంచు చెం
తకు వేగన్ జని చెప్పులన్ విసరి లంజా, తొలఁ పొమ్మా, యిదెం
దుకు నీరంటితివంచు కుండ పగులన్ గొట్టెన్ జనంబయ్యయో!

అంతట నేనేమియు సేయజాలక యింటికివచ్చితిని,

నం——ఓ దైవమా-ఎట్టికష్టములు వాటిల్లెను:

మ॥ జనులెల్లన్ మము సేవగించి యిటు నీచానీచతన్ జూచుచుం
డ, నికెవ్వారికి జెప్పుకొందు మరెరే! నారాయణుండెందు బో
యెనొ! మాకెవ్వరుదిక్కు? మేమెవరితో యీ ఘోష విన్పింతుమిం
కను మా పంచమజాతి భూమి బ్రతుకంగానీయరే, దైవమా!

చ॥ కడుపుకు కూడు నీరయిన గావలెగాదె మనుష్యజాతికి
ప్పుడు జలమైన దీసికొని పోవగ నోచుకొనంగ లేదె? యె
య్యెడ మము జేరనీయక యెమొ యిష్టమువచ్చినరీతి యెన్నియో
యిడుమల బెట్టుచుండ నిక నేవిధి మేము భరింతుమీశ్వరా!

నం——ఓసీ, మనమింక యేడ్చి ప్రయోజనము లేదు. ఊరకుండుము.

మా——అయ్యో, ఏడ్వ కింకేమియున్నది.

ఉ॥ ఎందుకొ యీశ్వరుండు మన నిద్ధర సృష్టి యొనర్చి యీవిధిన్
గుందగఁ జేయుచుండె? దయ గొంచెము లేక జనంబులెల్ల మా
యం దిటువంటి క్రూరత దురాగ్రహ మూనుట యెందుచేతనో!
డెందమునందు తోచదు, వడిన్ హరి తీసుపోవ జేటికో!

కటకటా! ఈ యగచాట్లు పడలేము!

(అని క్రింద కూలును.)

నం—అడుగో మనపాలిదైవమువలె యెవరో వచ్చుచున్నారు. ఆయ
నను వేడుకొందా మూరకుండుము:

(ప్రవేశము ఫాదరీ)

(తెల్లనిగడ్డము-పొడుగాటి తెల్ల అంగరకా
నెత్తిపై బుట్టటోపి (Hat) వగయిరా)

ఫా—సోదరులారా, ఏడువవద్దు-ఏడువవద్దు (అని సమీపించును)

నం—(తనలో) ఈయనెవరో మనదగ్గరకుగూడ వచ్చుచున్నాడు. మన
పాలిదైవమేమైయుండును.

ప—అయ్యా దండాలు—మీకాళ్ళకు
మొక్కుతా—మేము అంటరాని వాం
ళ్ళము—దయచేసి దూరముగానుండుడు.

ఫా—మాకు ఆమైల లేదు- మనుష్యులందరు మాదృష్టికి సమానులే
నీకు నీవే యేలతక్కువగా జూచుకొందువు?

నం—అయ్యా, మేమట్లు చెప్పకపోతే మావయి చెప్పులు విసరి
కొట్టుదురు. అందుకని మేము ముందే చెప్పుకొనుచుందుము.

ఫా—అదివట్టి పిచ్చితనము, మీహిందూమతములో అందరు వట్టి
మూఢులు, దేవుని దృష్టిలో ఒకరెక్కువ ఒకరుతక్కువ యుం
డరు. అందరికిని ఆ క్రీస్తువొక్కడే దేవుడు. మీరు మూఢులై
రాళ్లను చెట్లను పూజించుచుందురు. మీరాముడు కృష్ణుడు
దేవుళ్ళు కారు- మీరు సరియైన దేవుడిని పూజింపకపోవుటచే
మీకీకష్టములు గలుగుచున్నవి. మీదుస్థితిని జూచి మిమ్ములను
బాగుచేయుటకయి యింతదూరము సీమనుండి మేము వచ్చి
యున్నాము. మిమ్ములను మాతో సమముగా జూచుకొందుము

మాదగ్గరకు రానిత్తుము. మామఠంలో మాదేవుడికి మ్రొక్క వచ్చును. మీకు అన్ని సుఖములు వుండును. చదువు చెప్పించి మిమ్ము బాగుచేసెదము. మామతమును పుచ్చుకొనుడు

నం—అయ్యా, ఒక్కటి మనవిచేస్తా తమకు కోపంవద్దు.

ఫా—ఏమిటి చెప్పాము-చెప్పాము.

నం—మా తాతలనాటినుంచి మేము రాములవారిని, కృష్ణమూర్తిని, పోలేరమ్మ, అంకాలమ్మ, మాలక్షమ్మ, మొదలయిన దేవుళ్ళను, అమ్మవార్లను పూజించుచున్నారము. మాకు దాఖలాలు కనబడుచున్నవి.

ఫా—అది తెలిసితక్కువ. ఆ రాళ్ళు చెట్లు దేవుళ్ళుకావు. మీకు కావలస్తే మీ దేవుళ్ళను నేను కాళ్ళతో తన్నెదను ఏమి చేయునో చూడండి. క్రీస్తుదేవుడొక్కడే మనకు దేవుడు. ఆయనకు మ్రొక్కితే మీకు అన్నిసుఖములు గలుగును. నామాటలు విని మామఠమునకు వచ్చి చూడండి. లేకపోతే మీరు చెడిపోతారు.

నం—అయ్యా, ముందు మమ్మును వూళ్ళో యిన్నిసీళ్ళు తీసుకోనిచ్చి మా కింతకూడు పెట్టితే చాలును.

ఫా—ఓ, అవస్యం చేస్తాము. మనమందరము సమానమే. మీపిల్లలకు చదువు చెప్పిస్తాం. మీకు పనియిచ్చి బాగుచేస్తాం. మామతం పుచ్చుకుంటే మీరు బాగుపడుతారు. మీవూళ్ళో యేబ్రాహ్మడినైనా నావద్దకు తీసుకువస్తే ఆయనను నోరుమూయించి మామతమే మంచిదని వొప్పిస్తాము. పోదాము రండి.

నం—అయ్యా, మమ్ము ప్రస్తుతము బ్రతికిస్తే అంతే చాలు. పోదాము దయచేయండి.

మా—అయ్యా, మాపాలిటి దేవుడివై వచ్చావ్ నాయనా.

ఫా—మీ పేరులు యేమి?

నం— నన్ను నంబాయి అంటారు.

ఫా— అది చాలా అవమానము. ఇక నీకు "జాన్" అని పేరు పె
దము.

ఫా— నీపేరు ఏమి అమ్మా.

మా— నన్ను మాలచ్చాం అంటారు.

ఫా— అది బాగా లేదు. నీకు "మేరీయమ్మ" అని పేరు పెట్టుదము
ఇదిగో, ఈ క్రాసు మీ మెడలో కట్టుకొనుము. అది మిమ్ము
రక్షించును. మతమునకు పోవుదము రండు.

(నిష్క్రమింతురు)

సంస్కారిణి

చతుర్థాంకము.

1 వ రంగము.

(ధర్మసిద్ధాంతి)

సీ—కటకటా ! భారతసంఘమెట్టి దుస్థితికి వచ్చుచున్నది. ప్రపంచమునకెల్ల మార్గదర్శియై గుణపాఠమును నేర్పవలసిన హిందూసంఘము చివర కధోగతి పాలగునేమోయని భీతి వొడముచున్నది ప్రస్తుతస్థితి చాల సందిగ్ధముగనున్నది,

సీ॥ ఒకవంక క్రైస్తవులున్నారు హిందూమ
తము నాశనముసేయు ధైర్యమునను,
ఒకవంకకడువేచి యున్నది పాశ్చాత్య
నాగరకత దృష్టి లాగుకొనుచు
ఒకవంకమనలో మనకు కులమత వైర
ములు కీడునెంతేని దలచుచుండె
ఒకవంక సంఘమందు కళంకమై పంచ
ముల బహిష్కారంబు కొనుత్తుచుండె

గీ॥ నీచ మొక చెంప, నాశాపిశాచ మొకట,
దాస్య మొక చెంప, మనభావదాస్య మొకట,
పిరికితన మొక్క చెంప, బీదరిక మొకట
పొంచియున్నవి మన దుంపతెంచుకొరకు ॥

ఇంకను దేశమున దురాచారములను చూతమా మిదీ మీ[illegible]
చున్నవి,—

సీ॥ బాల్యవివాహముల్ మతధర్మమైపోయె
బాల వితంతువుల్ ప్రబలమైరి
వరశుల్కములు చాల ప్రాబల్యమైపోయె
నన్నపానాదులు సమ్మునుండె
వృద్ధులందరు పూర్వపద్ధతి వారైరి
పడుచువా రింగ్లీషు బడులఁబడిరి
అసలు సనాతనం బడుగంటుచుండె సం
స్కారసమాజముల్ చాల పుట్టె!

గీ॥ స్త్రీలు వంటింటి దాసీలు జేయబడిరి
పేరు వడిన పాతివ్రత్య మారుచుండె,
వేడుకలును వినోదముల్ పెచ్చుపెరిగె
కటకటా! వింతలు జనించె కలియుగమున!

ఒకసమయమున హిందూమతమంతయు క్రైస్తవుల [illegible]తిగా నున్నస్థితిగతులలో వివేకానందస్వామి మున్నగువారి యత్యద్భుత ప్రబోధమువలన మతము కోలుకొని క్రమక్రమముగా నన్యదేశములకు గూడనిప్పుడు వ్యాపించుచున్నది. ఇదియొక శుభసూచకమే. ఐనను నిమ్నజాతులలో క్రైస్తవమత మింకను వ్యాపించుచున్నది. (ప్రక్కకు చూచి) ఈత డెవరో యిటువచ్చుచున్నాడు. ఇతని జుట్టు వ్యవహారము చూడ యితడు మతములో కలిసినట్లు కనబడుచున్నది.

(ప్రవేశము నందుడు)

నం—బాబయ్యా, కాస్త తొలగి పోనీయండి, దయచేసి,—

ధ—మీా దేవూరు?

నం-మాదొక యూరని చెప్పకొనుటకు నోచుకొనలేదండి బాబయ్యా

మేముండేది యూరిబయట.

ధ—నీపేరు ?

నం—నాపేరు నందాయి, కాదుకాదు, జాన్ అంటారండీ.

ధ—మీ రెన్నాళ్ళయింది మతములో కలిసి ?

నం—ఎన్నాళ్ళు కాలేదు. మొన్ననే ప్రారంభం.

ధ—ఓహో! మొన్నకలిసిన నందుడవి నీవేనా ?

నం—అవును బాబు నేనే

ధర్మ—నీకు హిందూమతంలోకన్న క్రైస్తవ మతంలో నేమి యెక్కువ గనబడుచున్నది?

నం—అయ్యా, నాకు మతవిషయమేమియు తెలియదు. అదివరకు మమ్మునూళ్ళో బావి దగ్గరకు, బజార్లలోనికి గూడ రానిచ్చువారు కారు. ఇప్పుడు మాస్వాముల వారి సలహావల్ల శాస్త్ర నిర్భయంగా వుంటున్నాము. మేము శాస్త్ర చదువుగూడ నేర్చుకుంటున్నాము, ఇకముందుగాని మతవిషయములు తెలిసికొనుటకు మాకవకాశము లేదు.

ధర్మ—అయితే నీకేమి తెలియకనే నీపెద్దలనాటి నుండివచ్చుచున్న మతమును పాడుచేసుకొంటివా ? హిందూమత మన్నిమతములలోనను సర్వోత్తమమని వివేకానందుని వంటి మహనీయు లెందరో యన్నిమతములను పరిశీలించి సిద్ధాంతీకరించిరి. మీకులం వారిక ముందు బాగుగా విచారించి క్రిస్టియన్ మతములోనికి దిగవలయును.

నం—అయ్యా, మళ్ళీ మనమతంలోకి రావటానికి వీలులేదండీ,

ధర్మ—సజ్జనులకు లేదనెడివారుగాని, యజ్ఞానులై మతభ్రష్టులైన వారికి ఆర్యసమాజమువారు హిందూమతములోనికి మరల చేర్చుకొను నవకాశము గలిగించినారు.

[ప్ర]వేశము: లడుపత్తుల రాజమ్మ (వితంతువు) బిందె నెత్తిన పెట్టుకొని

రా—హరేరామ, హరేరామ, రామరామహరే (అనుచు నీళ్లు దారిన జల్లుకొనుచు వచ్చి, వంటవానిపై పుజూచి) రామ-రామ నీదుంపమళ్ళీ తెంచుకొన్నావటరా! నీ ... స్వతియ్యా, ఇవ్వా యిది మూడోసారి మీబొందమీట పెట్టుకోటం, సేతా ముల్లె యేందాచిపెట్టావని యిక్కడకు చచ్చావ్ ముదరష్టపాడా ముదరష్టపాడా అని (నీళ్ళక్రింద పారపోయును)

వంట—అయ్యా, అమ్మగారు తిట్టిపోస్తుంది నేను వెళ్ళతాలెండి (అ చాటుకు పోవుచున్నాడు.)

ధ—అమ్మా, మీరేల యాతనిని తిట్టిపోసెదరు? అత డేమి యపరా ధము చేసెను?

రా—ఏ మపరాధమంటారేమండీ మీరు కూడాను, ఇవ్వాళ మీశా స్త్రిలుగారు వంట త్వరగా చెయ్యమన్నారని పొద్దున్నే నీళ్ళ కొచ్చినా, యింతవరకు మూడుసార్లు నీళ్ళు పారబోసి వచ్చి నట్లు వెనక్కు పోవాలసివచ్చింది.

ధ—అందు వాని లోపమేమున్నది?

రా—ఎంతనెమ్మళంగా మాట్లాడతావయ్యా, మాలకూడుకూడా తిన మంటారు? మనవాంళ్ళకే పుట్టితే వాంళ్ళనంటె యేంలాభం?

ధ—అమ్మా, మీరు కోపబడకండి, మాలకూడు తినమని మిమ్మెవ రన్నారు? వాడుకూడా మనిషి కాబట్టి యేదోపనిమీద బజా రున పోవుచున్నాడు. ఎంతో దూరమున నీళ్ళెత్తుకుపోవు మిమ్మేమిచేసెను.

రా— అయితే ఉసీరంగ నీతులుమీకేపుట్టాయా. నుతంశాస్త్రం యేమన్నా యేడిసిందా? మీసిద్ధాంతి గారి దగ్గరకు రండి మీకని తెలుస్తుంది.

ధర్మ— అమ్మాయేసిద్ధాంతి గారూ?

రా— సరే, నేనేం అల్లరి చిల్లరదాన్ననుకున్నారాయేం? ఆచార సిద్ధాంతిగారు మా అన్నగారే గా?

ధర్మ— సరి, సరి, మీరు లక్షువత్తుల వారికోడళ్ళా యేమిటి?

రా— ఏమోలెండి. యెవరికోడలినయితే, ఆ రోజులు వెళ్ళిపోయినవి,

ధర్మ—అయితే మీఅత్తవారింట్లో అంత ఆచారంలేదు గామోలునే!

రా— ఏమోలెండి యీపాడురాత పట్టినప్పటినుండి నేనూ, శాస్త్రయేదు స్త్రనే యున్నాను. అందులో మాఅన్నగారునిప్పువంటి వారు

ధర్మ— అయ్యయ్యో. నేనెరుగనూ. అయితే మీఅన్నగారు మట్టుకు శాస్త్రంలో యింతవిపరీతంగానున్న దనియంటారని నేననుకోను.

రా—నరే, ఇంకా మున్ముల్యాయన వత్తి వత్తి చంపుతుంటాను. (తనలో) కాదుగాని మనవాంళ్ళకే పుట్టింది. ఇంకా వాంళ్ళ నెంచుకనడం. (అని వెనుకకు బోవును)

ధర్మ—ఇదిగో అమ్మా, సిద్ధాంతిగారి దర్శనం చెయ్యాల ననుకుం టున్నాను ఎప్పు డుంటారు యింట్లో?

రా—ఎప్పుడూవుంటారో. భోంచేసినతరువాత రండి.

(అని నిష్క్రమించును)

ధర్మ—

మ॥ అకటా రోజురోజు కీవిధము మాధాచార ప్రాబల్యమై సకలంబైన దురాగతంబు లిటులన్ సాగంగ న్యాయంబె? శా ర్దూరా! వారైన మనుష్యమాత్రులె? లిల లేదో వారికీ చోటు!నో ముగానన్ లేదట స్వేచ్ఛగా దిరుగ, నీ చోద్యంబు గన్గొంటిరే!

ఉ॥ ఎంతటినీచవృత్తులకు నేర్పడువారయినన్ జగంబులో నెంతదరిద్రులైన, మరియెంతటి పాతకులైన ప్రాణము న్నంతటిదాక మానవులు నా ధరవారును జెల్లుచుండరే యింతటి వైపరీత్య మిల నెందునహింతురె న్యాయమున్నచో!

తే॥ గీ॥ ఎన్నడో నాడు నీచులై యున్న కతన
సంఘమున బహిష్కారంబు సంభవించె
నేమొ తాత్కాలికముగ ; యికెన్నటికిని
సంస్కరింపంగవలదె సుజ్ఞానులెల్ల ॥

ఎట్టివారికిని పశ్చాత్తాపమున కవకాశమిచ్చి వారిని సంస్కరింప వలెగాని, సర్వదా వారి నణగద్రొక్కుచు మానవజాతికే కళంకము దెచ్చుకొనుట మానవులకే నగుబాట్లచేటుగాదా? కటకటా! వారి కష్టము లెన్నటికి కీడేరవలయునో గదా. దక్షిణాఫ్రికాయందు హైందవులయెడ శ్వేతముఖులకిట్టి దృక్పథమే గలదని వార్తలే తెంచుచున్నవి. ఇట్టి యమానుషకృత్యముల సంస్కరించుటకే మహాత్ము డవతరించవలయునో గదా! నేనింక పోయి యాచారసిద్ధాంతిగారితో చర్చించి యుక్తి నను వారి దృక్పథము మార్ప యత్నించెద. దేశమున పూర్వాచారపరు లగువారి దృష్టి మరల్చినగాని కార్యము సానుకూలముగాదు. పాపము శమించుగాక. (నిష్క్రమించును)

2. వ రంగము.

[షావుకారు గృహము-బ్రాహ్మణవిందు]

(ప్రవేశం: వెంబన్న శర్మ, ఓబయ్య శాస్త్రి)

వెం— ఓహో పప్పుధప్పళానికి తయారైనావ్ ?

ఓబ— ఏమి ఆయనకేం, మహాశ్రీమంతుడు— మనషావుకారుగారివ్వాళ విందు చేస్తుంటె ఏమో మనంరాక పోవటమేం పావలా డబ్బులు సంభావనైనావస్తుందని వచ్చాను. నీవూ, అందుకేనా ?

వెం— ఏమోలే యింకా యింతవరకు మేమూ పనికి దిగలా,

ఓబ— లేదులే, యిలావస్తేను అనుకున్నా- చేదస్తంముంటా వాడిని-

వెం— ఆ, లేదురా నేనేదో వ్యవహారం పనిమీద వస్తేనూ షావు

నెం ....
తేది ....

కారుగారు మరీమరీ బ్రతిమిలాడితే సరే భోంచేసి పోదామని
-వున్నాను.

ఓబ.— సరే ఎలాఅయితేం భోజనానికి వుంటావు గదా. అయితే కూర్చో; వడ్డన వేళ అయింది

వెం.— ఓ, చాలావుంది బ్రాహ్మణ్యానికి సంధ్యావందనాలు అవ్వాలి అయిందీ.

ఓబ.— అప్పుడే అంతా వస్తున్నారు ఆలస్యంలేదు.

(ప్రవేశం కొందరు బ్రాహ్మణులు మడికట్టుకొని, చెంబులతో —వారిలో కామన్నల చౌదరిగారు బ్రాహ్మణవేషమున సంధ్యముకగు యిరాలు వేసికొని ప్రవేశించి ఓబయ్యశాస్త్రి ప్రక్కన కూర్చొనును— (బ్రాహ్మణులందరు చౌదరివైపు తేరి పారజూచుచున్నారు.)

కామ.—(ముక్కు మూసికొని) కేశవా, నారాయణా, మాధవా, గోవిందా—(సంధ్యావందన మారంభించును.)

వెం.— ఈయనెవరో నాకు తమాషాగావున్నదే. ఈయనను చూచినట్లు గానేవున్నది (రహస్యముగా)

ఓబ.—(చెవులో) ఆచౌదరిగారు గాదుగదా—

వెం.— సరె, సరె తెలిసింది, తెలిసింది జ్ఞాపకం వచ్చింది. ఇకమీరు కంద్రగోళం చెయ్యకండి. (లేచి బయటికిపోవును.)

(ఓబయ్యశాస్త్రిగారు జరిగిజరిగ దూరముగా పోవును అందరు చౌదరివేపు మిట్టిమిట్టి చూచుచున్నారు)

[విస్తళ్ళు వేయుదురు]

కామ.—[భగవద్గీత తెరిచి పారాయణ చేయుచున్నారు.]

(పునః ప్రవేశం వెంకయ్యశర్మ; రావునాయుడు)

(రావునాయుడు చౌదరిప్రక్కన కూర్చొనును)

చౌద—(ఉలికిపడి) ఎవరు మీరు ?

రావు—మీరెవరు ?

చౌద—మేము కర్మబ్రాహ్మణులం.

రావు—మేము భోగం బ్రాహ్మణులం.

చౌద—(మండిపడి) ఈ మీరాగతం యెవర్రా నీ బాపనాళ్ళు చెప్పిరా, నీకే పుట్టిందా ? ఏం యెవరనుకున్నావ్ ? (అని ఘోరముగా జరుగురు)

ఓబ—నువ్వేమని వచ్చావయ్యా బ్రాహ్మణత్వం కక్షి ? భాగ్యముంటే సరి యనుకున్నావ్-చాలుచాలు లే షావుకారుగారితో చెప్పుదాం రండి.

(బ్రాహ్మలందరు లేచి)-బయటికి పదండయ్యా పదండి.

(ప్రవేశం షావుకారు)

షావు—అయ్యా, తొందర పడకండి, తొందరపడకండి, దయచేయండి.

చౌద—యేం తొందరయ్యా. నువ్వేమని పిల్చావ్ బ్రాహ్మలందరిని ?

షావు—అవును నేను బ్రాహ్మణ్యమును పిల్చినమాట వాస్తవమే.

చౌద—అవునూ. ఎవరు బ్రాహ్మణవృత్తిలో వుంటే వారే బ్రాహ్మణులు

రావు—నేనూ బ్రాహ్మణవృత్తిలోనే వున్నాను.

చౌద—చాలుచాలు లే వూరుకో. వూరికే బ్రాహ్మణవృత్తిలో వున్నానంటే సరా; నదీ ఒక్కమాత్రం చెప్పు చూదాం-నీవు గాదూ యీబ్రాహ్మలమని చెప్పుకొనేవారిలో నొకరిని సంధ్యా వందనము సరిగా చెప్పమను చూతాము తెలుస్తుంది మజాఖా!

ఓబ—వస్తే మాకేరావాలిగాని, 14 జన్మాలు తన్నుకొన్నా మీకు వస్తుందయ్యా—వచ్చినా అది యొప్పుతుందా. స్వరయుక్తంగా వొక్కమాట చెప్పు తెలుస్తుంది నీగతి.

చౌ—తిరిగితే పట్టు రా, రా, పందెం వేసి మధ్యవర్తులను పలిపిస్తాం

రా, రా, గోవంగలవాడివయినే తిరిగిపోవద్దూ, మీకైనా ప్రాయశ్చిత్తంగా వాటి [illegible] కావాలి.

రావు—నాకో కూడా [illegible] ఒకరికి ప్రాయశ్చిత్తం గావాలి [illegible] —

చా—చాలుచాలు తో ప్రాణాలతో, [illegible] భోగంవాళ్లకు సమానం చేస్తున్నావ్.

రావు—ఆ, ఏమయ్యా, నామీద మా మిట్టిమిట్టిపడ్తావ్—ఏం, మీరూ బ్రాహ్మలు సమానమేమ, మేము మీకన్న తక్కువేం-

వాగ్రిత్త—నా[illegible]లికి గిలిక వచ్చేవా?

చాద—బుద్ధి చెప్పిస్తా - కబడ్దార్ [illegible] వుండు - బాపనారి ఆసరా జూసుకొని మా. మిట్టిమిట్టిపడుతున్నావ్—

రావు—అయ్యా, మీ[illegible] వివాదపడతరు? మన పూర్వాచారము ననుసరించి మీకు [illegible] ఏర్పాటు చేయిస్తాను దయచేయండి-

టల—అయ్యా, యీవంట మాకు [illegible]రాను. మేము వెళ్లుతాము లెండి సెలవియ్యండి

చాద—ఏం, మేము చూసినట [illegible] రాకపోతే మీరు చూస్తే మాకు పనికిరాదు.

(బ్రాహ్మలందరు "[illegible] నోటిన్నోవారి" అనిపోబోదురు)

రావు—అయ్యా, [illegible] పడకండి - దయచేసి కూర్చోండి, కూర్చోండి. చౌదరి మా—

(ప్రవేశం అతురతతో-ధర్మసిద్ధాంతి)

ధర్మ—అయ్యా, [illegible] ఏమిటి? నాకు భయము వేసి యురుక్కుంటూ వచ్చితిని.

రావు—అయ్యా సిద్ధాంతిగారూ, యీ [illegible] మీరే తీర్చాలి. మన కమ్మవారికి బ్రాహ్మణులకు [illegible]వాదము గలిగింది.

శాం.—సిద్ధాంతిగారూ, ముఖ్యవిషయ మిది. చౌదరీగారు మాతో కూర్చొని భోజనం చెయ్యాలటా: మళ్లీ మన రావునాయుడు గారు వారితో కూర్చోగూడదటా.

చౌద.—(కోపముతో) ఆ, మేమే పోతాంలే, మీరే వుండండి ఎన్నాళ్ళు సాగించుకొంటారో చూతాం.

ధర్మ.—అయ్యా, తొందరపడకండి. (చౌదరీవైపు జూచి)

క॥ ఏటికి మనలోపల పో
రాటము లీ స్వల్పవిషయమందున వినుడీ,
నేటికి యెప్పటినుండియు
కూటమితో మెలగలేదె కూడదె యిప్పుడున్॥

ఉ॥ ఎక్కువతక్కువల్ దెలియ నీవిధి యెల్లరు పంక్తిభోజనం
బొక్కట జేసినంతనె ప్రయోజన ముండెనె? వారు మీరు నీ
చక్కని భారతాంబ వరసంతతి యంచు ప్రశుద్ధినమ్మి వా
రెక్కువ వీరు తక్కువని యెంచకయుండుటె శ్రేయమిప్పుడున్॥

చౌద.—

ఉ॥ వంతలయేండ్లనుండి మము బ్రాహ్మణులెల్ల రణంగద్రొక్క, వా
రందరు దైవతుల్యులని యగ్రకులంబున బుట్టినారలం
చున్ దలపోసి మమ్ముల ననూయత జూచుచు సేవగింపగా
యుండుటె చచ్చినట్టు? లిటులూరక బల్కెదవేల నీతులన్॥

ధ.—

ఉ॥ ఎందుకు విప్పిమీరు, నిటులెంచకు బ్రాహ్మణజాతిపైన వే
యుణ దగనట్టి నిందలకటా! పడవేసి తిరస్కరింప, మీ
యందరి కెట్టిలోపములో యట్టివె వారలయందుగూడ ను
న్నందుకు వారి నీకరణి న్యాయమె యూరక తిట్టిపోసినన్॥

తే.గీ. బ్రాహ్మణులు కన్నవారికో పంక్తిభోజ
నంబు నొప్పమి దోషమనంగఁ దెలియు
గాని, నీవేల యట్లు భోగము గలుండ
టంచు సేవగించితో యోచింపుమయ్య॥

కావున నేను నీద్వారా బ్రాహ్మణేతర కులవారుల కొకమనవి చేయుచున్నాను.

సీ. సంఘంబులో నమస్తకులంబులందు పూ
ర్వాచారములు కొన్ని పాతుకొనియె
ఏకులంబుల కేని యాకులాచారముల్
శాస్త్రీయ మనెడు విశ్వాస ముండు
వేదాదిగాక నూతనంబైనగాక యె
న్నో తరంబులు వచ్చుచుండెనిట్లు
ఎన్నఁడేయుమానీయుఁ డేర్పరచెనో కట్టు
దిట్టముల్ చెడక యామట్టుకుండె
గీ. అట్టిదీర్ఘకాలాచార మగుటఁజేసి
బ్రాహ్మణులెగాక నన్ని వర్ణముల వారు
వీడలేకుండ వెనకముందాడ వచ్చు
నన్యథాయెంచు టెల్ల నన్యాయముగను।
అయ్యా, బ్రాహ్మణేతరసోదరులారా!
తే. గీ. మీరు సంఘాభివృద్ధికి మిక్కుటముగ
తోడ్పడుడు గాని, బ్రాహ్మణదూషణంబు
వలన ఫలితంబు గలుగునే దలచుకొనియు
పాటుపడరయ్య సంఘసేవకు గడంగి।
తే. గీ. బ్రాహ్మణులు మీరు నొకయభిప్రాయులగుచు
నిమ్నజాతుల రక్షింప నేర్పుతోడ

మెలఁగవలెఁగాని యీరీతి మీరు మీరు
మీ స్వలాభంబునకు పోర మేలుగలదె?॥

అదియుంగాక,

ఉ॥ కాలము చాలమారె నిఁక గాటకమందు మునింగియుండె, నీ
వేళ సమస్తదేశములు స్వేచ్ఛగనుంగొన పోరుచుండె, నీ
కాలము పాడుచేసికొనగా నకటా మనమీవిధంబుగా
నేల కులాభిమానముల కింతగ పోరుట న్యాయమొ చెపుడీ॥

కం॥ పనిలో మనమే పోరుట
గనుగొని యితరులైనవారు కడు నవ్వరొకో!
జనపదమున మర్యాదయు,
వినుఁడీ వడి మీ స్వదేశవృద్ధిని గనుఁడీ॥

చౌద—అయ్యా, మీరెన్ని చెప్పినను సరే గాని, బ్రాహ్మణద్వేషము దేశమున మేము సర్వాధికారులమగువరకును మాయందుండ వలసినదే. ఇన్నాళ్లిట్లున్నను ఇంకను మేము బ్రాహ్మణుల మాయలలో బడిపోమని త్రికరణశుద్ధిగా నమ్ముఁడు.—

ఉ॥ టక్కరులైనవారె, కడుడాంబికులైనను వారె దేశమం
దెక్కడ జూడ వారె, మరి మేమనులందునువారె, భూమిలో
నెక్కడ లేని ఘోరముల నేనియు సేయగ వారె, యక్కటా!
యిక్కలికాల బ్రాహ్మణుల కెన్నడు చేటులభించునో గదా?

గీ॥ మొదట బ్రాహ్మణకులము నిర్మూలమైన
గాని దేశంబునకు క్షేమకరము గాదు;
దీపముండంగనే పనిదీర్పవలయు
ననువిధంబున మా సమయంబు నిదియె॥

ధర్మ—మిత్రమా, నీమాటలు నాకు హృదయవేదనను గలిగించుచున్నవి.

(తనలో)

ఉ॥ రోజులు పాడురోజులయి రోజుకు రోజు ప్రపంచమందు న
ట్టా! జనులెల్ల దుర్ణయములయందు మునింగి చరించుచుండ, పి
రీ జగడంబులందుఁ బడి యొక్కొక రొక్కరు కోయ, నంతపుం
నై జగుణంబు; దానికి మనంబున నచ్చెరువొంద పోదెమో॥

మిత్రమా,

గీ॥ ఒక్క బ్రాహ్మణు లననేల? నిక్కముగను
ప్రబల దుర్మార్గు లన్నివర్ణములయందు
బయలుదేరిరి కలికాలమహిమవలన
బ్రాహ్మణుల నేల ప్రత్యేకపరతురయ్య॥

ఉ॥ జ్ఞానమునందు, సర్వవిధసంపదలందు, వివేకసంతులై
మానవశ్రేష్ఠులంచు గనుమాన్యత నొంది ప్రసిద్ధిగన్నవం
శానికి చేటు నెంచుట విషాదకరంబు ననర్థకంబలం
చేనియు లోదలంచ కిటువింత యసూయతఁ జూడఁ బాడిసుమీ॥

తే॥ గీ॥ వారివలె మీరు నధికారవాంఛ
యిట్లుదూషించుచున్నా రదేటి నీతి?
భరిత సంఘాభివృద్ధి గావలయునేని,
వారు మీరేకమగుడు సంస్కారమునకు॥

సోదరా,

ఆగ్రహచిత్తుడవైయున్న నీ కీమాటలిప్పుడు చెవిదూరకపోయినను తదుపరి శాంతచిత్తముతో నామనవి యాలోచించిన నీబుద్ధిని నీవే మరల్చుకొందువు. కావున మీరును వారును గలసిమెలసి సంఘసంస్కారమునకు తోడ్పడవలెగాని, మీలో మీరు కలహించుట నర్థదాయకంబని త్రిశుద్ధిగా నమ్ముడు. ఇంతకన్న మీకెక్కువగా జెప్పుటకేమియు లేదు.

ఓ బ్రాహ్మణ సోదరులారా, మీకు నే నేమిచెప్పవలయును?

క॥ సకలము దెలిసినవారికి
యొక రెవ్వరు బుద్ధిఁజెప్ప? యోగ్యతమీకే
యొకరికి జెప్పెడువారయి,
యకటా! మీ కొరులు జెప్ప యావశ్యకమే?॥

సీ॥ మాటచే మీవారు మహిమలెన్నియొ జూపి
జగములన్నిటినేలు జ్ఞానపరులు
పలుకుచే మీవారు బలవిరోధులనైన
తమకాళ్ళ పట్టించు దార్ఢ్యమతులు
తపముచే మీవారు దైత్యారులనుగూడ
గడగడలాడించు పిడుగులౌర!
త్యాగశీలమున సార్థకమైన మీవారు
సురలపూజలుగొన్న పరమఘనులు

తే॥ గీ॥ సత్యశౌచాది సద్గుణశాలులగుచు
ధర్మ సంస్థాపనార్థ మిద్ధర జనించి
పేరుగొన్నట్టి వారు మీవారలెల్ల
వారిప్రఖ్యాతి నిలుపుకో వలయుమీరు॥

సీ॥ మీ కులాచారముల్ సాకల్యముగ మీరు
నెరవేర్చుకొనుడు మీ నేర్పుకొలది
మీ నిత్యకర్మలు సానుకూలంబుగా
సాగించుకొనుడు మీ శక్తికొలది
మీ వేదపఠనంబు సావకాశంబుగా
నభ్యసింపుడిక దార్ఢ్యము కొలంది
మీ తపోమహిమను ప్రీతితో నెంతైన
వృద్ధిగావింపుడీ బుద్ధికొలది

తే॥ గీ॥ ఇట్టిసర్వోత్తమంబైన నెల్ల విడిచి
తుచ్ఛసేవకావృత్తికై యిచ్ఛచేసి
తెల్లువనుటల యింక నిప్పట్టు మీరు
స్వార్థమతి నిది, మాన్యవర్యులు గందు॥

మరియు,—

తే॥ గీ॥ కాలమానపరిస్థితుల్ గాంచకుండ
మెలగ దగదంచు యోగ్యగా దెలిసి మీరు
కొన్ని యాచారపద్ధతులున్న యెడల
మార్చుకొనవలయు నుదారభావులగుచు।

ఆశలప్పుడుటొక్కటి నురాగ్రహమునకయుండుటొక్కటా
లేశము లేకయుండుటయు, క్రిమజనంబుల జూచుచుంటయున్
లేశముగూడ గర్వమతి లేక మెలంగుట, భక్తితోడ స
ర్వేశు భజించుచుండుటయు నెల్లపుడున్ భవదీయ ధర్మముల్॥

బ్రాహ్మణసోదరులారా, మీకింతకన్న జెప్పవలసిన దేమియును లేదు. మీ ప్రస్తుత వివాదాంశమగు పంక్తిభోజనవిషయము ప్రాముఖ్యమైనది గానే గాదు. ఎవరి యాచారముల ననుసరించి వారు భుజించుచుందురు. వారును మీరును ఇష్టపడుచో కలిసి భుజింపుడు. లేదేని మీ యాచారపద్ధతుల ననుసరించి వేర్వేర భుజింపుడు. అది యొక ముఖ్య విషయము గానేగాదు. కాని మీరెల్ల నైకమత్యముతో సరిసమానముగానుండి, సంఘసేవ యొనర్చుటయే యత్యంతవసరము. మీకాలమంతవృథాపుచ్చి ప్రసంగించినందు క్షమింతురుగాక.

(నిష్క్రమింతురు)

(తెరపడును.)

3 వ రంగము.

(ప్రవేశము ఆచారసిద్ధాంతి.)

ఆచా—అమ్మాయ్, రాజమ్మా,

(కేకలు, ఓయ్)

ఇటురా,

(ప్రవేశం ౧. రాజమ్మ)

అయితే పొద్దున నీళ్ళకుపోయి వస్తుంటే యెవరూ నీతో మ
ట్లాడిరన్నావ్?

రాజ—ఆయన పేరడగలేదుగాని, యివతలకు వచ్చిన తరువాత యెవరో అన్నారు; ఆయన ధర్మసిద్ధాంతిగా. అబ్బెబ్బే మరీ యన్యాయం, అన్నాయ్యా, మాలవాడిని ఆయనే నుంచున్నాడు బొత్తుగా.

ఆచా—ఓహో, ఈయనా, యీమధ్య విన్నాలే, ఆయన చాలా చదువుకొన్నవాడట. ఇంగ్లీషులో యం. ఎ., ప్యాసయి, యుద్యోగానికి పోకుండా సంఘసంస్కారానికి పాటుపడుతున్నాడట. అయితే, యేమన్నాడాయన?

రాజ— ఏమనేదేమిటి? నేనింకా నూతిగాణ్ని కూక లేస్తాడేమో ననుకున్నా- వాడూ మనమోస్తరుగానే మనిషిటా, దారి పోతున్నాడట- తప్పేంలేదట-

ఆచా— ఆయన సంస్కృతం గూడా చదువుకున్నాడు- చాలా తెలిసిన వాడన్నారే! చివరకిలా దిగా జేంఖర్మం

రాజ— ఎంతచదువు కుంటేయేం, రాత- వర్ణసంకరం అయిపోయే రోజులువచ్చాయి- మతంపాడయి పోతున్నది.

ఆచా— ఇంకేమన్నాడూ?

రాజ— ఇంకేముంది: మీతో మాట్లాడాలి వస్తానన్నాడు- వస్తే మో బహుశాయిప్పుడు: ముక్కచివాట్లుపెట్టి పంపించు.

ధా— అలాగా, సరే నీవు వెళ్ళు. అయితే యీవ్వాళ మనకు శనివారం గామోలునే, ఒకమానెడు బియ్యం పిండి విసిరించి యింతఫలహారం చెయ్యి మాకటికి.

రాజ— అలాగేలెండి. నిన్న వాళ్ళు పంపించిన ఒకపాతిక అరటి పండ్లు గూడాయున్నవిలే వాటికితోడు మానెడో అడ్డెడో బియ్యం విసిరిస్తే ఫలహారానికి సరిపోతాయి:

ధా— సరే పో,

(రాజమ్మ నిష్క్రమించును)

సీ॥ అకటా, రోజులు పాడురోజులయి బ్రాహ్మణ్యంబె క్షీణింప లౌ
కికసంబంధము లెక్కువయ్యె, హరిభక్తి జాతమా గానరా
దాకరవ్వంతయు, నిత్యకర్మ లసలెందో బోయె, మానుష్య సే
వకుగా నేడుదరంపుసేవయొకటే ప్రాబల్యమయ్యెఁ గదా॥

కలికాలమునుగూర్చి పూర్వమెన్ని యక్షరాలు వ్రాసిరో యు
న్నియక్షరములు నేడు జరుగుచున్నవి !

మ॥ కలికాలంపు మహాత్మ్యమేమియొ యెటన్ గన్గొన్న పాపంబె యీ
యిల వ్యాపించెను, జీవహింసయెచటన్ హెచ్చయ్యె, సద్ధర్మముల్
కులధర్మంబులు జాతిధర్మము హ్రుళోత్క్రశంబులన్ వీడె, మా
యలు మెండయ్యె, నధర్మముల్ పెరిగె నన్యాయంబు వ్యాపింపగా॥

ఇక ప్రపంచమునందు సామాన్యస్థితిని జూతమన్నచో

సీ॥ ఒకరి సౌభాగ్యంబు నొకరు జూచి సహింప
రొకరి గొప్పను జూచి యీర్ష్యరొకరు,
ఒకరి ప్రాధిక్యంబు నొక రొప్పుకొనరెల్ల
ప్రాణు లొక్కటిగా దలంప రొకరు
ఎవరి ధర్మము వార లెపు డాచరింప ర
న్యుల తప్పు లెప్పుడెంచుచుందు రొకరు

ఒకడు పోయినదారి నొకడేగ నొల్లడం
దఱు తనదారి రాఁ దలచు నొకడు

గీ॥ "ఏటి కాకడీడ్వ కొటికి యీడ్చునొకడు"
ధర్మశాస్త్ర పురాణముల్ తారుమారు
గాగ, వింతసిద్ధాంతముల్ లాగునొకడు,
కటకటా! కాలమా! యెట్టిగతి ఘటిల్లె!॥

ఓహో! ఎవరో వచ్చుచున్నారు!

(ప్రవేశం ధర్మసిద్ధాంతి)

ధర్మ—నమోనమః (నమస్కరించును)

ఆచా—శ్రీకృష్ణార్పణమస్తు: నమోనమః. దయచేయండి. తమ దే గ్రామం?

ధర్మ—అయ్యా, నేను ప్రస్తుత మీ గ్రామమునకే వచ్చియున్నాను. నేనొక సంఘసేవకుడను. తమ దర్శనము చాల రోజులనుండి యపేక్షించుచుండ నేటికి లభించినది.

ఆచా—ఓహో! ధర్మసిద్ధాంతిగారు తమరేనా? దయచేయండి దయచేయండి. నేడు చాలా సుదినం. తమను గురించి విన్న నప్పటినుండియు తమను దర్శింపవలెనని నేనును కుతూహల ముతో నున్నాను.

ధర్మ—ప్రస్తుతము మన దేశస్థితినిగూర్చి తమ యభిప్రాయమేమి?

ఆచా—ఏమున్నది. మతం, కులం ఆచారం పాడయి పోవుచున్నట్లు మాత్రము స్పష్టమగుచున్నది.

ధర్మ—మతమెట్లు పాడగుచున్నదని తమ యభిప్రాయము?

ఆచా—వర్ణ సంకరమై పూర్వాచారములు నశించుటవల్ల.

ధర్మ—మరియొక విధముగా మతము పాడగుటయేగాక, నశింపుగూడ సంభవించుచున్నది.

తే॥ గీ॥ మతములందున హైందవమతము లెస్స
యనుచు మురుసుకొనెదరు రోజు లంతరింప,
సంఘమును బాసి పెక్కు కష్టములుపడెడు
మాలమాదుగ కులములఁ జాలమంది
క్రైస్తవ మతంబులోఁ జేర గడగి రకట!

ఆధా— వారికేన మతమేమియుండును? ఉన్నను ఛండాలులగు వారు పోయిన మాత్రమున హిందూ మతమున కేమియులోటు గలుగునని తోచదు.

ధర్మ— అయ్యా, అట్లనకుడు,—

తే॥ గీ॥ వారు గూడను మనతోటివారు భరత
భూమిలో బుట్టలేదె హిందూ మతమున?
అట్టివారిని ఛండాలులని దలంచి
మతములోనుండి తరుమ క్షేమంబె మనకు?

మనమతస్థులై మనచే బాధలు పడలేక నన్యమతమున స్వీకరించుట మనకును మనమతమునకుగూడ కళంకము గాదా?

ఆధా— వారి కులధర్మములు వారికుండ వారినెవ్వ రన్యమతమును స్వీకరింపమనిరి? వారిని మనమెన్నడు తరిమినవారము కాజాలము. వారికై పవిత్రవంతమగు మన మతమునుగూడ పాడుజేసికొందుమా?

ధర్మ— అయ్యో,

సీ॥ పంచములంటవారును బ్రపంచమునందు మనుష్యులంట, నే
డెంచగవారి నంటుకొనుట గడుపాతకమంట, నూరిలో
నుంచగరానివారట, సహోదర హిందువులంచు నెంచకే
తంచనజేయ గాడిదల, పందులకన్నను నీచమైరొకో॥

మరియు,—

చ॥ పలుగురితోటిపాటుగ జనంబులతో గలయుంగ రాదు, వీ
ధుల నడువంగ గ్రామమున దోషము, గ్రామబావులన్
జలమును తాకరాదు, పరిసంఘములో నడుగైనపెట్ట రా
దిల నిటువంటిఘోరము సహించు మతంబు పవిత్రవంతమే॥

ఆచా—

తే॥ గీ॥ కులము జాతియు గొడ్డునకోయు కులము
వృత్తిబూడ తోళ్ళను నోట పీకువృత్తి,
తినుటకా, చచ్చునాంసభక్షణమె తిండి,
అట్టి ఛండాలు లక్ష్మలే యాదరింప ॥

మరియు,

మ॥ ఒకరోజా? పదిరోజులా? మరియు నెన్నోయేండ్ల? యుల్లో, గతిం
చె కనీసంబు యుగమ్ములెన్నో; యికనేనిన్ సాగదే యిట్లు? నే
టికి హిందూమత సాంప్రదాయముల పాలింపంగ భారంబె? యెం
దుకు సంస్కారములన్న పేరున మతద్రోహంబు గావించుటల్ ॥

ధర్మ—కటకటా, యెట్టి కఠినవాక్కులు బల్కితిరి !

ఆచా—మరియొక విషయముగూడ నాలకించుము.

తే॥ గీ॥ వేదశాస్త్ర పురాణముల్ వేయియేల
పూర్వచారిత్రమెల్ల సంపూర్ణముగను
నీచ ఛండాలపుల్కు నిమ్నజాతు
లున్నవని సేయుఘోషలు నున్నయగును ?

ధర్మ—అయ్యా, తమ ధోరణివలన నాకు మూడు విషయములు స్పష్టమగుచున్నవి. పంచముల బహిష్కరణ మనాదినుండి వచ్చు పూర్వాచారమనియు, వారి కులవృత్తులు నీచకర్మలనియు, మన వేదశాస్త్రపురాణములు మనచర్యను సమర్థించుచున్నవనియు తాము సెలవిచ్చితిరి, మొట్టమొదట యాచార విషయమించుక యోచింపుము.

సీ॥ ఆచారములలో సదాచారములు దురా
చారంబులును గూడ శాశ్వతంబె
మనలోనె సహగమన మాతృహత్యయు
నరబలి శిశుహత్య లెఱుగ మొకొ ?
అవి సనాతనమైన యాచారములె యైన
దొలగించుకొనలేదె దోషమనుచు,
మును పెట్టుచున్న నిష్ఠుర పంచముల బహి
ష్కారణంబు కీడయ్యె సంఘమునకు
గీ॥ జాతిలో నైకమత్యమ్ము జంపుచుండె,
మనము క్షీణింపసాగె క్రమంబుగాను
సోదరజనంబె కడగండ్ల స్రుక్కుచుండె
ఔర! యాచారమిక నైన మారవలదె!

ఆ విషయ మట్లుండ,

మ॥ హరిసృష్టించిన సర్వమానవులకే హక్కుల్ ప్రసాదంబులో
ధర నా హక్కులె యెల్లవారికి సమత్వంబొప్ప వర్తింపగా
బరులెవ్వా రరికట్టియాపుటకు నెవ్వారైన లోకంబులో
నరులై బుట్టి నరప్రపంచముననుండన్ నోచుకొందురే!

ఆచారవిషయమిట్లుండ, వారికులవృత్తి నీచమును విచారింతము.

తే॥ గీ॥ నిజముగా కాలవశమున నీచవృత్తి
వారికలవడె బో, తోటివారమైన
మనము వారిని సంస్కరింపంగవలయు
గాని, యేవగించుట న్యాయమౌనె దలప! ॥

మొట్టమొదట వారికీవృత్తి యెట్లుపట్టుపడినను, ప్రస్తుతస్థితి నించుక మవింతము,

ఉ॥ అందరికోటిపాటు గమహాయిగ యేదోకకూలివాలి జే
యుందగునన్న దగ్గరకునైనను వారిని జేరనీయ మె
ట్లుందురికేమిసేయుదు? రయోమయముందుమునింగి యేదో వృ
త్తిం దమపొట్టఁబోసికొను దీనులుగారె దలంప పంచముల్॥

తే॥ గీ॥ నీచచండాలురని యెంచి సఖిలజనులు
పురములందుండి వారిని తరిమి వేయ
జ్ఞానమెఱుగక పెక్కుకష్టములఁగుందు
వారికులనీచమెంచుట కేరితప్పు?

ఉ॥ ఎన్నడుగాని వారికడ కేరయినన్ జనిబోధ జేసిన
ట్లున్నదె జ్ఞానమొంతయిన? నూరక వారిని చెప్పరానివా
రన్న యసూయతోడ పరిహాసములాడుచు వారిజాతి నే
డున్నగ నీచమంచు మనమేటికి బల్కుట సిగ్గులేకిటన్॥

ఇక వేదశాస్త్ర పురాణముల విషయము చాల బలవంతమైనది.
ఆవిషయమున నభిప్రాయభేదముగూడ చాలనున్నది.

తే॥ గీ॥ ఘోరసాంద్రంబులోన నెవ్వారికైన
వలయు రకరకంబుల మత్స్యములులభించు
నట్లెపార హిందూమతమందు వెదుక
నేరి సిద్ధాంతములకు నాధారముండు॥

ఇక మన వేదముల స్థితి యెట్లున్నదనిన,—

సీ॥ బాల్యవివాహముల్ పరమహితంబంచు
దలపఁగ వేదశాస్త్రములె సాక్షి
అలవితంతు వివాహ మాసరమనువారి
కావేదశాస్త్రాలెయగును సాక్షి
వర్ణభేదములెంచ వర్ణభేదములార్ప
వేదశాస్త్రములె భావింపసాక్షి
ఏరెండుపక్షంబు లేనివాదించు వా
రికి వేదశాస్త్రంబు లోకమునసాక్షి,

గీ॥ అంతమాత్రాన విలువకానంతబోక
హైందవమతంబు బాహుళ్యమై విశాల
హృదయమును జూపుచున్నది, యెప్పుడెట్లు
మెలగవలెనో యథావిధి మెలగుకొరకు॥

అదియునుగాక,

॥ ఏమతమైనగాని మరియేహితమైనను నీచపూర్వులన్
క్షేమముగాంత బాగుపడజేతురు గానియు, నెప్పుడిట్లు ని
ర్భామిస్థిరంబుజేయుటకు ముట్టకనంటక వారిపట్ల నీ
ర్ష్యామతిఁజూపి సంఘమున కావలనుంచ ననుజ్ఞనిచ్చునే?॥

కావున మన వేద శాస్త్రంబు లెన్నటికిని మనము జేయు నుత్తమకా
ర్యములకాటంకము గలిగింపవు. తుదకు నేను జేయుమనవి యేమనగా,

చ॥ మనుజులలోన కొందరికిమైల విధించి బహిష్కరింప నే
మనుజులకైన కళంక మవమాన మమానుషముం జెలంగి పే
ర్మ నిఖిల మానవాళిని సమానతజూచి మనుష్యజన్మ పా
వనమొనరింపరయ్య మనభారతదేశయశంబు దక్కగన్

ఆచా— అయ్యా మీరు చెప్పువిషయము లెంతసమంజసముగా నున్న
ను పంచముల పట్ల దృష్టిపూర్వకొనుట దుస్సాధ్యమని నాయ
భిప్రాయము. ప్రపంచము పుట్టగా పుట్టిన యాచారమిప్పాళ్ళ
పొమ్మనిన పోవునా ?

ధర్మ— అవును తమరు చెప్పిన విషయము వాస్తవమే,

తే॥ గీ॥ చాలకాలమునాటి యాచారమగుచు
పాతుకొనియుండెననుమాట వాస్తవంబె
గాని, విద్యాధికులు క్రమక్రమముగాను
దృక్పథము మార్చ వ్యాపించు దేశమెల్ల॥

కావున తమవంటివారు సంస్కారమునకు గడంగవలెనని నా
కోరిక.

ఆదా—కానియ్యండి. మనము జేసెడి దేమున్నది. మీరుజెప్పినట్లు వారు
తమ నీచవృత్తిని మాని సంఘములో చేరవచ్చునైనప్పటి
గదా—

తే॥ గీ॥ వారికులవృత్తినీచమై వారలెల్ల
హేయముగ జీవనము సేయునట్టి వేళ
మనమె కులభ్రష్టులముగాగ వారిఁ
గౌగలించుకొను టవివేకంబుగాదె॥

అయ్యా, తొందరపడి, పవిత్రవంతమై యగ్రమతంబైన హిం
దూమతమును సంకరముసేయుటకు గడంగుట వినాశకరము.

ధర్మ—అయ్యా, తమరు సరిగా ప్రస్తుతస్థితి నరయుటలేదని నేనూహిం
చెదను. క్రిస్టియన్ మిషనరీ వారి ప్రబోధమువలనను, మనలో
ఆర్యసమాజము, బ్రహ్మసమాజము. దివ్యజ్ఞాన సమాజము
మున్నగు సంస్కార సమాజముల ప్రయత్నములవలనను, కతి
తురులగు సంస్కారకర్తలు నిమ్నజాత్యుద్ధరణకై గావించు పలు
ప్రయత్నముల వలనను, పంచమజాతిలోగూడ నిప్పుడు చాలా
వరకు విజ్ఞానముగలిగినది. వారు మునుపటివలె నిప్పుడు క్రిస్టి
యన్ మతములో కలియుటకు పరుగులు పెట్టక, తమ సనా
తన హిందూమతములో నేయుండి, తమస్థితిని బాగుచేసికొనుట
కుయత్నించుచున్నారు. వారిలో చాలమంది జ్ఞానవంతులు
విద్యావంతులు బయలుదేరిరి. వారునీచవృత్తిని చాలవరకు
మానుచున్నారు. క్రిస్టియను మతములో నిదివరకు తెలియక
కలిసిన వారు మరల హిందూమతములోనికి వచ్చుటకు తపిం
చుచున్నారు. కావున యీసమయమున మనము వారికి యు
త్సాహమొసగవలయును.

ర— వారికెట్టిసాయము చేయుటకును మనకభ్యంతరముండకూడదు గాని, యెంతయాలోచించినను మతాచారము మానుటకు మాత్రము మనస్సంగీకరించుట లేదు.

స— సావకాశముగా నాలోచించిన తమరేయందలి యావశ్యకతను గుర్తింపగలరని నానమ్మకము. పంచముల విషయమిట్లుండ హిం హిందూసంఘముయొక్కస్థితియే చాలగందరగోళముగ నున్నది.

మనదేశమున నన్నిమతముల హిందూమ
తము సనాతనమాట తథ్యమగును,
అంతమహమ్మదీయమతంబు క్రైస్తవ
మతము లేతెంచె క్రమంబుగాను,
హైందవమతము నందంతు లేకయె శాఖ
లుపశాఖల కులంబు లుద్భవించె
మతవైరములు జాతిమాత్సర్యములు, చాల
కులశాఖభేదముల్ గలిగెనంత,

తే॥ గీ॥ కక్షలెగబ్రాకుచుండె సంఘమున, పూర్వ
పక్షమైపోయె ధర్మసంబంధమెల్ల,
న్యాయసత్యంబు లసలె స్వాంతములవీడె,
కటకటా! యైకమత్య మంతట నశించె॥

ర— అవును. ఈవిషయములన్నియు వాస్తవమేగాని క్రమముగా పాపమునశించి ధర్మము పునరోద్ధారణయగును. పవిత్రవంతమైన బ్రాహ్మణజాతి మరల పూర్వపు యౌన్నత్యమును బడసినగాని దేశమునందలి యనర్థకములు తొలగవు.

— ప్రస్తుతము బ్రాహ్మణజాతిపై ప్రబల ద్వేషమేర్పడియున్నది.

— ఇంతవరకేయుగమందెప్పుడైనను బ్రహ్మద్వేషము వలననే దుష్టసంహారము సంభవించుచున్నది.

ధర్మ—అట్లనుటవలన, బ్రాహ్మణులు నిర్దోషులని జెప్పి నేనంగీకరింప
బ్రహ్మద్వేషమునకు కారణము బ్రాహ్మణులయందును
బ్రాహ్మణేతరులందునుగూడ నున్నది. యెట్లనగ:—

ఆ॥ వె॥ బ్రాహ్మణులకు వెక్కు-వ్యాసంగములు హెచ్చి
మీరిపోయె నాశె వారియందు
యెచటగాంతమన్న నేనిచమునకైన
బ్రాహ్మణుండె సిద్ధపడియెనకట!

ఇంక బ్రాహ్మణేతరులగువారు,—

ఆ॥ వె॥ పరులమాయలందుబడిపోయి కొందరు
నోర్వలేమి కొందరున్నవారు
తుచ్ఛపదవులందు నిచ్ఛచే కొందరు
బ్రాహ్మణులను తిట్టువారుగలరు!

కేవలము వీరేగాక నిశ్చయముగా కొందరి బ్రాహ్మణుల దుర
గతంబులవలన యనూయాప్రేరితులయిన బ్రాహ్మణేతరులునుగూడ
గలరు.

ఆచా—ఇవియన్నియు నిశ్చయమే గావచ్చును గాని, దీనినిబట్టి మీ
ముఖ్యాభిప్రాయమేమి?

ధర్మ—యేమున్నది. హిందూమతసంఘము చాల తారుమారైయున్న
దనియు, పునర్నిర్మాణము గావింపబడవలెననియు నేను తల
చెదను.

ఆచా—మనమిప్పుడు క్రొత్తగా జేయుట కేమున్నది. మతములన్నిటి
యుత్తమమై సర్వత్రాపూజనీయమైన హిందూమతసనాతన
పద్ధతులు పట్టుదలతో నెలకొల్పుటయే కర్తవ్యము.

ధర్మ— అయ్యా, మీరుహిందూమతపూజ్యతను గురించి ముచ్చటించ
నాకు స్ఫురించినది. దక్షిణాఫ్రికాలో హైందవులను ము

ముగా హిందూమతస్థులను బెట్టు నగచాట్లు కడుపురంపపు కోత కోయునట్లు దినదినము వార్తాపత్రికలద్వారా నే తెంచుచున్నవి.

ఆచా— ఆ- ఏమది- హిందూమతస్థుల కగచాట్లా ?

ధర్మ—కేవలమగచాట్లు మాత్రమేగాక, అవమానపరచుట హింసించుట- నీచజంతువులకన్న హీనముగాజూచుట.

ఆచా— ఇవియన్నియు హిందువులకే!

ధర్మ— ముమ్మాటికి హిందువులకే! అందును కడజాతియగ్రజాతియను విచక్షణలేక హైందవులందరిని నీచజాతిసలమాడ్కి జూచి తెల్లవారు తమకూడిగమును జేయించుకొనుచున్నారట!

ఆచా—ఎంతవిపరీతము!

ఆకటా! హైందవులిట్టి దుస్థితికి పాలైరంచు విన్పింప నా కాక యావేశముబుట్టి, భూమికిక నేదోయొక్క పెన్మోష గల్గ ఖేదంచు మదిగాస్ఫురించె నను, లోకంబందు హిందూమతం బకలంకంబయి శాశ్వతంబుగను గొప్పైయుండనాటంకమే!

కటకటా! పాపము శమించుగాత, ఇంకనచ్చటి విశేషములేమి?

ధర్మ—అయ్యా, ఇంకను, చెప్పుటకేమున్నది. వారిస్థితి కనులారజూచి తీరవలెగాని చెప్పనలవిగానట్లున్నదని తెలియుచున్నది.

ఆచా—మనమచ్చటికిపోవు నుపాయమేదైన గలదా?

ధర్మ—ఎట్లైనను వెళ్ళి చూచిరావలెనని నాకును కుతూహలముగానున్నది. తమరుగూడ బయలుదేరుచో నిశ్చయముగా వెంటనే బయలుదేరుదము.

ఆచా—అంతకన్న మనకింక విధియేమున్నది, మతసంరక్షణకన్న మించినధర్మము మనకింకొకటియుండదు. అదిగాక మాకడసారి సాహ్లాదరుడు శంకరశాస్త్రి నిరుడు ఇంట్లోకోపమువచ్చి ఆదేశమే వెళ్ళినాడట ఇంతవరకు వాడిజాడా తెలియలేదు.

మనము స్వయముగా పోయి నాలుగు కూరలేసి తీసుకురావల
వని యున్నది. కావున నేమేమి యేర్పాటులు కావలయునో
తెలిపినయెడల త్వరలో సిద్ధమయి పయనమగుదును.

ధర్మ—ఏర్పాటులేమున్నవి? తమరు సిద్ధపడిలగుటచే భోజనవసతి
విషయమే కొంచెము సంకోచముగా నున్నవి. సరే, సముద్ర
యానమందరు చేయుచునే యున్నారు.

ఆడా—దానికేమున్నది. మా చెల్లెలు రాజమ్మనుగూడ తీసుకొనివచ్చె
దను. అది దేశమంతా చూడవలెనంటున్నది. మనకు నానా
కూళ్లు తినకుండా యింత యుడకవేసి పడవేస్తుంది. యెలాగో
వచ్చినతరువాత కఠినప్రాయశ్చిత్తం తప్పదు.

ధర్మ—అలాఅయితే, మన ప్రయాణం దివ్యంగా సాగుతుంది. తమ
సొంతపనిగూడ కలిసివస్తుంది. బయలుదేరండి, నేనూ సిద్ధమై
వస్తాను. (నిష్క్రమించును)

సంస్కారిణి

పంచమాంకము.

1-వ రంగము.

(ప్రవేశము జగన్మాత)

కీర్తన-నటభైరవి ఆదితాళం.

(రామా, రామా, రావా దేలా మోస్తరు.)

దేవా—దేవా—బ్రోవ—రావా
నీవే—నాకూ—దిక్కు—గానా॥

1 నీవులేనిచో నే నొకతృణమును, నిలువలేనుగాదా,
నీతో మొదలనలేదా, నిఖిలజగములను సుఖమున
గనుగొన నిన్ననమ్మితినిగాదా ॥దేవా॥

2 కన్నా—తండ్రీ—క్షితి—లేదా
విన్నా—వించూ—కొంటి—గాదా,
మున్నే నీ పద। ములనమ్మితినని। మొరపెట్టితి చాలా।
హరి, మరువగనేలా। అనుదినమును వినయమునను
మనమునను గనుదానా ॥దేవా॥

3 కోరా తండ్రీ - యాదీ—దేవా
కూర్ర-మేలా రాగా—బ్రోవా
శరవచ్చి నాచింతలు దీర్పుము

శరణంటినిగాదా నీతనయునుసేగాదా
కనికరమునననుగనుగొనుటకునిను గడువేడితిగాదా। దేవా।

(4) స్వామీ—రారా—బ్రోవ్మ-దేవా
భూమీ—నెల్లా—నేడూ—గావా
పుడమిపాపమును కడతేర్పగమును వడిగనరుగలేదా
నీ కిపుడుకరుణరాదా
గడబిడ లెగయగ వడివడి కడుచెడు నరులనుగనలేదా। దేవా।

వ॥ స్వామిరో, సృష్టి జేయుటను బాధ్యతదప్పినయట్లు నీవున న్నేమఱచియున్న వాడవో౹ఘా! యెంతో విషాదపరిస్థితు లేర్పడంగను నేమి యొనర్చుదాన నిక యేవిధిజూచి భరించుదాన నీ నామము సంస్మరించుటయె నావిధి, వేగననుగ్రహింపవే।

తే॥ గీ॥ జీవులందున నరజాతి శ్రేష్ఠమనుచు,
వారిభారంబు నామీదఁబడదటంచు
నమ్మియున్నట్టి నాదుమనంబు నేడు
తారుమారయి చింతలోఁ దగిలెనకట! ॥

సీ॥ ఎందుఁజూచినగాని యాందోళనలు హెచ్చి
ఘోరయుద్ధంబుల ఘోషబుట్టె
ఎచటఁజూచినగాని యెల్లజాతులలో
పరస్పరవైరముల్ రగులుచుండ
ఏవాడనరసిన దైవభక్తినశించి
పాపమెల్లడలను ప్రబలుచుండ
ఎచ్చోటగాంచిన యిల ధర్మమునశించి
రాక్షసత్వం బెగఁ బ్రాకుచుండ॥

గీ॥ న్యాయమునశించి పెరిగె నన్యాయమవని
పాపమభివృద్ధియై యమకూపమయ్యె

ధాత్రియెల్లను; ధర్మసంస్థాపనార్థ
మింకనైనను శ్రీహరీ, యేలరావో!

॥ ధరియింపంగ నశక్తురాల నికయీపాపంబు సర్వేశ్వరా
నరులేమూఢమృగంబులైరి, యిలశూన్యంబయ్యె పుణ్యంబు, తే
దరవీసంబును చిత్తశాంతి, తలక్రిందయ్యెఁ బ్రపంచంబు, శ్రీ
హరి, నీవేగతి వేగరాగదవె యీయాలస్య మింకేటికిఁ

తే॥ గీ॥ నారువ్రాసిన యాతడేనీరుపోయు
ననుచు ధైర్యంబు జెప్పితివయ్య నాకు
ఇంతభారంబు నెత్తిపై కెత్తుకొంటి
తండ్రి, ననుగావరావేటి ధర్మమయ్య!

రాగం- కాఫీ- రూపకతాళం

పర- మేశా- యాదిదేవా- రావెననుగావంగా
పరమకరుణ- వరములొసగ భారమగునె తండ్రి- హరీ ॥పర॥
ఇంతగనీకయినే- సంతతముగ- వేచియుండఁగ
స్వాంతమునందెంతయు, నోస్వామిరో! ప్రేమయులేదా!
వంతమదీనుల- చెంతకుజేరవె
సంతసమాయావె॥ పర॥

(ధ్యానము నభినయించును)

(హస్తాంజలి పుష్పములు రాలును)

ధన్యోస్మి, ధన్యోస్మి.

ప్రవేశము అశిబ్రహ్మ.

క॥ వందనము దేవ నీకును
వందనమో గన్నతండ్రి, వందనమయ్యా

సు ందరమూ_ర్తి, వన్నె
నందజలధిలోనవముంచిన చిత్ర స్వామీ ॥

బ్ర—శుభమస్తు, శుభమస్తు, ధీర్ఘాయురస్తు

కీ ర్త న

పూరీకళ్యాణి, రూపకము.

(శోకింపకు మాజననీ మోస్తరు)

భయము నొందకుమా, లెనమా, ... మీశ్వర ... ॥భ॥
పాపమవనివ్యాపించిన, భారము ... చరమ్మ
నీవయిగల భారమ్మును ... నాడస్వేచ్ఛనుండు ॥భ॥
నరుల దుస్థితికి వగవకు, ధ... ... వెరువకు
పరమపావనీ, శ్రీహరి పాదభ... ... వీడకు ॥భ॥
ఎందుంజూడనుందునేన జెందవ ... గుందకమ్మ
ముందునీకు శుభము లిత్తు నానందమింక జెందుమమ్మ ॥భ॥

చ॥ భయపడకమ్మ పుత్రి, నీను బాయక యెల్లపుడుం ... నేను, ము న్నయినది యేమొ యయ్యె, నిక నె...ది యెల్లను కాక పోదు, నీ వయిగల భారమెల్లయును బాపెడుబాధ్యతనాది, నీవు ని ర్భయముగనుండుమింక కలిరాజ్యము వేగిర ...తరించెడి ॥

భూ— దేవా ప్రపంచస్థితి నేను జెప్పనక్కరలేదు యేతమకువిశదమై యున్నది ఇంక భవదీయకరుణా కటాక్ష వీక్షణముల నాపై ప సరింప జేయునది నేను భరింపజాలను.

బ్రహ్మ—పుత్రి నీవింక నిశ్చింతనుండుము—

సీ॥ నారసింహాద్యవతారంబులై దుష్ట
సంహార మొనరింప జాలినాడ
శ్రీరామ కృష్ణావతారముల్ దాల్చి ధ
ర్మస్వరూపంబు నేర్పరచినాడ

క్రీస్తు మహమ్మదు జ్ఞానబుద్ధుం డాది
యవతారములు ధర్మమాపినాడ
ఖలపాపమాధిక్య మెప్పుడౌనో యప్పుడె నే
నుద్భవించుచునుందు నుర్విలోన

తే॥గీ॥ హింస, పానంబు, వైరము, కొల్లజాతి
వర్ణసంకరమవని సంపూర్ణముగను
నాశ మొనరింప భారతదేశమందు
నేనొక మహాత్ముడనగుచు జన్మింతు వేగ॥

కావున నీవిక నిశ్చింతనుండుము.
నీకు శుభము గల్గుగాత - పాపము శమించుగాత

(నిష్క్రమించును)

గ—అహా! ధన్యురాల నయితినిగదా?

॥ హరికారుణ్య సుధారసంబునను ధన్యంబయ్యె జన్మంబు, నా
నరసంతానము నుద్ధరింపగ జగన్నాథుండె భూమండలి౯
వరపూర్ణుండయి యుద్భవించి పటుపాపంబెల్ల బోగొట్టి భూ
రము౯ మాన్పి, యొనర్చున్ శుభములొప్ప౯ లోకకళ్యాణము౯॥

(నిష్క్రమించును)

---

౨. రంగము.

దక్షిణాఫ్రికా భారతీయులు.

[కూలీలు స్త్రీ, పురుషుడు]

స్త్రీ—అయ్యో, నేనీబాధపడలేను. మరల కూలివేళయగుచున్నది. నేనేమిచేయుదును ఈ జ్వరబాధనే భరింపజాలను.

పు—ఏమో నాలుగుడబ్బులుసంపాదించుకొని పొట్టపోసుకొనువారలతో దొరలమాటల నమ్మిమోసపోయి యీదక్షిణాఫ్రికా దేశమునకు

వచ్చియుండ, యిచ్చటగూడను మనయగచాట్లు తప్పినవి కావు
ఇంతకు పరమేశ్వరుని దయయిట్లున్నది!

స్త్రీ—నీవెట్లైననునాప్రాణము తీసివేయుము. నేనీకష్టముభరించజాలను
ఇంక కాసేపుండిన యజమానుల మనుష్యులువచ్చి గొడ్డును
బాదినట్లుబాది పనిచేయమందురు.

పురు—నీవొక్కదాని వేయేల! పిల్లలతో సహా మనమందరమును ప్రాణ
త్యాగముచేసికొందము. నీవు పోయిన యీపిల్లల యగచాట్లు
చూచి నేను భరించగలనా? నేనుమాత్రము రాత్రింబగళ్ళు
వినుకు విరామములేకుండా పనిచేయగలనా? మొన్నయీవల
కూనను సరిగా పనిచేయుటలేదని బాదినప్పుడు నాకడుపు
తరుక్కొని పోలేదా?

స్త్రీ—ఇంక మనమెవ్వరితో మొఱపెట్టుకొనిన లాభముండును?
మనగతియేమి?

పురు—పరమేశ్వరునితో తప్ప యింకెవ్వరితో మొరపెట్టుకొందుము,
ఇంకా ఒక్క ఆశమాత్రముగలదు. మనపాలిటి దేవునివలె
ఎవరో గాంధిగారు మనకోసమువచ్చినాడట. ఆయనపాదాల
కు మొక్కి ప్రాణాలను విడుద్దాం.

స్త్రీ—అయ్యోనాకు చలిబాధ యెక్కువగానున్నది, ఎచ్చటనైననూ
తలదాచుకొనుటకు గూడ గతిలేక పోయెనుగదా!

పురు—మన నీచెట్లక్రిందనైనను ఉండనిచ్చిన యంతేచాలును. అదుగో
మనదేశీయులెవరో వచ్చుచున్నారు.

[ప్రవేశము-ధర్మసిద్ధాంతి-ఆచారసిద్ధాంతి- రాజమ్మ]

ధ—మా! అరుగో, యిచ్చటభారతీయజనులే యల్లాడుచున్నారు, పా
మరులైపొట్టకుకూడు నుండ గృహముల మానంబులైగుడ్డ
కరువై దిక్కుదిక్కులేక; భరతమాతపుత్రులైయుట్టియు
పరహింసామతముల గ్రహించుటయు పాపంబయ్యె నిత్య

కటకటా ! వారిసమీపమునకు బోయి వారిస్థితి గనుగొందము. వారిముఖవైఖరులను జూడ వారేటికో దుఃఖించుచున్నట్లున్నారు.

(వారిని సమీపింతురు)

రాజ — అయ్యారొయ్యో, వాంళ్ళేవండ్లో అడగకుండా అంతదగ్గరకు పోతారేం

ధా — సరే రామాయణంలో పిడకలాటగానున్నది. (వెనుకకుతగ్గును)

శ్మ — (వారి దెసజూచి) అయ్యా, మీరేల యిట్లీకాకులై పడియున్నారు.

రు — అయ్యా, యీదేశమున మేమందరమును ఏకాకులముగానే యున్నాము. మాగతి యేమనిచెప్పుకొందుము?

ధా — మీరిట్లు వీధిలో పడియుండుట కేమికారణము? మీకు నివసించుటకు గృహములేదా?

రు — అయ్యా, మాకు గృహమక్కరలేదు. ఈచెట్లక్రిందనైనను హాయిగా పడియుండనిచ్చిన యెడల సంతేచాలును.

రాజ — మీదేకులం అబ్బీ?

రు — మాది యీకులమని చెప్పుకొనుటకు సిగ్గుగానున్నది. ఏకులము వారికైనను ఇచ్చుట యిదేరాత.

రాజ — చెప్పరానివాంళ్ళుకాదు గదా!

రు — ఒక్క చెప్పరానివాంళ్ళమే గాదు - చూడరానివాంళ్లము - వినరానివాంళ్ళము - బ్రతకరానివాంళ్ళము గూడనై యున్నాము. మేమేగాదు. మనదేశస్థులందరు నిచ్చుట నట్టివారే. ఈప్రదేశమునకు హాయిగా బ్రతుకు మీరుగూడ నేలవచ్చితిరాయని నాకు విచారకరముగా నున్నది.

రాజ — అన్నయ్యా, మనవాడి సంగతి వీంళ్ళకు తెలుసునేమో విచారించు.

రు — అయ్యా, మీబంధువు లెవరెవ్వరైన నున్నారా?

ఆచా— అవును, మాతమ్ముడు, ఒక్కపలచగా నల్లగానుంటాడు; పేరు శంకరశాస్త్రి. ఇక్కడికి సంవత్సరంక్రింద వచ్చినాడు. మీకేమైనా తెలియునా?

పురు— నేను వారిని చూచియుండలేదు. గనులదగ్గర విచారించిన వారిసంగతి తెలియును. కాని వారింతవరకు క్షేమముగా నుందురాయని నాకు భయముగలుగుచున్నది.

ధర్మ— అయ్యా, మేమిచ్చటికి క్రొత్తగావచ్చి యున్నాము. మీస్థితిగతులు మాకించుక యెఱింగింతురు?

పురు— మాస్థితి యేమని చెప్పకొందును —

తే॥ గీ॥ కట్టుకొనుటకు గుడ్డయు, పొట్టకింత
కూడు, పడియుండుటకు నొకకొంప
గూడ లేకుండ మేమిట్లు గోడుగోడు
మనుచు నల్లాడుచుంటిమో యన్నలార!

ఇంకా మాగతి విందురేని,

సీ॥ రోజు కిరువదినాలుగు గంటలునుగూడ
చెమటగార్చుచు గూలిచేయవలయు,
అధికారియాజ్ఞల కదియేమి యిదియేమి
యనినోరు దెరచి మాటాడవలదు,
పెండ్లి పేరంట మపేక్షింపకుండ సం
సారసుఖముల నొసిచావవలయు,
గొడ్లకన్న నుమించి గొడ్డుచాకిరి జేసి
తెల్లవారలతృప్తిఁ దీర్పవలయు,

గీ॥ నల్లవారమ్ము, నీగ్రో జనంబులమ్ము,
నీచులంచును దొరలు కానిసలటంచు,
అడవిజాతుల వీరొక్కరనుచు మిగుల
హీనముగజూతు రక్కటా! హిందువులను॥

గౌజ—ఆ, ఆడమనిషి పడియున్న దేల? శివశివా!

రు—అమ్మా, దీనికి రెండురోజులనుండియు చాలజ్వరము వచ్చుచున్నది. ఇట్లున్నను ప్రతిరోజు చెప్పినట్లు పనిచేసితీరవలయును. అయ్యా, అదుగో దొరలువచ్చుచున్నారు. మీరు రోడ్డుక్రిందికి రండు. వారు మీమర్యాద జూడరు.

(పరివేశము తెల్లదొరలు యిరువురు)

దొర—Allo—Fresh—Slaves—కొత్తబానిసలు—కొత్తబానిసలవలెనున్నారు. Dam Dirty fellows — Get down— Get down రోడ్డు దిగిపొండు—దొరగారు వచ్చుట కనబడలేదా మీకు? చాలదూరముగా నుండవలయును— రోడ్డు మీద నడవరాదు, Get out — Get out.

రాజ—ఏం, మేము మాలవాండ్లమనుకున్నారా- మాదిగవాండ్లమనుకొన్నారా?

ఆదా—వాండ్లు దగ్గరకు వస్తే మనంమంటుకు పోరకుంటామా? దుష్టులకు దూరంగా వుండమన్నారు.

(దూరముగా పోదురు)

౨వ దొర—Bloody negroes–talking something: Drive them into the mines.

౧వ—Don't talk–Bloody fools. నోరు యెత్తవద్దు- పదండి పదండి. గనులలో పనిచేయవలెను. త్వరగా నడవకపోయిన కొరడాదెబ్బలు తగులును.

ధర్మ—అయ్యా, మేము ఆరక దేశముచూచి పోవుటకు వచ్చినాము మేము కూలీలముగాము, మమ్మునువదలి మీదారిని మీరు పొండు.

దొర—Nonsense. Drive the bloody beggars to the mines.

ధ—Sir, We have come here on private business and we are not coolies. Please don't trouble us for nothing.

2దొర—First, keep out of the road—you bloody beggar you speak English?

1దొర—ముందు మీరు రోడ్డుదిగి మాటాడుడు—

(కూలీలవైపుజూచి) Oh, bloody thievesదొంగల్లా దొంగలు మీరు తప్పించుకొని వచ్చినారా. సరిసరి.

(కొరడాతో స్త్రీపురుషుల నిగువురను కొట్టును.

పొండు- పొండు-

పురు—అయ్యా నాభార్యకు చాలజబ్బుగానుండి మేమీరోజు పని పోలేదు. దయుంచి క్షమించండి-

1వ దొర—(జబ్బు గిబ్బు తెలియదు. you rogues.- ముందు నడవండి-

(వారినలుగురిని కొరడాతో కొట్టుచుతీసుకొనిపోవుచున్నాడు)

ధర్మ— అయ్యా, అనవసరముగా వారిని కొట్టెద రేల? కొంచము దయతో చూడగూడదా

2 వ దొర—Shut up you beggar walk out-walk out first.

(అని వారిని గూడ కొరడాతో కొట్టును)

రాజ—అయ్యో, దేవుడా, యిదెక్కడికర్మం వచ్చిపడ్డదో- శివశివ

(అనితొలగితొలగి పోవును)

1 వ దొర—అదే దానికి నాలుగు తగలనియ్ Nonsense మీరు నోరెత్తుదురేని మీయందరికి శిక్ష చేయబడును.

ధర్మ—కానియ్యండి పాపం యెంతపెరగవలెనో అంత పెరుగుతుంది పోదాము రండి, యేమిచేసెదరో మనము చూడము.

ఆచా—అయ్యా, మమ్ముల నెందుకు చంపుతారు! నాలుగు ద

తై్రనా యిస్తాం మాదారిని మమ్ము పోనియ్యండి.

దొర—Bloody fellows. Go to the mines first : shut up on—go on.

రాజ—అయ్యో యెట్టికర్మం తెచ్చుకున్నాం రామ రామ (కొరడా తో కొట్టుచున్నారు,) (నిష్క్రమింతురు)

తెరపడును.

---

3 వ రంగము.

యామినీసుందరి.

(స్వప్నావస్థ)

అమ్మా? నీ వెవరు? జగన్మాత వనుచున్నావా?

యా—ఆహా! యేమనుచున్నావు? మీ కులము వారిలో నెల్ల ఁవు విద్యావంతురాలవై యందుకు ఫలిత మేమనుచున్నావా? మీకు లమెంత నీచవృత్తిలో నున్నదో చూచితివా యనుచున్నావా? నన్నేమి చేయ మనెదవు? గాంధిబోధలు వినబడుట లేదా యని యడుగుచున్నావా? వినబడుచున్నవి - వినబడుచున్నవి-నే నేమి చేయవలెను! మొదట నీవృత్తిని మాని నీకులము నుద్ధరింప మనుచున్నావా? నీవు గావించిన ఘోరకృత్యముల దలచు కొనమనుచున్నావా? నీకు నరకభయము లేదా యనుచున్నావా? సరిసరి నీమాటలు వినబడుచున్నవి. పోవుచున్నావా ఆగుమాగుము.

(కలవరపడి లేచి)

ఆహా! యేమి యీచిత్రము! కన్నుల గట్టినట్లొక పుణ్యాంగన వాదెన చేయుచూవుచు నేమేమియో ముచ్చటించుచు క్షణములో మా

యమైపోయినది. ఏమిది! నేను కలఁగంటినా? ఎంతయో స్పష్టముగానున్నదే. నిజముగా నెవరైన వచ్చియుండిరా? కాదు-కాదు-నామనోవేదనయే నాభావచంచలనమునకు కారణము. నిజమునకు నేనెట్టి ఘోరకృత్యములఁ గావించితి!

తే॥ గీ॥ చేయరాని దుష్కృత్యముల్ జేసినాను
బలుకరాని దుర్భాషలఁబలికినాను
నడువరాని దుర్నడతల నడచినాను
కటకటా! నాకుముక్తి యింకేటుల గలుగు॥

సీ॥ మెరుపుల మెరిపించి నిరపరాధుల నెల్ల
వలలలోఁ నేర్పున బట్టినాను
సంసారములను ధ్వంసముజేసి యిండ్లలో
పెనుఘోషఁగడు నేడిపించినాను
మాయలమారినై మహిమానవనాయకులను
దొంగదోపిడియట్లు దోచినాను
తుచ్ఛ ద్రవ్యపుటాశతో మానమునువీధి
యంగడిలోఁబెట్టి యమ్మినాను

గీ॥ ఎట్టి నీచమునకు నొడిగట్టినాను
నీతిజాతులు రెండును నీటఁగల్పి
నాను, కటకటా! యెప్పటికైనగాని
కట్టికుడువదే యీపాపకర్మ మెల్ల॥

ఇంక నాజీవితసౌఖ్యము నెంచుద మన్నచో:—

ఉ॥ మానసమొప్పినట్టి యొకమాన్యునిపై హృదయంబునిల్పి యా
ప్రాణవిభుండె దైవమని భావమునందలపోసిభక్తితో
ప్రాణము నిల్చుదాక నిజవల్లభుసేవ మెలంగు నట్టి యా
మానిని జన్మజన్మయగు, మాదియ ధారుణినొక్కజన్మయే॥

దారిపోవుదువారి దాహంబుఁ జల్లార్ప
భోగమువారె తోల్బొమ్మలవని
పనికిమాలిన వట్టి వ్యర్థులాడుకొనంగ
భోగము వారె కీల్బొమ్మలవని
రూపాయితోనె కురూపి యేనియు నెక్కి
త్రొక్క భోగమువారె కుక్కబండ్లు
చెత్తచదారంబుఁ జేర్ప భోగము వారె!
కుళ్లుచుండెడు రొచ్చుగుంట లకట!

గీ॥ నాల్గువైపుల మురికినంతయును జేర్చి,
లాగుకొనువట్టిమురికి కాల్వలును వారె,
నిండుపురుగులుగల మేడిపండ్లు వారె,
బాపురే! వేశ్యకులటల బ్రతుకు బ్రతుకె!

ఉ॥ చొక్కపుకాయమున్, మిగుల సోయగపున్ గనుదోయి తళ్కులన్
గ్రొక్కెడు లాలితంబు, కళకాంతులనీను ముఖాబ్జబింబమున్
స్రుక్కననంతరంబు మముజూచెడు వారెవరైన నుండురే
యక్కట! దిక్కుమాలిన వృథాబ్రతుకౌ గద వృద్ధవేశ్యకున్।

చివరకు మాగతి యధోగతి పాలైనది గదా!

ఉ॥ మానము లేనలేదు, ధర మాన్యతయంతకు ముందెలే దికన్
మానుషమా, హుళక్కి! యువమానము జాస్తి; సుఖంబయెచ్చటన్
గానము; దేహదార్ఢ్యమదుగన్, బనిలేదు, యశంబ నాస్తి; సం
తానము సున్న; జన్మము, వృథాగద; ధారుణి వేశ్య కాంతకున్

కటకటా! నామూలమున సన్యాసినై నాగరత్నం యిల్లువాకిలి లేక తిరుగుచుండ యింటిలోనివారు నన్నింతతిట్టిపోయుచున్నారో గదా! అహా! కుశాల్‌రావు తాగుబోతై తనయాస్తినంతయు నమ్ముకొని మతిభ్రమతో జేరదిమ్మరియైనందు కతని భార్య నాపై నెంత దుమ్ము

తూరుపారబట్టుచున్నదో గదా! ఇట్టి వందలకొలదిపురుషుల యసువు పోసికొనిన నాజన్మ కిక పుణ్యమెట్లు లభించును! నాశాయమెట్లు తొలగును!

సర్వసంగపరిత్యాగమును గావించిన స్వార్థత్యాగియు, మానవశ్రేష్ఠుడును, మహాత్ముడును, పరమేశ్వరుని పరావతారమూర్తియు నగు మహాత్మగాంధిబోధలికనైనను నాచెవుల నాటవలదా? ఛీ-ఛీ-నాచిచో నింక నాబ్రతుకేటికి? నాజన్మప్రాయశ్చిత్తమునకు దారియెట్లు? నాకొకటియే దారితోచుచున్నది. మొట్టమొదట నాతుచ్ఛభోగమునంతయుత్యజించి పవిత్రురాలనుగావలను. పిమ్మట నావలన భ్రష్టులైననాగరత్నం, కుశాల్ రావు మున్నగువారి యాస్తులను మరల వారికిచ్చి విశ్వప్రయత్నముల జేసి వారిదుర్బుద్ధి మాన్పి వారిసంసారమును నిలుపబెట్టవలయును. ఆపిమ్మట నాజీవితమంతయు నాకుల స్త్రీల నుద్ధరించి వారిని సన్మార్గమునకు మరల్పుటకు వినియోగించ వలెను. ఇక నాకు మనోనిశ్చయము చేకూరినది.

ఇకనీతుచ్ఛపు విదేశవస్తులతో నాకుపనిలేదు. మహాత్మునాజ్ఞనుసారము రాట్నపు నూలుతో తయారు జేయబడిన ముతకబట్టలను ధరించెద ఈ నా యాభరణములన్నియు దేశీయోద్యమమునకు మహాత్మునికి సమర్పించెద. ఇదియే నా మనోనిశ్చయము. శ్రీహరీ, దయాదీనురాలిని గటాక్షింపుము. (నిష్క్రమించును)

4 రంగము.

[క్రైస్తవ వేషము నందుడు.—(జాగా)]

1—ఆహా! దురదృష్టవంతులను బాగుచేయు వారెవరును లేరుగదా!

తే॥ గీ॥ పూర్వమతమున నగచాట్లఁ బొగిలిబొగిలి
క్రైస్తవమతంబుఁ జేరఁ దక్కడనుగూడ
దప్పవయ్యెను మాకున్న తిప్పలన్ని
బాపురే! పంచముల దొక్కబ్రతుకె దలఁప॥

తే॥ గీ॥ పంచములటంచు మమ్మవగించు నొకటి,
క్రైస్తవులటంచు మతబహిష్కార మొకటి
రెండువిధముల వేధించుచుండె మమ్ము
కనికర మొకింత లేక మాకర్మమేమొ!

ఈవిషయ మిట్లుండ కొంచె మాలోచించినకొలదిని మాకొక క్రొత్తాపదముగూడ గలుగుచున్నది.

1. ఎప్పటినుండియో మా వెలయు హిందుమతంబును బాసి నేటికే
తిప్పలు గల్గెనో యిటుల తీవ్రత క్రీస్తుమతంబులోన మే
మిప్పుడు కాలుజారి తపియించుచునుంటిమి యిట్టులింక మా
కెప్పటికేని ముక్తిలభియించునొ లేదొ యికేమి మూడునో॥

ఈమతమువలన మాకు కొన్నిస్వల్పమేలులు కలిగినమాట సత్యమేగాని, దీర్ఘముగా నాలోచించి చూచిన మాకిప్పుడు గూడ నెట్టి భాగ్యము గనుపించుట లేదు:—

మాటమాత్రమెగాని మము తెల్లవారితో
పాటు జూచెడు మాట; వట్టి కల్ల
కలుపుకొంటగాని వారల సంఘమున మమ్ము
జేరనిచ్చుట చాలదూర మెపుడు
ఆశపెట్టుటగాని యాదరమున మమ్ము

నభివృద్ధిజేయుట యుచితము లేదు
మతములోనికి దించు మాటయొక్కటె గాని
మత నిజం బెఱిగించుమాట సున్న

గీ॥ నల్లవారు తమ్ము నజాతి నణచుచుండ
దలచి మమ్ము నదజాతిక్రైస్తవులమాడ్కి
జాతిలేనివారిగా కంటి సుఖముగలదె!
అన్యాయమో! ఉండ కుళ్ళను న్యాసనయ్యొ॥

తుదకు క్రిస్టియన్ మతమును వలనమాకు గలిగిన ఫలితమేమని

సీ॥ ఉగ్రబాలుని తాఁ ప్రేమచుమ్మ నాటిల వేల్ప
లాంతి మతోత్కృష్ణుల దూరుటొకటి
మాతల్లి సీతమ్మ మాంగల్య సూత్రము
దేవళల్ పాదివిడి పోవుటొకటి
తండ్రితాతలనాటి తరతరంబుల నాంత్రి
దానముంబులను మాసి వేయు టొకటి
చుట్టుపక్కలనున్న చుట్టాల విడనాడి
పరదేశులను కాళ్ళుబట్టు టొకటి

గీ॥ అన్నిటికి మించి, పాతరాజసమైన మేటి
హైందవమతంబు నెడబాసి యరుగు టొకటి
దక్క నన్యలాభములేమి తలపుగావు
కటకటా! మనోవేదన గలిగించుచుండు॥

విచారించిన కొలది నొక్క విషయము మాత్రము దృఢముగ
దోచుచున్నది. ఎప్పటికైనను స్వజనులే దిక్కగుదురుగాని యన్యుల
కానేరరు,

తే॥ గీ పగలు కతులు వచ్చినవచ్చు గాక
ఆపదలయందు బంధువులైన వారు

స్త్రీ హిందువులు వరక్క మన్యులు జేరగలరే ?
ఇష్టమెప్పటికైన మా కన్యలేల
హైందవులె శాశ్వతముగ దిక్కుమురటను !

ఇక హిందూసంఘములో మున్ముందు గాని జరిగిన యసూయత -మ్ము విషయము మొక్కటి గలదు. ఆవిషయమునకూడ శుభసూచకములు గాన్పించుచున్నవి.

నేటికి మాయదృష్టమున నిశ్చయమైన పరాత్పరుండె ము
మ్మాటికి గాంధిరూపమున మాకొసంగి యనాదినుండి మా
కేటి విపత్తులున్న నవియెల్లను సాంతము రూపుమాపి నా
నాటికి జేరదీసుకొని న్యాయమునిల్పు మహాత్ము మ్రొక్కెదన్ !

ఇక నేను చేయవలసిన కర్తవ్యమేమి? వీరెవ్వరో బ్రాహ్మణులు నాదెస కరుగుచున్నారు. ఓహో వీరు, ధర్మసిద్ధాంతిగారు-అబిడ రాజమ్మగారువలె నున్నారు! మరల నీబిడ నన్నెక్కడ తిట్టి పోయునో!

(ప్ర)వేశము: ధర్మసిద్ధాంతి-ఆచారసిద్ధాంతి-రాజమ్మ.)

ధర్మ—సోదరా, నీవట్లు మమ్ముజూచి దూరమునకుపోవ నవసరము
లేదు. నీకొరకే మేము వచ్చుచున్నాము.

నం—అయ్యా, నాయెడ తమకు గలిగిన కటాక్షమునకు నమస్కరించు
చున్నాను. తా మెచ్చటనుండి దయచేయుచున్నారు?

ధర్మ—మేమీమధ్య దక్షిణాఫ్రికాయాత్ర ముగించుకొని వచ్చితిమి.
అచ్చట మహాత్మగాంధిగారి యుపదేశానుసారముగా సంఘ
సేవకు తోడ్పడవలెనని మేము కృషి సలుపుచున్నాము

నం— అయ్యా, దక్షిణాఫ్రికా విశేషములనించుక దెలిపెదరని
ప్రార్థించుచున్నాను.

ధర్మ—ఆచారసిద్ధాంతిగారూ, విషయము ... బాగుగా దెలుపగలరు.

సం.— వారికి మీయెడ కటాక్షమున్నచో మేము కృతార్థులమగుదుము

ఆచా— మీకటాక్షమున కేమిగాని, అచ్చట మనభారతీయుల దుస్థితి యింతయంతయని వర్ణింప నలవిగాకున్నది. వారచ్చట గ్రామములలో నివసింపరాదు. నలుగురితో కలసిమెలసియుండరాదు. సంసారమును సేయరాదు. ఇన్నియేల,—

ఉ॥ ఇచ్చట మాలమాదుగుల నెల్లర నే విధి జూచుచుంటిమో
యచ్చట నల్లవారయిన హైందవులెల్లర నంతకన్న బల్
హెచ్చిన నీచతన్ గనుచు హీనముగా వ్యథబెట్టి భూమిలో
నెచ్చటలేని ఘోరముల నెన్నియొ జేయుచునుందు రక్కటా!

ఊరక శూద్రులయిన మేముగూడ వారి దుర్నయముల బారినుండి తప్పించుకొనలేక, అచ్చట స్వయముగా ననుభవించుచున్నప్పుడు మనదేశమున మాలమాదుగుల యగచాట్లిట్లే యుండునుగదా యని దలచుకొని విలపించెడివారము.

సం— అగ్రజాతులను గూడ మమ్ముజూచినట్లేజూచుచుందురా?

ఆచా— అగ్రజాతులేమి. కడజాతులేమి. ఇక్కడియగ్రజాతులక్కడ కడజాతులకన్న హీనముగా జూడబడుదురు. ఎంతటి విద్యావంతులను గూడ నక్కడ దమ్మిడీకిగూడ గౌరవగానిచ్చుట లేదు.

సం— అయ్యో, మాస్థితికై మేము వగచుటయేగాక, అచ్చటి మన వారిస్థితి హృదయవేదనను గలిగించుచున్నది.

ధర్మ— అయ్యా, మీరీమధ్య చాల చదువుకొని హిందూమత శాస్త్రముల నెఱిగి క్రైస్తవ మతములోనుండియు మీపూర్వమతమునందు చాలనభిమానమును చూపుచున్నారని విని యెంతయు సంతసించుచున్నాడను.

సం— అయ్యా యజ్ఞానాంధకారమునబడి మహోన్నతమగు హిందూమతమును విసర్జించి యన్యమతస్వీకార మొనరించి పాపము మూటగట్టుకొంటిని. తమరెట్లైనను నన్ను గాపాడి మన్నింపవ

ధ— నందా! నిన్ను మేము మన్నించుటకుమారు నీవును నీవారెల్ల
రును మమ్ము మన్నింపవలె— వినవిన—

ఛండాలురని త్రోంచి సర్వదా మము సంఘ
మున జేరనీకుంట మొదటితప్పు
మానీచవృత్తిని మానిపింపగ విద్య
జెప్పింపకుండుటే గొప్పతప్పు
మాతోటిపాటుగా మనుజులగా నైన
మన్నించకుండుటే మేటితప్పు
క్రైస్తవమతములో గలయు నాడైన మి
మ్మాదరింపక యుండు టసలు తప్పు

తే॥ గీ॥ ఇన్నితప్పులు మీ యందె యున్నవయ్యా,
దైవవిధి నిట్లు పుట్టుట తప్పు నింక
వేరుతప్పది మాయందు వెదుక లేము
సోదరా, తప్పులనుగాచి యాదరింపు॥

నం—శివశివా—యెంతమాట బల్కితిరి. బ్రాహ్మణోత్తములయి—వేద వేదాంగాదిసకలశాస్త్రపురాణేతిహాసములయం దారితేరిన మీవంటి మహాపండితులు నాయంటి దీనుని యెడ నిట్లు బల్కుట పాడిగాదు; స్వామీ, మీపాదములకు సాష్టాంగ నమస్కారము లాచరించుచున్నాను. నన్ను రక్షింపుడు.

(అని దూరముగా నేలపై బడి నమస్కరించుచున్నాడు.)

[ధర్మసిద్ధాంతి ఆచారసిద్ధాంతి సమీపించి, అతనిని లేవనెత్తుచు)

ధ—నందా, నీవుకడజాతిలో జన్మించియు, జ్ఞానవంతుడవయి నీ కులమును, హిందూమతమునుగూడ నుద్ధరింప సమకట్టితివి, నీవింక కృతార్థుడవు. మాకులమునింతవరకు నధోగతిపాల్జేసి యెల్లముగొట్టినరాళ్ళవలె నూరకున్న మాయందే లోపములు

న్నవి. నీయంటివారి నంటుకొనుట దోషమని యెంచుట మహాపాతకము.

నందా — అయ్యా, అట్లనకుడు. మన దేశమునందున్న మతములందును ఈపరస్పర కులభేదములున్నవి లోపము మీయందొక్కరి యందుమాత్రమే లేదు. వేయేల, నేనెంతయత్నించినను మాలో మాకు మాలమాదుగులకే పొందు సుదుర్లభమున్నది కావున భారత సంఘమునంతయు నుద్ధరించు భాధ్యత తమపైనున్నదే గాని, తమయందే లోపములు లేవు.

ధర్మ — అయ్యా, భారము మాయందే గాదు.

ఉ॥ మీరును మేమునుంగలసి మేదిని సఖ్యతతో మెలంగుచున్
దూరము పారజూచి మనతోటి జనంబులలోని లోపముల్
పైరణచేసి, దీనులను పాకుచు, పాపము సంస్కరించి, యీ
భారత సంఘవృద్ధిని యవశ్యముగాంచగ ధర్మమో సఖా! ॥

నం — అయ్యా, తమతోటిపాటు దేశసేవ జేయుటకు నాప్రాణము నర్పింపసిద్ధముగానున్నాను. ఇక నాకీ క్రిస్టియను మతముతో సంబంధము లేదు. ఇదిగో ఈ క్రాసును తీసివేయుచున్నాను. హిందూదేశములోన పుట్టి పెరిగిన మాకు హిందూసంఘములో ముక్తి గలుగవలెగాని, యన్యథా విచారించుట యాత్మద్రోహము:

(తనలో - ధ్యానము నభినయించుట)

శా॥ ఓహిందూమతమా, నిను విడచి యేదో యన్యథామోహించి నే
ద్రోహంబెంతయు జేసినాడ, నిక నా దుర్బుద్ధి మన్నించి నీ
సాహాయ్యంబిడి ముక్తిమార్గమున నాజన్మంబు ధన్యంబుగా
మోహాంధంబుననుండి మేలుకొను సద్బుద్ధిన్ బ్రసాదింపవే!

అయ్యా, మీరందరికి నా హృదయ పూర్వక వందనము లర్పించుచున్నాను. (రాజమ్మవైపుజూచి) అమ్మగారు మాయెడ కనికరము జూపి దాసునివన్నించుమని ప్రార్థించుచున్నాను.

గా:—నందా! ఇలా చాకరము చేసిన నిన్ను నీకులమువారిని మేమెప్పుడైన హింసించినచో వది మనస్సులో పెట్టుకోకుము. నిజ్జంగా ఆ పాడుచేరిలో అగచాట్లు పడుతున్న వారినిజూచినా, మేము స్వయంగానే యనుభవించినా, మీలాంటి మావంటి వాండ్లే గదా యని నాకడుపు చెరుపుకుపోయింది ఆదిగాక కేవలం ఋషివంటి మహాత్మా గాంధిగారే చెప్పంగా మాకుమట్టుకేం పట్టుకేమున్నది కాకపోతే మాలో మరీ చాదస్తముండ బుంటే యింకా నాలుగు రోజులు పట్టుకేమస్తారు. నువ్వు మట్టుకు నేరే అనుకోవద్దు.

నం—అమ్మా తమ యనుగ్రహమునకు దాసుని వందనములు.

భగా—నందా, యిక నీవు నీకులములో మాంసాది యాహార విసర్జనమునకును. నీచవృత్తిని మాన్పించుటకును, పరిశుభ్రమునకును పాటుపడవలయును. మేమును నీకు నీకులము వారికిని యన్నివిధముల తోడ్పడెదము. మేమిక పోయి వచ్చెదము.

శ్రీ—ముందు నిమ్నజాతుల నుద్ధరించిన గాని దేశము బాగుపడదని యిప్పటికి మనము గ్రహించితిమి. నందా, యింక నీజీవితమును సంఘోద్ధారణకై వినియోగించవలయును. నేనుగూడ నాశక్తి కొలది పాటుపడుటకు పరమేశ్వరు డనుగ్రహించుగాత. మేమిక పోయి వచ్చెదము.

రాజ—ఇక మా స్త్రీలు మాత్రము ఈవిషయములో నకునిందపాలు గారు ము. మాటికిగారు. అయినదానికి మనస్సులో మాత్రము వుంచుకోవద్దు. (ముగ్గురును నిష్క్రమింతురు.)

సం—

ఉ। పంచములారనేడు! మనభాగ్యవశంబున దేవునట్లనే
తెంచి మహాత్మగాంధి, కడతేర్చును కష్టము లెల్ల, నింకదా
రించగ బోకుడయ్య మనమేయగ చాల్లకృషించినాము లో
నెంచుడు తోటివారందరు తెయెప్పటికైనను దిక్కటంచిరా

---

5 వ రంగము.

(ప్రవేశము మహమ్మద్ మస్తాన్)

మస్తా—అరే, భాయ్-సైతాన్. ఇదరావ్-ఇదరావ్.

(తెరలో-ఆతేసర్కార్-ఆతే.)

(ప్రవేశము సైతాన్)

సైతా—సలాం-సలాం-సర్కార్-సలాం.

మస్తా—అరే, మనికీ హిందూమనిషికి భాయ్-భాయ్-లడాయ్ గిడా
య్ నై-టీ బడాబడాసాబ్-షౌకతాలీ మహాత్మాగాంధి సాహెబ్
బాయ్‌బాయ్ హోయ్‌వారు సెప్పినమాట మనకి ముఖ్యం. దేఖో
మనకీ హిందువుజాస్తే అంతాప్రేమ - ప్రేమ-లడాయ్
గడాయ్ నై-దేఖో-జావ్ జల్దీ జావ్-నీకి పోయి మువటబయ్య
శాస్త్రిగారికి సలాములు సెప్పి, యీజాబు వారికిచ్చి, మన
క్షమాపణాలలో, వారికేటిదిగాయుంటే, యిక్కడ దయసేయ
మనిసెప్పు లేకపోతే మనమే వారిదర్శనం సేస్తాం అని సెప్పు
జావ్ జల్దీ జావ్ అరే కబడ్దార్ బే. కబడ్దార్ సాలా మరా
దతో వుండావాలి మాలుంహోయ్ జావ్.

సైతా— అచ్ఛా- సర్కార్- అమారే జల్దీ ఆతాహూం

(నిష్క్రమించుదురు)

మస్తా—(ఆలోచనచేసి) నిజానికి, ఒకదేశంలో పుట్టినావాంళ్ళు లడాయి యేసుకుంటే, పరాయివాడికి అలుసు! అరే, మాకు మహమ్మదీయ మతంలో అందరిని ప్రేమించమనియున్నది. ఛాఛా - క్యామూర్ఖామతి రే అమారే - ఒకదేశంపుట్టింది - ఒకచోటు పెరిగింది - ఒకచోటు ఉండేది - ఆంళ్లకీ మాకూ లడాయి! ఛాఛా - బుద్ధితక్వ - బుద్ధితక్వ, వారే! బడా బడా సాబ్ - యిప్పటికి మాకు కంళ్లు తెరిచారు! అచ్ఛా - అచ్ఛా - వారికి సలాంలు-సలాంలు-ఓ బడా-బడాసాబ్-బడాసాబ్-పరమేశ్వర్ సమాన హాయ్.—

అలా—మాకూ వాంళ్ళకు మతం యేరు. అయితే క్యా నష్టం? ఆంళ్ళ మతం ఆంళ్ళది-మాకూమతం మాది-వాంళ్ళ దేవుడూ వాంళ్ళకి మాకూ దేవుడు మాకూ-ఒకరికి ఒకరు సాయం చేసుకుంటూ భాయ్‌భాయ్ యంటే-మల్లీ కబద్దార్ మల్లి దేశంలో అల్లరిగిల్లరి నై నై. అందరం కలసి భాయ్‌భాయ్ - సుఖంగా వుంటాది.

(ప్రవేశం: సైతాన ఓబయ్యశాస్త్రి)

ఆవ్ జీ-ఓబామ్మ్రణసాబ్ ఆవ్.

సలాం-సలాం, బైఠ్జీ-బైఠ్జీ-ఇధర్-బైఠ్జీ.

తా:—సర్కార్—మనకేయేంచేస్తామోయనిమహారాజ్ దడుస్తా వుంటే మాకూ బాగాసెప్పి తీసుకు వచ్చాం—బైఠో మహారాజ్—ఫికర్ నై-

ఓబ:—నాకేమి భయము! మహాత్ముని బోధలవలన మేము నిర్భయముగా మహమ్మదీయులయెడ సోదరభావముతోనుంటున్నాము. వారుమాయందు చాలమర్యాదతో నుంటున్నారు.

మస్తా:—అచ్ఛా - అచ్ఛా- సలాం మహారాజ్, సలాం- మాకి యిదివరకు మిమ్మల్ని దూషించి నందుకు తమరుక్షమించాలి. మనంమనం అన్నదమ్ములవలె నుండాలియని మాకుగూడ బుద్ధి వచ్చింది.

ఓబ—అయ్యయ్యో క్షమించుట కేమున్నది మాయందు మాత్రములో పములు లేవా-అదొక కాలవిపరీతం- మళ్ళి మహాత్ముడువచ్చా డు అందరము క్రమంగా బాగుపడుతున్నాము. ఇదివరకు తురకలను ముట్టుకుంటే చర్మంకోసివేయువలెనని మేము తన్ను కొనివచ్చాం. ఇప్పుడది విషమించి, పరస్పరవిరోధములు ఎక్కువగుచున్నవని తెలిసి బుద్ధితెచ్చుకొనుచున్నాము. మా కన్న మహమ్మదీయులే యెక్కువ మర్యాదతో మాయందు న్నారు. ఎక్కడజూచినను మాగోవులను ముట్టుకొనమని వారు పట్టుదలవహించుచున్నారు.

మస్తా— ఛా-ఛా-ఛా- నాదీభారం-నాదీభారం- మా మహమ్మదీ యులు ఆవుల జోలికి పోతే వాడికి సైతాన్ అప్పగించి వాడిని నరికివేస్తాం- మాలోకట్టు కట్టితే- మళ్లీ బందోబస్తు- అరే యేసువర్ అవూజోలీకి పోతాడ్ చే, మాకినాల్క కోసియేయ్ మహారాజ్, ఇదిగో దేఖో- మాకూ ఖురాన్ నెత్తిన పెట్టిగో నిగోవులను ముట్టుకోము ఎప్పటికిముట్టుకోము అని ప్రమాణం చేస్తాం. (ప్రమాణముచేయును) అరే సైతాన్ నీకిగూడా ప్ర మాణం చేయ్ బే-

సైతా-అచ్ఛాసర్కార్ అచ్ఛా। నాకీ అవుల్కి-అసల్ ముట్టుకోం ఖురాన్ సాక్షిగా హింసజేయం మాకూ మాటసెప్తే-మళ్లీతిరుగులేదు

ఓబ—సంతోషము- సాయిబుగారూ, మేము మీకిదివర కేయప కారము చేసినా మరచిపోవాలి- ఇక మనం మనం సరిసమాన ముగా అన్నదమ్ముల వలె నుంటేగాని దేశము బాగు పడదు

మనకు సౌఖ్యం లభించదు. మనకూ మనకూనున్న అన్నితగాదాలు పరిష్కారము చేసుకొని రాజీపడవలసినదే.

మస్తా—అచ్ఛా-మహారాజ్- పీర్లపండగకు! మీకు మాకూ దెబ్బలాటలిక వుండవు. నాదీభారం.

టిబ—సరే, సాయిబుగారు నేనిక పోయివచ్చెదను.

మస్తా—బెత్తర్ మహారాజ్ సలాం-

టిబ—సలాం సలాం తమరుండండి (నిష్క్రమించును)

మస్తా— అచ్ఛా- అచ్ఛా- హిందూమహమ్మదీయులు- రెండూవకటైతే దేశంతప్పక బాగుపడుతుంది. నాదీభారం- మనకీమనకీ లడాయి పడితే మనకర్మం యెప్పుడూ యింతే- అరే సైతాన్ ఇంక మనకూపని, మనవాంళ్ళకు హిందువులకు స్నేహంచేయటం అన్ అవ్- పోదాంరా (నిష్క్రమింతురు)

సంస్కారిణి.

షష్ఠాంకము.

1 వ రంగము.

(ప్రవేశం నాగరత్నం చింపిరిగుడ్డలు వేసుకొని సన్యాసివలె)

నాగ— అహో! చివరకు నాకింతగతిపట్టినది!

మ॥ ధనమా పోయెను, మానమా మొదలె సాంతంబయ్యె, సంతానయోగం
బును పైకెత్తగనీయదయ్యె, తరువా పోయెఁగదా యెన్నఁడో
యనుగుం భార్యయు దూరమయ్యెగద; సౌఖ్యంబా నశించెఁ గదా
మనమా వ్యాకుల పాటుజెందె; యిక జన్మంబా వృథాదోచెడెఁ

కటకటా నాగతి దలచుకొనిన గుండె బ్రద్దలయి పోవుచున్నది.

సీ॥ గంపెడాస్తిని యొక్క-క్షణములోపల పాడు
జేసికొంటి నికేమి జేయుఁ డ
కని పెంచినట్టి నాజననీజనకుల గ
ర్భము చిచ్చుపెట్టితి, గతి యికేమి?
బంధుమిత్రులనెల్ల పగజేసికొనియు నే
నేకాకినైతి నింకేమిజేతు?
పరువు మర్యాదలు పాడయిపోవ పై
రాగినైపోతి కర్మం బికేమి

తే॥ గీ॥ వ్రతము చెడినను ఫలమైన ప్రాప్తమునిన
యెవరికై నేను నాసర్వ మిచ్చినానొ

యట్టి యామినికిని దూరమైతి నకట!
తుదకు నాతోట [illegible] యి తను గ్రుబడితి॥

కడకిప్పుడు దాని యింటి [illegible] ఔరా ప్పటికైనను వేశ్యల నమ్మకొను [illegible] వారికత్తిష్టే యగును గదా!

ఎంతటి ప్రేమనో తెలిపి యెంత [illegible] జూపు చుండి యిం
కెంతటి గాఢమోహవలపో యెవ్వడినట్లు [illegible] యీ
తంతులమారి భోగములతో [illegible] మోసపోయి నా
యంత దరిద్రు లౌదురకటా! [illegible] పద్దికిన్॥

తే॥ గీ॥ తుచ్ఛమోహ [illegible] యిచ్ఛదగిలి
యొడలెఱుంగక [illegible] తుదకు
సర్వసన్యాసమై నేను చారెడేసి
ముష్టిగతియయ్యె, [illegible] కేమి కొత్తుకొందు?॥

సీ॥ ధనమున్నన్నిదినంబులున్ తమరె నాదైవంబటంచున్ శిరం
బున పాదంబుల నెత్తుకొంచు నతిగాఢమోహంబు జూపించి యా
ధనమే నాడయి పోవునో యపుడె నిర్దాక్షిణ్యమున్ బూని వే
డనుమంచున్ జెయినూపు వేశ్యలను ఛా ఛా! నమ్మరాదెన్నడున్॥

ఈయనెవరు? కుశాల్ రావు గారోలు! ఈయనవలన నేనాకొంతంత ముందరికి వచ్చింది. అయితే, చివరకునాకుపట్టినగతే ఆయనకు కూడా పట్టింది.

(ప్రవేశం కుశాల్ రావు).

(తనలో)

త్రాగుడు పాడుగాను! ననుధ్వంసము జేసి ధనంబు నెల్లయున్
లాగె; మతిభ్రమన్ గొని పరాభవమొందగ జేసి, దార్ఢ్యమే

వీగి శరీరి మల్లయును వీనుగ రూపము దాల్ప జేసె, నిం
కేగల భూమిపై తిరుగుదు నేను మనుష్యుడనంచు జెప్పగా ॥

ఆహా! ఈ త్రాగుడు ప్రభావమేమోగాని

ఉ॥ ఎక్కడ లేని జబ్బు నిటులీగతి త్రాగుడు పైన బెట్టి, నా
బొక్కస మెల్ల నూడ్చి యలబోగము దాని మొగాన బెట్టి యీ
యక్కసుపైన బంధుగుల సందరిమిత్రుల నెల్ల వీడి నా
చక్కని భార్య బాసి, యిటు సాంతము పాడయిపోతి నక్కటా!

కాబట్టియే మహాత్ముడు త్రాగుడు విషయములో నింత యఖండ ప్రయత్నముల జేయుచున్నాడు. నిజమునకు ప్రత్యక్షదైవమయిన ఆయనమాటలు వినిన వారికి జన్మజన్మములకు గతులు లేవు. వేయేల ఆమహాత్ముని యాజ్ఞానుసారముగ నే శపథము గొంటిని——

ఆ॥ వె॥ జన్మజన్మములకు సారాయి కల్లును
ముట్టుకొనిన చెడ్డవట్టు నాకు:
హరిపదంబులాన గురువనిప్రతినను
ప్రాణముండునంతవరకు నింక ॥

(ప్రక్కకు చూచి) ఓహో ఇతడు నాగరత్నం గాబోలు. ఇంక నేనిప్పుడితని మొగం చూచు టెట్లు? యామినీ సుందరి యతనియెడ విముఖతజూపి నన్ను చేపట్టినను కాని విఱ్ఱవీగితినిగాని, తుద కాతని గతియే నాకును పట్టినది. ఇతనికి నావలె నాగ్రహముండ తప్పదు. (సమీపించి భోరున యేడ్చుచు) నాగరత్నం చివరకు నాకును నీగతియే పట్టినది.

నాగ——ఇప్పుడు నాదగ్గరకు వచ్చి యేడిస్తే యేమున్నది! సన్యాసులు సన్యాసులు రాసుకుంటే బూడిద రాలునట్లున్నది.

కుళ——నీకు నేను ద్రోహం చేసినందులకు క్షమించవలయును. నీ

మోసపోతివో నేను అక్కో దానివలలో పడి సన్యాసినయి పోయినాను.

కా—మళ్ళీయెప్పటికైనా-

శా—బాబూ - ఇకబుద్ధివచ్చినది - జన్మజన్మాలకు ఈపాడు తాగుడు వ్యభిచారం- రెండూవద్దు, శాస్తిఅయింది, చాలు!

కా—ఏం! అంతలకస్మాత్తుగా మార్పువచ్చింది?

శా—ఏమున్నది. మహాత్మగాంధిగారి యుద్యమము ననుసరించి,తాగుడుమాట తలుచుకోనని వట్టు పెట్టుకొని ప్రమాణం చేసుకున్నాను. ఇకయామిని వలన శాస్తియైన తరువాత యీపాపిష్ఠి ప్రపంచం మీదనే విరక్తిపుట్టుచున్నది.

కా—సరే, యిక, నీతోచెప్పక పోవట మెందుకు - నాకూ బ్రతుకంటే చాలా విరక్తిపుట్టిపోయింది. ఇక యేమిచేయవలసినది తెలియటంలేదు.

శా—నాకు గాంధి మాటలు విని, మనజన్మ యికనైనా సార్థకము చేసుకొందామా యని యున్నది.

కా—యామిని మళ్ళీ యెవరినైనా చేపట్టిందేమో?

శా—నేనువినటం—అదికూడా గాంధిబోధ ప్రకారం తాను తన వృత్తినిమాని, తన కులమువారిని బాగుచేయుటకు ప్రయత్నించుచునని విన్నానుగాని, నాకుమాత్రం నమ్మకంలేదు. దానియంత మాయలాడి యికయుండబోదు. ఎవరా వచ్చేది! యామినీ గాదుగదా! (పారజూచి) అహా! యామినీయే! ఈయవతారం ఆశ్చర్యముగా నున్నదే.

(ఇరువురు వెలవెల బోవుచుందురు)

(ప్రవేశము యామినీ, ఆభరణములు తీసివేసి, ఖద్దరు గుడ్డలతో)

యా—అయ్యాతమకొరకై నేను వెదకుచున్నాను. తమ యిరువురు

నాకేచోటున లభించుటకై పీకయు. దీనురాలిని మన్నించెదర
వేడుకొనుచున్నాను.

(నా॥ కు॥ ఇరువురు ఒకరివైపొకరు చూచుకొనుచున్నారు)

సీ॥ కొంపలెన్నింటినో గూల్చిన క్రూరాత్ము
రాలను మన్నించరయ్య నన్ను
కాపురంబులనెన్నొ గడపేర్చివట్టి పా
పాత్మురాలను బ్రోవరయ్య నన్ను
మానమంగడి బెట్టి మనుజులకమ్మిన
నీచురాలను కరుణించరయ్య
విలబెట్టి మనుజుల నిలువుదోపిడిగొన్న
కఠినురాలను దయఁగాంచరయ్య
గీ॥ కరుప్రమర్యాద లావలపారఁద్రోలి
బ్రతికియుండియు చచ్చిన భంగినున్న
దాన, దీనవై కరుణన్న దానవయ్య
నన్ను మన్నించి గాపాడు డన్నలార॥

కుశా—యామినీ, సభాసమైన దిరుగుచున్న మమ్ము జూచి నీవు హాస్యములాడుచున్నదియు నిజములాడుచున్నదియు మాకు దోచుటలేదు.

యా—అయ్యా, చచ్చినదానను నింకేల చావగొట్టెదవు?

ఉ॥ హాస్యములాడి యామిని బ్రతుకంతయు పాడొనరించుకొంటి, నీ
హాస్యపుమారి వేశ్యనగుటన్నిటికన్నను మించనొక్కటే
హాస్యము, జీవితంబె గనుహాస్యము, నాదు చరిత్రమెల్ల యుగ్ర
హాస్యము, వేరుహాస్యముల నాడగ నేటికి యింక సోదరా॥

కావున, నోయన్నలారా, నన్ను మన్నించి గరుణింపుడు.

నాగ—యామినీసుందరీ,

తే॥ గీ॥ నాదు సర్వస్వమును నీదు పాదములని
యుంచి, నాకు జీవన్ముక్తినొసగ నీవె
గతి యనుచు నున్న నేను నీ కరుణజూడ
గలనె, సుందరీ, నీదయవలయుగాని।

కుశా—తే॥ గీ॥ ప్రేయసీ, నీకు ప్రాణమే నీయుటకును
సిద్ధమై నీకయి తపంబుజేసియున్న
యేనె కరుణించవలెె ననుటేటిమాట
నీవె కరుణించి నన్నింక బ్రోవవలయు।

యా— అయ్యా తమ రింకను ఇట్లు పలుకుట చాలవిషాదకరము—

ఉ॥ కాలపరిస్థితుల్ దెలియగా నభిలాషయె మీకు లేదొ, క
ల్లోలమడంచి ధర్మమున లోకమునేలు మహాత్మ నీతివా
క్జాలము మీ చెవిన్ జొరదొ, కామము మిమ్ము దహించివేసెనో,
యేలకళంక మేర్పరచి యావిధిసంఘము పాడుసేయగన్।

నాగ— ఓహో, ఇన్నిదినముల నుండియు లేని నీతు లిప్పుడు మా
కొరకేవచ్చెను గాబోలు ! సరిసరి యీమాయలు నే నితివర కె
రెరుగుదును.

యా—అయ్యా, ఇన్నిదినములనుండి నేను పవిత్రురాలనని చెప్పగాను
టలేదు. అజ్ఞానాంధకారమున బడి మదాంధులమై మన మిదివర
కెన్ని పనుల జేసినను, జగజ్జ్యోతివలె దేదీప్యమానముగా నుద
యించిన మహాత్మగాంధి జ్ఞానబోధ యను సూర్యోదయమైన
తరువాతనైనను మనము కన్నులు విప్పగూడదా! అయ్యా!
తమరు పురుషులు-నేను అబలను. తమకు నేను విన్నవించు
శక్తిగలదాననుగాను. కాను కొంచెమువిచారించి చూచిన,
నిజమునకు, భోగమువారితో పురుషుల సంభోగమునకన్న నీ

14

కొరకయున్నట్లుండబోదు. భోగము వారి బ్రతుకేమియు
న్నది. ధనముకై వేయి వేషములు వేసి పురుషులను మోసగించు
చుందురు కావున.—

తే॥ గీ॥ ఓ! పురుషులార, పౌరుషంబున్న యెడల
పురుష నామంబు సార్థక పరచుకొనుడు,
నిమిష మాత్రంపు సుఖముకై నీతివిడచి
పురుషులను వాసి చెడఁ గొట్టఁ బోకుఁడయ్య॥

అయ్యా, తుదకు నా మనవి యేమనిన,

సీ॥ అన్నలారా, యింకనైన మోహావేశ
మును వీడి మన దేశమును గనండి
అయ్యలారా, యిప్పుడైన దుర్మోహంబు
విడిచి విద్యాసంఘాభివృద్ధిగనుడు
మనుజులారా, దేశమానంబు గాపాడ
వేశ్యలవృత్తి మాన్పింపరయ్య,
పురుషులారా, మీకు పురుషత్వమే యున్న
మోహంబునకు లొంగిపోకుడయ్య,
తే॥ గీ॥ సహజ ప్రేమానురాగముల్ చంపుకొనుచు
మాయనటనలలో మోసపోయి, యిట్లు
నాశనముగాక మీరు సంఘంబునెల్ల
నుద్ధరింపంగ రండు దుర్బుద్ధి మాని॥

అయ్యా, మనకింక :—

తే॥ గీ॥ ఆత్మసంస్కారమే మొద లొనరదంబు,
పిదప వేశ్యలవృత్తి మాన్పించి వారి

నుద్ధరించుటెు మనకు విధ్యుక్తమగును,
సంఘసేవకుఁ గదలుడీ జాగికేల!

కళా—శేభాష్-యామినీసుందరీ, నీవు మాకేగాక మాపురుషజాతికంతకును బుద్ధివచ్చునట్లు పలికితివి. నీభావమెఱుఁగుటకయి యిట్లు మెలంగితిమిగాని, మహాత్ముని బోధలు మమ్మునుగూడ కలవరపఱచుచునే యున్నవి. నీవలన మాకిప్పుడీ సద్బోధయు, నీతో మా పూర్వ సంబంధమువలన మాకు మంచి గుణపాఠమును లభించినవి. ఇంక పరమేశ్వరసాక్షిగా నీయెదుట నేనిదే దీక్షగైకొనుచున్నాను.

తే॥ గీ॥ జన్మమున్నంతవరకు, నీశ్వరునిసాక్షి!
మోహమున కాశపడి మోసపోవనింక
బ్రతికినన్నాళ్ళు సంఘసేవకె మదీయ
ప్రాణమర్పింతు, ఇదియె నాప్రతిజ్ఞ వినుము॥

(ఓపురుషులారా, యింకమీరు మాగతిజూచి ముందే జాగ్రత్త పడుదురు గాత!)

నాగ—యామినీ సుందరీ, నేనును కుశాల్‌రావు మార్గమునే యనుసరించుటకు నిశ్చయించుకొంటిని. ఇంక నేనును మీతో పాటు సంఘసేవకు నాప్రాణము నర్పించెద. సర్వవిధముల పుడమిలో జారత్వము నశించుగాత!

యా—సోదరులారా, తమ మనోనిశ్చయమునకు చాల సంతసము. అయ్యా, తమవద్ద నిదివరకు నే నన్యాయముగ పుచ్చుకొన్న యాస్తినంతయును మరల మీ కర్పించుచున్నాను. క్షమింపుడు. నాసొంత యాభరణములు వగయిరా సంఘసేవ కర్పించితిని.

కళా—నాయాస్తినిగూడ నందుకే వినియోగింపుము.

నాగ—నాదియు నట్లే చేయుము.

ఈూ— సరే సంతసము. మనమింక మద్యపాననిషేధమునకు ధర్మ సిద్ధాంతిగారు, ఆచారసిద్ధాంతిగారు మున్నగువారితో కలసి వెంటనే కృషిసల్పవలయును.

కుశా—అవశ్యము పోవుదము రండు. (నిష్క్రమింతురు.)

2 రంగము.

(ప్రవేశము: కోమ్ముల చౌదరి, రావునాయుడు, ధర్మసిద్ధాంతి)

ధర్మ— అయ్యా, బ్రాహ్మణులపై మీకెట్టిద్వేషమున్నను దేశక్షేమమునకై మద్యపాననిషేధోద్యమమున మీరేల పాల్గొనరాదో నాకు తోచుట లేదు.

చౌద— ఈయుద్యమములెన్నియైనను బ్రాహ్మణులకేగాని మాకేమియు పనిలేదు. మేమిక బ్రాహ్మణుల వలలలో పడజాలము.

ధర్మ—అయ్యా మీరెంతయజ్ఞానమును వెలిబుచ్చుచున్నారు! ఈమద్యపాన నిషేధోద్యమమును గూర్చి బోధించుచున్న గాంధి మహాత్ముడు బ్రాహ్మణుడా? లేక యితరులందరు బ్రాహ్మణులా? అదియునుగాక అంటరానితనము తొలగుటవలన రాలు మాన్పించుటచే బ్రాహ్మణుల కేమి లాభముండును. అందరితోటిపాటి వారును సుఖమపేక్షింతురేగాని, వారికి ప్రత్యేక లాభము లేమియు నుండవు.

రావు—మేమంతా అనుకోటం ఎందులోనైనా బ్రాహ్మణులు స్వార్థమునకు ప్రయత్నాలు అనుకుంటున్నాము.

ధర్మ—అది చాలపొరపాటు. దేశములో బ్రాహ్మణులు బహుస్వల్ప సంఖ్యాకులు. ఇతరులగుమీరే యధిక సంఖ్యాకులు కావున బ్రాహ్మణుల యాట లేమియు సాగనేరవు.

కాని మనకా భయమేమియునక్కరలేదు. మన సంఘా
భివృద్ధి గాంచుటకై మనమెల్లర మేకగ్రీవముగా కృషిసల్ప
వచ్చును. ప్రస్తుతము స్వదేశీవస్త్రముల విషయమునను, పంచ
ముల విషయమునను, తాగుడు విషయమునను మన మెల్లర
ము కలిసి పనిచేయుట కేమియభ్యంతరము లుండును?

గాద—గాంధి మహాత్మునియందు మాకును భక్తికలదుగాని, యీ యుపరగాంధులమని చెప్పుకొను బ్రాహ్మణులతో మాకు పని లేదు. ఆ బ్రాహ్మణులను పూర్తిగా నణగద్రొక్క వలయును.

శర్మ—మీరు పొరబడి యుండవచ్చును. మీరొక్క విషయమును విచారించుడు. మనలో మనకెట్టి కుటుంబ కలహములున్నను, మంచిపనుల జేయుటకైనను మనమందర మొకటి గావలదా? పిల్లిపోరు పిల్లిపోరు పిట్టదీర్చినట్లు, మనము మనము కలహించుచో, మనమిరువురమును హాస్యాస్పదుల మగుదుము. ఇది సామాన్య కుటుంబ రహస్యము.

గాద—అయ్యా, తాగుడు, పంచములు మొదలగు విషయములలో పనిచేయుటకు మాకేమియు నభ్యంతరము లేదు.

రాజ—మాకు బ్రాహ్మణులూ ఒకటే, బ్రాహ్మణేతరులూ ఒకటే-ఎవరిస్వలాభం వారు చూసుకుంటే, మాపని వట్టిదవుతుంది.

శర్మ—అయ్యా, మనకెవ్వరికిని ఆ భయములుండ నక్కరలేదు. మహాత్ముని యాజ్ఞానుసారము వర్తింతుమేని, యందరికిని సుఖము గలుగును. మనలో మన మైకమత్యముగలిగి సంఘసేవకు తోడ్పడుటయే కావలయును. తమరు బాగుగా విచారించుకొనుడు. ఈరోజు ఆచారసిద్ధాంతిగారు మున్నగు వారెల్లరు దుకాణములవద్ద తాగుడు మాన్పించుటకై సమావేశముగా నున్నారు. మనము వచ్చుటికి పోవుదమురండు. నామనవి సావకాశముగా విచారింతురేని మీయనుమానములన్నియు తీరును. (నిష్క్రమింతురు)

3 రంగము

(కల్లుదుకాణము. గౌండ్లవాడు)

[దుకాణములో జనము క్రిక్కిరిసియున్నారు. కల్లుముంత త్రాగుచు కోలాహలముగానున్నారు. వారిలో మాదిగ పెంటయ్య శూద్రి కోటయ్య (కూలివాడు) బ్రాహ్మణ పోకిరావు (నెత్తిమీ ముసుగువేసికొని జందెము బొడ్లోదోపుకొని) కాశింసాహే [బండితోలువాడు కూడ నున్నారు]

కోట—(ముంతచేతిలో పట్టుకొని) బలే, బలే, ఓరెంకో - యియ్యా
లేంకల్లురా! బలే- బలే- బలే- ఎయ్యవయ్యా ఎయ్ - ఇం
నాలుగుముంతలెయ్- నీసొమ్మేంపోయింది? ఉడియకా, యి
య్యాల మూడు బండ్లులాగి మూడు రూపాయలు దంచా
నీదయుంటే మల్లీ రేపు దంచుతా పోయ్‌పోయ్ - అరే, వా,
వా, వా, మజా, మజా,

కాశి— అరే, మాకీ నాలుగు ముంథాలెయ్యవెయ్యా- ఇస్కా
లుం యేంకొస్తాతం - తగిలించువ్రాయ్ తగిల్ పించా
అరే కోటయ్య బావ్రాయి, యియ్యాల నీకినాకి పందెం

కోట— అరే బావమరిది తమ్ముడి మొగుడు కూతురోయ్- నా
తావ్ రో చెడతావ్ నాకి పందెం గిందెం యేస్తే చచ్చావన్
మాటే- మల్లీఅన్నావా చెప్పుతో కొట్టాలి-అన్నావా కొట్టాలి

కాశి— అరే మజా- మజా- మజా ఓరి బావ్రా-పాటపాడరో

కోట— యేసుకో-

— పదం —

అరె- కల్లంటే కల్లుకాదురా
దాని ఝోరుజాస్తె- కల్లంటేకల్లుకాదురా॥
యేసుకో-: యేసుకో- ఒరే యియ్యాల్టి కల్లంటే కల్లుకాదు

1 కూలినాలిచేసుకొని- నాలుగైదు రూకల్ దెచ్చి, మేలురకం
బలే కల్లు చాలచాలామంత చేరులేస్తే ॥కల్లంటే॥

2 పొద్దుకూకులు కష్టంచేసి పొద్దుకూకగానె వచ్చి పెద్ద పెద్ద ముం
తలెన్నో వద్దనక యేసుకుంటే ॥కల్లంటే॥

3 పెళ్ళాం బిడ్డలు వచ్చి గొల్లుమని గోలపెట్ట యెల్లే, ముండా,
యనుచూ వళ్ళు పగల గొట్టి తాగు ॥కల్లంటే॥

అరే బావమరిదోయ్ నేనెల్తుండా-రోయ్.

(స్పృహతప్పి పడిపోవును)

శ్రీ—అరే అన్నా అరే అన్నా - యీడికి డోసు జాస్తిపడ్డదిరో-

(అని పట్టుకొనుచున్నాడు)

సేట—మహారాజులు - ఉన్నవారు ఎక్కువతాగి పడిపోతే, మేము
వున్నంతవరకు తాగుతాం! అంతేసేనలెండి, బాబూ-అంతేసేన.

(ప్రవేశం యెంక యేడ్చుచు)

బం—కటకటా! నేనేమి చేయగలను!

తే॥ గీ॥ కొంపలో నొక్కగింజయుగూడ లేదు,
బిడ్డలాకలిచే గోల బెట్టుచుండి
రకటా! యెప్పటికూలి డబ్బుపుడెయిట్లు
తాగుడుకు బెట్టి యేడ్పించ దగునె మమ్ము॥

ఉ॥ గంపెడు బిడ్డలున్ బ్రతుకగావలె, మేమును పొట్టనెట్టులో
నింపుకొనంగ జూడవలె నీళ్ళనొ గంజినొ యిన్నిపోసి కా
పింపక, దాన రక్షణకు చాలిక లైనను గట్టుకోవలెన్
కొంపకు నొక్క దమ్మిడియుగూడను చేరదిదేమి తాగుడో!

మ॥ ధనము, పాడయిపోవుచుండ, స్పృహ యేదప్పంగ నేవీధిలో
జనె క్రిందన్ బడిపొర్లుచున్నపుడు ప్రాణంబెవ్వ రేలండి క్రొం

దనుకోవుగ' గద! రోజురోజెచటనున్నదో యటంచుర భయ
మున వీధుల్ దిరుగాడజూడవలసెన్ మొత్తో నెటుల్ దీనినై!

ఇంతకు నాకర్మమిట్లున్నది! బహుశా యీకల్లంగడి దగ్గర
యుండవచ్చును. (పెంటాయ యెదురగును) మాయింటాయన యీ
వేళనీకు కనబడలేదా ?

పెం — యియ్యాల కోటయ్యగారికి దోసుజాస్తి పడ్డది- అదుగో
ఆదుండాడు పోండి (పెంటాయి. నిష్క్రమించును)

(సమీపించి)

అయ్యయ్యో? యీపాడు సావాస మెక్కడదొరికెనో గదా
కాశీం — యెంకమ్మా, నువ్వుగనక యియ్యాల కోటయ్య దగ్గర
వస్తే యెల్లగొట్టుతున్నాడు! జాగ్రత్త యెల్లిపో.

యెం — సరలే నీకు నోరెట్లావచ్చిందయ్యా- చాలుచాలులే పూరు
(అని సమీపించి భర్తచేయిపట్టుకొన పోగా, కాశీం నెట్టుచున్నాడు

కోట — (లేచి) ఓసీ లంజముండా పోయే పొమ్మంటే పోయేంముండా.

పదం

కల్లంటే కల్లుగాదురా! దానియబ్బటి
మందు కల్లంటె కల్లుగాదురా!॥

(తరి)వేళం — ఆచారసిద్ధాంతి, ధర్మసిద్ధాంతి, నాగరత్నం, కుశాలరా
యామినీ, మస్తాన్ సాహేబు - కొమ్ముల చౌదరి (నందుడు) (నం
దుడు పెంటాయను చేయిపట్టుకొని యీడ్చుకొని వచ్చుచున్నాడు)

నం — పెంటయ్యా, మనకులములో చేసుకొన్న కట్టేమిటి, నువ్వు
పనియేమిటి — ఛీ- ఛీ- యీబ్రతుకు బ్రతుకుటకన్న
చచ్చుటమేలు

తే॥ గీ॥ మనకులంబున నెవడేసి మద్యపాన
మంటుకొని వాసి, నాలుక నంటగోసి

నత్తిగొరిగించి గాడ్దపై నిలిపివారి
వీధులందిప్పుడురటించు వినగలేదె॥

తే॥ గీ॥ ఛీ, యిటులసిగ్గు లేకుండ జేసినట్టి
పాపకృత్యంబునకు నిన్ను పండబెట్టి
నరికిననుగాని దోషమెంతయును లేదు
నీచ, కులము నప్రఖ్యాతి నింపితౌర॥

ధర్మ—నందా, తొందర పడకుము. వీనికి మహాత్ముని యాజ్ఞానుసారము శాంతముగా బోధజేసి సన్మార్గమునకు మరల్పవలయు

పెం—అయ్యా గడ్డి తిని బుద్ధితెలియక యీతప్పు జేసితిని, దొరలు మన్నించండి. ఇకెన్నటికి ప్రాణమున్నంతవరకు కల్లుకాదుగదా కంటచూడను. ఈతప్పు మన్నించండి.

ఆదా—మేము నీపైననేమియు నధికారము వహించిమాటాడుట లేదు. కల్లు త్రాగుటవలన అనేకనష్టములుండుట వలనను, ముఖ్యముగా కోట్లకు కోట్లధనము పాడయి పోవుచుండుట వలనను మహాత్మగాంధిగారి యాజ్ఞానుసారము మేముమిమ్ము వినయపూర్వకముగా వేడుకొనుచున్నాము.

పెం— బాబూ గాంధిగారి పాదాలకు మొక్కుతా-ఆయనేమాపాలి దేవుడాలివచ్చాడు. ఇకెప్పుడు కల్లుత్రాగను- సామిత్తోడు:

యా— అయ్యలారా అచ్చట జూడుడు! భర్త కల్లుత్రాగి యొడలెరుంగక తూలుచుండ, భార్యదుఃఖించుచున్నది

ధర్మ—రండు-సమీపమునకు బోయి కనుగొందము. (సమీపించి) అమ్మా నీవెందుకు దుఃఖించెదవు?

మొం—అయ్యా, మాయింటియజమానుడు పెట్టునగచాట్లకు దుఃఖించక నాబ్రతుకేమి యున్నది:—

మ॥ అకటా! యేమని చెప్పుదాన నిక దుఃఖంబొంద కెట్లుందు? రో
జుకు రోజుకు లభియించు డబ్బనలుకే శూన్యంబుగా త్రాగి, యిం

టికి మైకంబున జేరి, కూటికయినన్ లేకుండ నల్లాడు న
న్నొక పర్యాయము చావగొట్టుచు నికెంతో బాధ నేడ్పింపఁగా॥

చివరకు తాగి యెచ్చట పడిపోయెనో యని ప్రతిరోజు నీయ నను వెదకి యింటికి గొని పోవలసివచ్చుచున్నది. బిడ్డ లాకలిచే నల్లాడుచున్నారు.

ఆచా—కటకటా! వీరిదుస్థితి యెంతదుర్భరముగా నున్నది. హా! పరమేశ్వరా, యీతాగుడుబాధ తొలగించి మనుజుల నెప్పుడు సుఖింపజేతువో గదా!

యా—అమ్మా, దుఃఖించి ప్రయోజనమేమి? యూరడిల్లు మూరడిల్లుము; మహాత్ముని బోధలవలన మనకష్టము లీడేరు రోజులు సమీపించుచున్నవి.

ధర్మ—కటకటా! లోన నెందరున్నారో చూడుడు. అయ్యా, తమరందరొక్కసారి యిట్లు దయచేయుడు.

(అందరు బయటికి వచ్చుచున్నారు. పోకీరావు మొగము కనపరచకుండా తప్పించుకొని పోవుచున్నాడు- అప్పుడు)

శార—అదుగో- అదుగో- బ్రాహ్మణుడే నేనెఱుగుదును. ఆయన పేరు పోకీరావు ఇదుగో, యిటురావయ్యా, బ్రాహ్మడా యిటురా! పోతావేమయ్యా,

(పోకీరావు తలవంచుకొని నిలుచబడును.)

అందరు ఆశ్చర్యమొందుదురు

శార—సిద్ధాంతిగారూ ఈయనటా, బ్రాహ్మడటా!

ధర్మ—అయ్యా, తాము నిజముగా బ్రాహ్మలే యైనచో నేను చాల విచారించుచున్నాను!

పోకీ—అయ్యా! మీ యందరికి నమస్కారములు వచ్చినపాపము చావగొట్టకుడు. ఇంక నేనేమియు చెప్పజాలను.

ఆచా——(చెవులు మూసికొని) శివశివా! యెంత ఘోర మెంతో ఘోరము!

ఉ॥ పాపము పాడుగాను! కడుం భారము గాగ జగంబె తల్లకిం
దై పడిపోవు నోయన కటా! యిటులగ్రకులంబు వాడవై
యీపనిజేసి విప్రవరా నెంతో పవిత్రతగన్న బ్రాహ్మణం
బ్యే, పడగొట్టినాడవిక నేవిధి లోకము నిన్ను సైచెడిన్॥

తే॥ గీ॥ నీచ ఛండాల పుల్కస నిమ్నజాతు
లందు గూడను వర్జితమైన తుచ్ఛ
మద్యపానంబు జేసి బ్రాహ్మణకులంబె
మంటఁగలిపితివయ్యో కర్మంబిదేమి?॥

ధర్మ—— ఆచారసిద్ధాంతి గారూ ఎవరైననేమి దురాచారమున దగుల్కొని భారతసంఘమంతయు పాడయి పోవుచున్నది. ఈ బ్రాహ్మణుడు నిండుపశ్చాత్తాపమును జూపించుచున్నట్లున్నాడు, అదికొంతనయమే (షోకీరావు వైపుజూచి) అయ్యా, మీకిక వేరు చెప్పవలసినదేమున్నది. మహాత్ముని యత్యద్భుత ప్రబోధమున ప్రపంచమేత్యాగుడు మానుచున్న సమయమున నీ సాంప్రదాయములను, నీ కులమును, నీ జాతిని పాడుచేయుట యవమానకరమని వేరుగా నిక చెప్పనక్కర లేదు.

షోకీ—— అయ్యా, ఇంకనూ చెప్పనేటికి!

తే॥ గీ॥ తెలిసి తెలియక యజ్ఞానతిమిరమందు
నీతిజాతుల నెంచక నీతిని పుడు
నేను గావించినట్టి యీనీచమునకు
శ్రీహరియె|నన్ను బట్టి శిక్షింపకున్నె?॥

తే॥ గీ॥ కఠినమైన ప్రాయశ్చిత్తకర్మ జేసి
తప్పులన్నింటి మన్నించి దయను నన్ను

సంఘమున జేర్చుకొన మిమ్ము సన్నుతింతు;
లేనిచో పాడుబ్రతుకు వర్జింతు నిపుడె॥

ధర్మ—సోదరా, యధైర్యపడకుము. ఎట్టిపాపిష్ఠునకైన పశ్చాత్తాపమున కవకాశ మిచ్చినచో తిరవలయును. కావున నిక మీరందరు సద్ధర్మములను గుర్తెఱింగి, దేశాభివృద్ధికి చేతనైనంతవరకు తోడ్పడిన చాలును.

చౌద—మాటిటికి-బ్రాహ్మణులలోనే చివరకు దొంగ పట్టుబడ్డాడు.

ధర్మ—(జనమువైపు జూచి) అయ్యా, స్వదేశీయులారా, హిందూ, మహమ్మదీయ సోదరులారా, దివ్యజ్యోతియై ప్రాచీనకాలమునుండి నేటివరకు విజృంభించుచున్న మహాత్ముని బోధలు మీ చెవిని బడుటలేదా? మీకు పాపభీతిలేదా? మీ సంఘాభివృద్ధి మీరు గోరరా? మీ సంఘసౌభాగ్యము మీరు వాంఛింపరా? మీరీస్వల్ప దురాచారమును మానలేరా? మీ మతము, మీ జాతి, మీ దేశము యొక్క పేరుప్రఖ్యాతులు నిల్పుకొనరా? ఇవియెల్ల మీరు చేయనెంచినచో, వెంటనే త్రాగుడుమాట దలచుకొనమని గట్టిపట్టు పెట్టుకొనుడు. (కోటయ్యవైపు జూచి) అయ్యా, నీభార్యాబిడ్డల యగచాట్లనుగూడ మరచి పనికిమాలినవాడవై, కష్టపడి సంపాదించిన సొమ్మంతయు పాడుచేయుచున్నావే! యించుక యోచించుకొనుము. అయ్యా, తమరందరికి నాయాఖరు మనవి యేమనిన,

ఉ॥ ఇల్లును గుల్లఁజేయు, ధనమెల్లయు నూడిచిపెట్టు, దేహమం
దెల్ల బలంబుఁజంపు, మనమెంతొ చికాకునఁ గుందఁజేయు, పే
రెల్లయు పాడుజేయు, సుఖమెంతయు నిల్వగనీయదక్కటా!,
కల్లును విస్కిమున్నగు వికారపు త్రాగుడు వేగ మానుడీ॥

ఆచా—సోదరులార, ధర్మసిద్ధాంతిగారు చెప్పిన విషయములే నేను మరల మరల నొక్కినొక్కి చెప్పుచున్నాను. అనేకయుగము

నుండి గూడ సర్వ శాస్త్రములు మద్యపానమును ఖండించుచు న్నవి. ప్రస్తుతము మీరు నా బోధలు విని సత్వరము తాగుడు మాని వేయవలెనని మిమ్మును ప్రార్థించుచున్నాను. మీరెల్లరు మహాత్మా సాక్షిగా నిక తాగమని దీక్షగై కొన వలెనని నాకోరిక.

మస్తా—అరె- అరె- తమాషా హై జీ. క్యా-క్యా- (అనిచాటునదాగి యున్న కాశింసాయిబును బట్టుపట్టుకొని యీడ్చుకొనివచ్చి) అరే, బాధకో మన మహాత్ముని బలుపెట్టుకున్నట్టు దిట్టంపాడూ సేశాంపురీ: సువర్- సువర్-

కాశిం—సర్కార్- తప్పాసీ ఇంక మాపీకాం రచ్చించాలి సర్కార్-

మస్తా—అరే - భోషిడీ బాత బోలింది కట్టు అంటే ఒకటే కట్టూ తాగుడువద్దూ అనుకున్నాము-బస్-బందోబస్తు - మళ్ళీ కక్కీన కూటికి వచ్చావ్-జే-పట్టూపెట్టుకో భోషిడీ.

ధర్మ—అయ్యా, ఆగ్రహింపక నెమ్మదిగా బోధించుడు.

కాశి—సర్కార్-ఇంక మహాత్మాగాంధీమహారాజ్ - షౌకతాలీ మహమ్మదాలీగార్లతోడూ-నేనూ ప్రాణం వున్నంతవరకు తాగుడు మాట తలుసుకోను. మా అల్లా సాక్షి-మళ్లీ గడ్డితింటే నా నోట్లో పందిమాంసం పెట్టండి మహారాజ్-మావాంళ్ళు వెవ్వరూ యింకా తాగరు. ఎవ్వరు ఆవులను ముట్టుకోరు హిందువులతో లడాయి చెయ్యరు. ఇది నిశ్చయం. అల్లా సాక్షి నిశ్చయం.

మస్తా—అచ్ఛా-అచ్ఛా-కబడ్దార్!

ధర్మ—

మా॥ దినమెల్లన్ శ్రమజేసిజేసి నిజశక్తిన్ ధారవోయన్ లభిం
చిన ద్రవ్యంబును కల్లుతాగుటకు వెచ్చింపంగ మీపాలిట మొ
చ్చినదే, సోదరులార, యింటికడ మీపెండ్లాము బిడ్డలున్
ఘనతృడ్బాధ తపింప మర్త్యులయి మున్ గావింతురే న్యాయమే!॥

అయ్యా మీరెల్లరు బాగుగా నాలోచించుకొనుడు.

కోట—అయ్యా, తమ రిందరు చెప్పినాక యిక నాకు బుద్ధివచ్చింది. చెం పలేసుకుంటా! యికెన్నడు తాగను. దేవుడు సాక్షి.

యా—(అంగడివానివైపు జూచి) అయ్యా, నీకునుట్టు కిదియే వృత్తి యా? ఇంతమంది దీక్షగై కొనుచుండ, మహాత్ము డొక వంక ఘోషించుచుండ నీహృదయ మింకను కరగలేదా?

అయ్యా—

తే॥ గీ॥ ఎందరున్నారు జగతిలో, నందరికిని
కల్లు సారాయి నమ్ముటే గలదె వృత్తి?
వారలంద రేదోవిధి బ్రతుకరో కా
నీవుమట్టుకు జీవింపలేవె చెపుమ?॥

అయ్యా, దీనివలన యెన్నికోట్లధనము పాడగుచున్నదో, యెంత నష్టము గలుగుచున్నదో యించుక గమనించి ప్రత్యుత్తర మిమ్ము.

ఆదా—ఓయీ, నీకింక మేము వేరుగా నేమి జెప్పవలయును. మహా త్ముని బోధ గంటకొట్టినట్లు చెవులలో ధ్వనించుటలేదా? సత్వ రము మాకు సంతసము గూర్పుము.

ధర్మ—అయ్యా, వెనుకముందాడిన ప్రయోజనము లేదు. మహాత్యా గమును జూపవలసిన తరుణము. మేమెల్లరము నీప్రత్యుత్తర మునకు వేచియున్నాము.

గౌండ్ల—మహానుభావులారా, మీకందరికి నానమస్కారములు. నా తప్పునకు నన్ను మన్నించుడు. తమరిందరుండ నాకేమియు లోటుండదు. నాకింక యీపాడు వృత్తియే శాశ్వతముగాదు. ఇదిగో మీయెదుటనే యీకుండలను బద్దలుగొట్టి నా పాప మును బాపుకొనుచున్నాను. నేనింక పరమేశ్వరుని సాక్షిగా కల్లు సారాయి విక్రయించను. అవి తాగను. నాకులము వారిని గూడ నట్లే జేయించుటకు ప్రయత్నించెదను. ఇది నా నిశ్చితా భిప్రాయము.

నెం ....
తేది ....

ధర్మ—క్షేమ్ - మిత్రులారా, నేడింక మనకు దిగ్విజయము చేకూరినది. ఇట్లు జయమును బడసి లోక కళ్యాణము గావించుచున్నాము. ఈ సమయమున మనమెల్లర మేక గ్రీవముగా, జగన్మాత నొక్క సారి ధ్యానించుదము.

ధ్యానము—కీర్తన.

నమ్మ్యాగన్నతల్లి యెూ మాతృదేవి! మ॥
మమ్మెల్లరక్షించు మా జగన్మాతా॥ మ॥
మదినిను నిల్పెదమో లోకమాతా
మాపాలికల్పంబ మా పైడిమాతా॥ మ॥
దయతో నీలోమమ్ము దగనిల్పుకోవే
శ్రీ పుండరీకాక్షు చిత్తాబ్జతేజ॥

(జగన్మాత ప్రత్యక్షమై)

జయము-జయము-మీకు కళ్యాణమగు గాక! శుభమస్తు-శుభమస్తు తనయులారా!

భరత వాక్యము.

ఉ॥ శ్రీహరినామసంస్మరణ సేయుచు భూజనముల్ తరించుత౯
మోహమహాంధకారమున మున్గక జ్ఞానము తేజరిల్లుత౯
దేహమనోపవిత్రతయు తేజమహింస సదా వెలంగుత౯
ద్రోహమసత్యవైరములు దూరముగాగ సుఖంబుగల్గుత౯

మంగళం.

జంగ్లా రాగం - ఆది.

మాముగన్నతల్లీ మంగళహారతిదే ॥మా॥

1 శ్రీజగదీశ్వరీ, మాజననీమణీ, భజనలగొను తల్లీ ॥మాము॥

2 హే జననీ, మమునేలవే, బ్రోవవే, యికజాగసే తల్లీ
హే కల్పవల్లీ ॥మాము॥

3 అఖిలప్రాణులకు సుఖమునుగూర్పగ, నతిశ్రమపడుదేవీ॥ మా॥

4 భూభరమును బల్మోసెడితల్లి, మాభాగ్యమునీవే॥ మా॥

5 భక్తితో దామరాడ్వంశజుడగు శ్రీపుండరీకాక్షుడు
ముదమున నొసగెడు॥ మంగళహారతిదే॥ మాము॥

నమస్తే నమస్తే నమః

దామరాజు పుండరీకాక్ష నామధేయ ప్రణీతంబగు 'సంస్కారిణి' అను సాంఘిక నాటకమునందలి యారంకములు సర్వము సంపూర్ణము.

ఓం తత్సత్ బ్రహ్మార్పణమస్తు.